NEET (UG) - 2023 లో
2115 పైగా మెడికల్ సీట్లు
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135, పేజీలు : 10+4 వెల : 6.50

NEET (UG) - 2023
ఆలిండియా టాప్ మార్కులతో నీట్ చరిత్రను తిరగరాసిన నారాయణ
నీట్ 2023 లో టాప్ మార్కులు సాధించిన నారాయణ విద్యార్థులు
715 720 · 1 ALWAYS NO.1 · 712 720
నారాయణ విద్యాసంస్థలు
www.narayanagroup.com

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

## ప్రతి ముగ్గురులో ఒకరికి మెడికల్ సీటు..
## డాక్టర్ కలలు నెరవేరే ఏకైక చోటు - నారాయణ...

NEET 2023 · 1 ALWAYS NO.1

2115 మంది డాక్టర్లని భారతదేశానికి సగర్వంగా అందిస్తోంది నారాయణ

715 / 720 ARNAB PATI App. No. 230410584268

712 / 720 SHASHANK App. No. 230410815258

710 / 720 G GIRI VARSHITHA App. No. 230411255763

710 / 720 LAKSHMI RASMITHA G App. No. 230411287064

710 / 720 SURYA PRATAP MISHRA App. No. 230410072103

710 / 720 ANMOL RAWAT App. No. 230410334609

710 / 720 MEGH DHIRAJ C App. No. 230410759721

710 / 720 PRAGATA GHOSH App. No. 230410006129

NEET 2023 లో 2115 పైగా మెడికల్ సీట్లు

నీట్ 2023 ఫిజిక్స్ & కెమిస్ట్రీలో 99 పర్సెంటైల్ పైగా సాధించిన నారాయణ విద్యార్థులు 472

నీట్ 2023 బయాలజీలో 99 పర్సెంటైల్ పైగా సాధించిన నారాయణ విద్యార్థులు 396

## NEET-2023 లో అన్ని కేటగిరిలో 100 లోపు ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థులు


3 PIYUSH JHA · 4 SHASHANK SINHA · 7 PRANJAL SINGH · 8 PRAGATA GHOSH · 8 ANKITA MANDAL · 12 ESWAR VENKAT N · 12 JORIGE KAVYANJALI · 15 ARNAB PATI · 19 HARIOM GAUTAM · 19 BISWAJEET BEHERA · 19 ARNAB PATI · 20 SHASHANK SINHA

24 BHANUSANKAR M · 25 SURYA PRATAP MISHRA · 31 PRAGATA GHOSH · 35 SURYA PRATAP MISHRA · 37 G GIRI VARSHITHA · 38 LAKSHMI RASMITHA G · 47 MEGH CHHABDA · 51 G GIRI VARSHITHA · 51 NEEHARIKA NAIDU M · 51 VENKATA SAI SREE Y · 52 LAKSHMI RASMITHA G · 53 ANMOL RAWT

55 ALEKHYA DEVI GARA · 56 KHARCHE RUCHA · 57 S.SOWRYA SRI SRUTHI · 62 MEGH CHHABDA · 68 SHIVAM KUMAR ROY · 69 ANMOL RAWT · 79 RAVI TEJA ANNEPU · 80 MOHIT JAIN · 85 MANI DEEP REDDY CH · 88 PIYUSH JHA · 89 SHIVAM KUMAR ROY · 93 SYED FARHAT K · 97 YASHVI GARG




మెడికల్ సీట్లకు అర్హత సాధించిన విద్యార్థుల సంఖ్య
11259




MARKS BASED CONCESSIONS FOR LONGTERM 2023 COACHING

| MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE | MARKS IN NEET 2022 | % OF CONCESSIONS IN TUITION FEE |
|---|---|---|---|
| 460 & Above | 90% | 420-429 | 50% |
| 450-459 | 80% | 410-419 | 30% |
| 440-449 | 70% | 400-409 | 20% |
| 430-439 | 60% | 380-399 | 15% |


## NEET LONGTERM NEW BATCH CLASSES COMMENCE ON 23-06-2023

Call: 1800 102 3344 · SUBSCRIBE · www.narayanagroup.com

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

drusya

# అన్ని కేటగిరీలలో ఆలిండియా ర్యాంకులు సాధించిన నారాయణ విద్యార్థుల మార్కులు







స్థలాభావం వలన మిగిలిన అందరి మార్కులు ప్రకటించలేకపోతున్నాం

## తల్లిదండ్రుల్లారా గమనించండి ! నారాయణలో చేరకముందు, నారాయణ లాంగ్‌టర్మ్‌లో చేరిన తరువాత మార్కుల వ్యత్యాసాన్ని గమనించండి

| NAME | NEET-2023 నారాయణలో లాంగ్ టర్మ్ తరువాత | NEET-2022 నారాయణలో లాంగ్‌టర్మ్ ముందు | DIFF MARKS |
|---|---|---|---|
| P S KRISHNA AMRUTH | 644 | 241 | 403 |
| C BORRA CHITRA | 600 | 353 | 247 |
| TUSHARA REDDY A | 542 | 308 | 234 |
| A.DURGANANDA REDDY | 555 | 323 | 232 |
| AKUMALLA.ABHIGNA | 553 | 324 | 229 |
| MUKKAMALLA DEVI | 602 | 380 | 222 |
| CHERLAPALLY SANJAY | 550 | 330 | 220 |
| E.VINOD GOUD | 517 | 306 | 211 |
| M LAKSHMIKANTH | 583 | 379 | 204 |
| P.AKSHARA | 531 | 332 | 199 |
| A.ASHOK KUMARA | 627 | 437 | 190 |
| PULI.GAUTAMI | 503 | 313 | 190 |
| B.SRISHARAN | 531 | 345 | 186 |
| G.TEJA CHANDRA REDDY | 521 | 335 | 186 |
| GANDHE DEEKSHITHA | 512 | 336 | 176 |
| BURANI.JAVALI | 521 | 347 | 174 |

| NAME | NEET-2023 నారాయణలో లాంగ్ టర్మ్ తరువాత | NEET-2022 నారాయణలో లాంగ్‌టర్మ్ ముందు | DIFF MARKS |
|---|---|---|---|
| C SHANMUKH AVINASH | 555 | 387 | 168 |
| C ROHITH KUMAR | 557 | 391 | 166 |
| MOIN KHAN MD | 576 | 412 | 164 |
| PURVA DIXIT | 643 | 481 | 162 |
| PONNAM.SHRUTHI | 532 | 370 | 162 |
| MD MUDASSIR | 680 | 520 | 160 |
| ADE.SAI VARDHAN | 519 | 361 | 158 |
| T SOUMYA | 539 | 382 | 157 |
| G.SAHITHI | 563 | 407 | 156 |
| SHAIK MADIHA T | 540 | 385 | 155 |
| P.SURYA SRI | 540 | 385 | 155 |
| CHANDAN REDDY. RAVI | 530 | 377 | 153 |
| NUTHI ESHWAR | 523 | 370 | 153 |
| Y RAMYA YEDURURI | 652 | 506 | 146 |
| DODDAKA JAHNAVI | 561 | 424 | 137 |
| K KEERTHI CHANDANA | 534 | 420 | 114 |

Many More...

Disclaimer: Any inadvertent error published in this advertisement could be brought to our notice

# నారాయణ విద్యాసంస్థలు-ఇండియా

మెడి'కల'నిజం
NEETలో శ్రీచైతన్య ర్యాంకులు 20,658
మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య ర్యాంకులు 8973+
శ్రీచైతన్య విద్యాసంస్థలు

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

IIT-JEE కి గేట్‌వే
శ్రీచైతన్య విద్యాసంస్థలు

epaper.vaartha.com WWW.VAARTHA.COM
విజయవాడ fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135, పేజీలు : 10+4 వెల : 6.50

NEET-2023 ఫలితాలు

Infinity Learn BY SRI CHAITANYA

38 Years of Excellence 1986-2023

ఒక గొప్ప ప్రణాళిక, క్రమబద్ధమైన శిక్షణ వల్లే
ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 1st ర్యాంక్ శ్రీచైతన్యకు సాధ్యమైంది

NTA ప్రకారం.. ఆలిండియా ఓపెన్ కేటగిరీలో టాప్ 20 లోపు ర్యాంకులు
మన తెలుగు రాష్ట్రాల్లో ఒక్క శ్రీచైతన్యకు తప్ప... మరెవ్వరికీ లేవు!




700 మార్కులు ఆపైన సాధించిన శ్రీచైతన్య విద్యార్థులు 55

NEET-2023 లో శ్రీచైతన్య ర్యాంకులు 20,658

ఆలిండియా ఓపెన్ కేటగిరీలో 200 లోపు 31 ర్యాంకులు

| Rank | Name | H.T. No. |
|---|---|---|
| 37 | SOUMYADEEP MANNA | 3903260232 (DLP) |
| 38 | VANGIPURAM HARSHIL SAI | 1205190286 |
| 40 | KANI YASASRI | 1205070271 |
| 41 | VAIBHAV SINHA | 4404010677 (DLP) |
| 45 | KAVALAKUNTLA PRANATHI REDDY | 1205100411 |
| 49 | BODEDDULA JAGRUTHI | 4201250072 |
| 57 | POTNURU ASHISH | 1205150312 |
| 65 | GILADA PRACHI | 4201050641 |
| 68 | DEVAGUDI GURU SASIDHAR REDDY | 4201170133 |
| 73 | BOKKA RAGHUVEER | 1205030808 |
| 75 | V. VENKATA VINAYA SIMHA REDDY | 1205230198 |
| 89 | SHIVAM KUMAR RAI | 1528040248 (DLP) |
| 102 | ROSHAN ANTO | 4101090087 |
| 105 | TELLA VARUN REDDY | 4219010366 |
| 112 | SINGARI ABHIRAM | 1205110434 |
| 115 | GANTA VYSHNAVI | 1205050775 |
| 119 | MUDE JYOTHILAL CHAVAN | 1205180238 |
| 121 | KAVIYARASU S | 4109060326 |
| 124 | LVNMK AKASH G | 2712310380 |
| 128 | YASHVI GARG | 3903530393 (DLP) |
| 129 | P PAVAN SIDDARTHA | 1205230190 |
| 135 | SAYALI SUNIL MAHINDRAKAR | 3905260379 (DLP) |
| 150 | PRANJAL SINGH | 3903160585 (DLP) |
| 162 | JAKKE SUDHEEKSHA | 4201500008 |
| 165 | G SESHA SAI AJAY | 2712290339 |
| 168 | VEMURI SUHIT | 4201240025 |
| 197 | ARMAN MITTAL | 2001670447 (DLP) |

మెడికల్ సీట్స్ సాధించగలిగే శ్రీచైతన్య విద్యార్థులు 8973+

NEET లాంగ్‌టర్మ్
శ్రీచైతన్య 'వైద్య-2024'
ఇక కఠినమైన ఫిజిక్స్, కెమిస్ట్రీ ప్రశ్నలపై పట్టు సాధిద్దాం రండి!
ప్రోగ్రామ్ ప్రత్యేకతలు
- Long-Term Programలో మొదటి 3 నెలలు Physics, Chemistry లపై Special focus
- Physics, Chemistryలో numerical solving abilities increase చేయడం కోసం 25 conceptual tests
- NEET Long-Term first phaseలో critical chapters పై deep focus

ADMISSIONS OPEN

ఆలిండియా ఓపెన్ కేటగిరీ 100 లోపు 16 ర్యాంకులు
ఆలిండియా ఓపెన్ కేటగిరీ 1000 లోపు 110 ర్యాంకులు
శ్రీచైతన్య విద్యాసంస్థలు
ఆలిండియా ఆల్ కేటగిరీ 100 లోపు 80 ర్యాంకులు
ఆలిండియా ఆల్ కేటగిరీ 1000 లోపు 439 ర్యాంకులు

For more details & registration: 040-66 06 06 06
www.srichaitanya.net

*T & C apply | Note: Any inadvertent error published in this advertisement could be brought to our notice

వార్త


మానవ మేధ స్వేచ్ఛగా ఉన్నప్పుడే సమాజ సంక్షేమానికి నిజమైన భద్రత లభిస్తుంది.

-లాస్కీ

# గతి తప్పుతున్న 'కార్తె'లు

వ్యవసాయంలో ఆశించిన దిగుబడులు రావాలంటే ముందన్నకావాలి, మందన్న కావాలి అన్నారు పెద్దలు. ఎంతో అనుభవంతో చెప్పిన మాటలివి. సకాలంలో సాగు చేయాలంటే వర్షాకాలానికి సంబంధించి వరుణదేవుడి దయ ఉండాలి. సకాలంలో వర్షాలు కురిస్తేనే అనుకున్నట్లు సరైన సమయంలో విత్తనాలు వేయడం కానీ, నార్లుపోయడం కానీ జరుగుతుంది. ఖరీఫ్‌సీజన్ రోహిణికార్తెలోనే మొదలవుతుంది. ఆ కార్తెలో వర్షాలు పడితే దుక్కులు దున్నడం, నారుమళ్లు తయారు చేసుకోవడంతో వ్యవసాయ కార్యక్రమాలు ఆరంభమవుతాయి. పంటలకు కార్తెబలం కూడా ఉండాలనేది రైతుల ప్రగాఢనమ్మకం. ఈసారి ఎందుకో ఏమోకానీ పంటలకు నష్టం చేసే అకాల వర్షాలే తప్ప రోహిణిలో వర్షాల జాడ కన్పించలేదు. రోహిణియేకాదు మృగశిరకార్తె కూడా దాటిపోతున్నది. రైతులు ఆకాశంవైపు ఎదురుచూస్తున్నారు. వాతావరణ శాస్త్రజ్ఞులు అదిగోఇదిగో అంటూ కాకిలెక్కలతో కాలం గడుపుతున్నారు. నైరుతి రుతుపవనాల కదలికలపై స్పష్టమైన అంచనాలు కరవవుతున్నాయి. కేరళను తాకినతర్వాత కూడా తెలుగు రాష్ట్రాలకు ఇంకా చేరుకోలేదనే చెప్పొచ్చు. ఈసారి ఖరీఫ్ ఆలస్యమవుతుందనే అంచనాలు వెలువడుతున్నాయి. సాగు ఆలస్యమయ్యేకొద్దీ రోగపీడలు ఎక్కువ అవుతాయి. అందుకే రైతులు ప్రకృతిపై ముందుగా ఎలా ఆధారపడతారో ఆలస్యమయ్యే కొద్దీ తోటిమానవుడిపై ఆధారపడక తప్పదు. అందులోనూ ముఖ్యంగా అవసరమయ్యేది వ్యవసాయానికి మూలం విత్తనాలే. ఆ విత్తనాలే కనీసం ఈసారి అయినా నకిలీ, నాసిరకం ఉండకపోవచ్చునని రైతులు ఎంతగానో ఆశపడ్డారు. ప్రభుత్వం ఆ నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతులను మోసం చేయకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎంతో ముందుగానే హెచ్చరికలు జారీచేశారు. నకిలీ,నాసిరకం విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులపై ఉక్కుపాదం మోపుతాం, కూకటివేళ్లతో పెకిలించివేస్తాం, పీడీచట్టాన్ని అమలు చేయడానికి కూడా వెనుకాడమని ఎన్ని ప్రకటనలు చేసినా అవేవీ అడ్డుకోలేకపోతున్నాయి. యేడాదియేడాదికి మరింత పెరిగిపోతున్నాయి. ఇప్పటికే ఈసారి భారీఎత్తున కోట్లాది రూపాయల విలువైన నకిలీ, నాసిరకం విత్తనాలు పోలీసుల దాడుల్లో పట్టుబడుతూనే ఉన్నాయి. పంపిణీ అవుతున్న వాటిల్లో పదోవంతు కూడా పట్టుబడడం లేదనేది రైతుల వాదన. ఎక్కడో ఉత్తర భారతదేశంలో తయారు చేసిన విత్తనాలు తెలుగురాష్ట్రాల వాతావరణ పరిస్థితుల దృష్ట్యా సాగుకు యోగ్యంకాదని అమ్మకాలను నిషేధించినా ఏదో ఒక రూపంలో రైతులకు అంటగడుతున్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి కూడా భారీ ఎత్తునే ఈ నకిలీ, నాసిరకం పట్టుబడ్డాయి. ఎందరినో అరెస్టుచేశారు. జైలుకు పంపుతున్నారు. అలా పోలీసులకు చిక్కి జైలుకు వెళ్లి తిరిగివచ్చిన వారు అదే వ్యాపారం ఏదో ఒక రూపంలో ఏదో ఒక పేరుతో చేస్తున్నారు. ఈసారి విత్తనాల కొరత ఉండదని పాలకులు ఎంతగాచెప్తున్నా వాస్తవ పరిస్థితులు అందుకు భిన్నంగా ఉన్నాయి. కొరత దృష్ట్యా డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకొని ఇష్టానుసారంగా రేట్లు పెంచుతున్నారు. ముఖ్యంగా పత్తికి సంబంధించి విత్తనాలను కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం 450 గ్రాముల విత్తనాల ప్యాకెట్‌కు 853 రూపాయలు ధర నిర్ణయిస్తేకొందరు దళారులు గ్రామాలో తిరుగుతూ వెయ్యి రూపాయల నుంచి రెండువేల వరకు విక్రయిస్తున్నారు. వాస్తవంగా ప్రభుత్వ అంచనాల ప్రకారం పత్తివిత్తనాల కొరతలేదు. ప్రస్తుత సీజన్‌లో అరవై లక్షల ఎకరాల వరకు పత్తి సాగు అవుతున్నదని వ్యవసాయశాఖ అధికారులు చెప్తుండగా ఇందుకు దాదాపు యాభైఎనిమిది వేల క్వింటాళ్ల విత్తనాలు అవసరం అవుతాయి. ప్రస్తుత మార్కెట్లో అవసరానికిమించి మొత్తం దాదాపు డెబ్బైఏడు వేల క్వింటాళ్ల విత్తనాలు అందుబాటులో ఉన్నాయి. అయినా కొందరు కృత్రిమ కొరత సృష్టించి రేట్లు పెంచు కుంటున్నారు. దేశవ్యాప్తంగా చూస్తే భారత్‌లో మూడున్నర కోట్ల క్వింటాళ్ల నాణ్యమైన అన్ని రకాల విత్తనాలను ఉత్పత్తి చేస్తున్నట్టు ప్రచారం జరిగినప్పటికీ అందులో ఐదోవంతు కూడా అంతర్జాతీయ మార్కెట్లో అమ్మలేకపోవడానికి కారణాలు ఏమిటో పరిశీలిస్తే ఎన్నో వాస్తవాలు బయటకు వస్తాయి. అసలు ఈ విత్తనాల కంపెనీలు నాణ్యమైన విత్తనాలను ఎలా ఉత్పత్తి చేస్తున్నాయి?ఎక్కడ చేస్తున్నాయి? వారికున్న ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఏమిటి? మొత్తం ఉత్పత్తి చేసిన విత్తనాలు ఎన్ని? మార్కెట్లోకి ఏమేరకు విడుదల చేస్తున్నారు? తదితర అంశాలపై సమగ్రమైన పర్యవేక్షణ కానీ, పరిశీలన కానీ జరగడం లేదని చెప్పొచ్చు. దీన్ని ఆసరాగా తీసుకొని కొన్ని కంపెనీలు పెద్దఎత్తున నకిలీ విత్తనాలు తయారు చేసి వాటిని రంగురంగుల ప్యాకెట్లో పెట్టి రైతులకు అంటగడుతున్నారు. ఒకవేళ ఈ ప్యాకెట్లు అంతర్జాతీయ మార్కెట్లోకి పంపితే ఆ దేశాల్లో అమలవుతున్న చట్టాల వల్ల మోసాలు చిటికెలో బయటపడతాయి. చట్టాలు కూడా అక్కడ చాలా కఠినంగా ఉన్నాయి. చైనా లాంటి దేశంలో వందశాతం అధికదిగుబడులు ఇచ్చే వంగడాలు రైతులకు అందుబాటులోకి తెచ్చారు. అక్కడ రైతులను మోసం చేసే నకిలీవిత్తనాల వ్యాపారులు కన్పించరు. అందుకు ఆ దేశంలో ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరే కారణం. కానీ మనదేశంలో ఆ పరిస్థితులు లేవు. తెలుగు రాష్ట్రాల్లో కొందరు అధికారులు, మరికొందరు నేతలు తమ చిన్న పొట్టకు శ్రీరామరక్ష అన్నట్లు వ్యవహరించడం వల్లనే ఈ పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇప్పటికైనా నకిలీ, నాసిరకం విత్తనాలతో రైతుల ప్రాణాలు తీస్తున్న దళారులపై మాటల్లో కాకుండా చేతల్లో ఉక్కుపాదం మోపాలి.

తాను చెప్పిన మాటలపై రాజకీయవేత్తకు నమ్మకం ఉండదు కాబట్టి ఇతరులు వాటిని నమ్మితే అతను ఆశ్చర్యపోతాడు.



చార్లెస్ డిగాల్

రాజనీతిజ్ఞుడు తాను ప్రభుత్వానికి చెందిన వాడనని అనుకుంటే రాజకీయవేత్త ప్రభుత్వమే తనది అని అనుకుంటాడు.



డబ్ల్యు.ఆర్. ఆల్జర్

## ప్రజావాక్కు



### ఆస్పత్రుల్లో శుభ్రతకు పెద్దపీటవేయాలి

రాష్ట్ర ప్రభుత్వంప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధిపట్ల ఎంతో శ్రద్ధాశక్తులు కనబరుస్తూ అక్కడి పరిసరాల పరిశుభ్రతను, మౌలిక వసతులను మెరుగుపరిచేందుకు తగిన బడ్జెట్ ఏర్పాటు చేసి ఎన్నోచర్యలుతీసుకుంటున్నప్పటికీ ప్రభుత్వఆస్పత్రిలోని కొంత మంది సిబ్బంది నిర్లక్ష్యవైఖరిమూలాన అక్కడి రోగుల వార్డులు ఎలుకలకు, దోమలకు,పాములకు విషసర్పాలకు నిలయాలుగా మారుతూ అక్కడికి వైద్యనిమిత్తమై వస్తున్నరోగులకు ప్రభుత్వ ఆస్పత్రుల్లోని వార్డులు ఒక నరక కూపంగా మారుతుండటం కడు శోచనీయం. బీద,బిక్కి నిరుపేదలు తప్పనిసరి పరిస్థితుల్లో వైద్యం చేయించుకునే నిమిత్తమై ప్రభుత్వ ఆస్పత్రులకు నిత్యం ఎంతో దూరప్రాంతాల నుంచి వందలాది మంది వస్తూ ఉంటారు. రోగులకు సరైనవైద్యంఅందించి, వార్డులు పరిశుభ్రంగా ఉండేలా ఆరోగ్య సిబ్బంది తగుచర్యలు తీసుకోవాలి.

-బి. మాధు, నంద్యాలజిల్లా

### మొక్కలు నాటాలి

ప్రస్తుతం ప్రపంచ జనాభా విపరీతంగా పెరిగిపోయింది. జనాభాపెరిగిపోవడం వల్లనివాసాలు,పంట పొలాలుఏర్పాటు చేసుకోవడానికి,విలువైన ఖనిజాలకోసం గనుల తవ్వకం మానవుడు తన స్వార్థం కోసం, విలాసాల కోసం చెట్లను నరికి వేయడం వలనఅడవులు కుదించుకుపోతున్నాయి. కొన్ని జీవజాతుల సంఖ్య చాలా తగ్గిపోయి తీవ్ర ముప్పు వాటిల్లి భవిష్యత్‌లో అవి కనుమరుగయ్యే స్థితికి చేరుకున్నాయి. ఐయుసియన్ కనుమరుగయ్యే స్థితిలో ఉన్న చాలా జంతు జాతులను రెడ్‌లిస్ట్‌లో చేర్చింది. ఇలా అడవులు కుదించుకుపోవడం వలన భూతాపం విపరీతంగా పెరిగిపోయి భవిష్యత్‌లో ఈభూమి మీద మానవ మనుగడ కూడా కష్టంఅవుతుంది.ఇలాంటి అనర్థాలు జరగక ముందే ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తమ వంతుగా కనీసం ఒక్కొక్కరు వంద మొక్కలైన నాటాలి.

-సురేష్, ఖానాపురం, కర్నూలు

### పెరుగుతున్న నేరాలు

నేరాలు,హత్యలు రోజురోజుకి పెరిగిపోతున్నాయి. తమకి, తమకుటుంబానికి అన్యాయం చేశారనేకారణం వల్ల, ప్రేమ వ్యవహారాల వల్ల హత్యలు చేసి జైళ్లలో మగ్గిపోతున్నారు. కొన్ని కేసుల్లో అక్రమ సంబంధాల వల్ల కూడా హత్యలు చేస్తున్నారు.తమను పోలీసులుపట్టుకోరనేభావనతో హత్యలు చేస్తూఉండవచ్చు.కానీసెల్‌ఫోన్‌లొకేషన్, సిసికెమెరాల సహాయంతో పోలీసులు సులభంగా పట్టుకుంటారనే విషయాన్ని గుర్తించి బతకడం మంచిది.

ఎస్.కె. యాకుబ్‌పాషా, ఖమ్మం

### రైతులపై కేసు వెనక్కి తీసుకోవాలి

ప్రపంచ మొత్తానికి అన్నదాత రైతు. అలాంటి వారైనటువంటి యాదాద్రి జిల్లా రాయగిరికి చెందిన కొందరు రైతులపై ప్రభుత్వం కొన్ని రోజులక్రితం కేసులు బనాయించింది.రీజినల్ రింగ్ రోడ్డు కోసం సర్కారు సేకరిస్తున్న భూమి విషయంలో వీరు కొన్ని నెలలుగా శాంతియుతంగా ధర్నా, నిరసనలు చేయడంతో కేసు పెట్టారు. తాతముత్తాతల నుంచి వారసత్వంగా వస్తున్న కొద్దిపాటి భూమి పోతోందన్న బాధతో చుట్టుపక్కల గ్రామాలతో కలిసి పోరాటం చేశారు. వాళ్లపై కేసులు పెట్టడమంటే ప్రపంచంలోని రైతాంగాన్ని మొత్తం అవమానించడమే. అన్నదాత అభివృద్ధికి కెసిఆర్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందంటూ ఓ పక్క చెబుతూనే రైతులకు సంకెళ్లు వేయడం చాలా బాధాకరం. కొన్ని రోజులు వాళ్లని జైల్లో పెట్టారు. అనంతరం భువనగిరి న్యాయస్థానంలో మంగళవారం హాజరుపరచగా కోర్టు బెయిల్ మంజూరు చేసింది. వారిపై నమోదు చేసిన కేసును ప్రభుత్వం సహృదయంతో పూర్తిగా వెనక్కి తీసుకోవాలి.

-తలారి గణేష్, యాదాద్రిజిల్లా

### భయం ఎందుకు?

పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో లోపాలు, వైఫల్యాలపై పత్రికల్లో అనేక కథనాలువస్తున్నాయి.అబ్బే అదేంలేదు అంతా సవ్యంగానే ఉందంటూ ప్రాజెక్టు అధికారులు వివరణ ఇస్తున్నారు. ఇంతవరకు బాగానే ఉంది. మరి వాస్తవాలు తెలుసుకోవడానికి ప్రధాన ప్రతిపక్షం ప్రాజెక్టును సందర్శించడానికి వస్తే పోలీసుల చేత వారిపై దౌర్జన్యం చేయించి పోలీసు స్టేషన్‌కు తరలించడం అవసరమా?ఏతప్పు లేకుంటే చూడటానికి అభ్యంతరం ఎందుకు? ఇదేం పారదర్శకత? ఇంకా అధికారులు ఇచ్చే వివరణలు నమ్మేదెలా?పాలకులు తమచేష్టల ద్వారాప్రజావిశ్వాసాన్ని రోజురోజుకు కోల్పోతున్నారని చెప్పక తప్పదు.

-గడ్డిపాటి శ్రీవారి, పోతునూరు, ఏలూరుజిల్లా

### ఇంతకన్నా సిగ్గుచేటు ఉంటుందా?

ఆరునెలలుగా వేతనాలు అందక, దిక్కుతోచని పరిస్థితుల్లో ఒక మంత్రిగారి పేషీ ఉద్యోగులు, పేషీకి తాళం వేశారంటే రాష్ట్రంలో ఎంత అధ్వాన్న పాలన సాగుతుందో అర్థం చేసుకోవచ్చు.రాష్ట్రవ్యాప్తంగా ప్రతిప్రభుత్వ శాఖలోనూ ఇలాంటి పరిస్థితేఉంది. కార్యాలయాలఅద్దెలు కూడా చెల్లించకపోవడంతో భవనాల యజమానులు కూడా తాళాలు వేస్తున్నారు. పరిస్థితి ఇంత దారుణంగా ఉంటే ఉద్యోగ సంఘాల నేతలు ముఖ్యమంత్రి భజనలో తరిస్తున్నారు. మంత్రులు మాత్రం ఠంచనుగా జీత భత్యాలు అందుకుంటున్నారు.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగేనా?

*భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి నీతిఆయోగ్ మరింత క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరిగినప్పుడే భారత్ ఒక బలమైన దేశంగా ఎదగగలుగుతుంది. ఇప్పటికే భారత్ ప్రపంచ జిడిపిలో 16 శాతం వాటాని కలిగిఉంది. ఈ వాటాను 25శాతానికి పెంచడంతో పాటు అంతర్జాతీయ వ్యాపారంలో ప్రస్తుతం ఉన్న 1.7 శాతం వాటాని పెంచుకోగలిగినప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుంది. ఉత్పత్తి వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన భారత్ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న కొవిడ్, మాంద్య పరిస్థితులను తట్టుకుని నిల బడగలిగింది. కాబట్టి భవిష్యత్తులో భారత్ ఒక బలమైన ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబడే అవకాశం కనిపిస్తుంది.*



డాక్టర్ తిరునహరి శేషు

ప్రపంచంలోనే భారతదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. చరిత్ర సంస్కృతి పరంగా కూడా భారత్ ప్రపంచంలోనే తన ప్రత్యేకతను నిలబెట్టు కుంటుంది. ఇప్పుడు 142.86 కోట్ల జనాభాతో చైనాను అధిగమించి ప్రపంచంలోనే అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించింది. కానీ స్వాతంత్ర్యం వచ్చిన ఈ 75 సంవత్సరాల కాలంలో భారతదేశం ఆర్థికపరంగా బలమైన దేశంగా ఎదగకపోవడం వలన భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలనే కల వాస్తవ రూపం దాల్చాక ఇంకా అభివృద్ధి చెందుతున్న దేశంగానే మిగిలిపోయింది. భారత్ తరువాత స్వాతంత్ర్యం పొందిన చైనా, జపాన్, సింగపూర్ లాంటి దేశాలు సాధించిన ఆర్థిక అభివృద్ధిని కూడా భారతదేశం సాధించలేకపోయిందనేది వాస్తవం. అపరిమితమైన సహజమానవ వనరుల సంపదగల భారతదేశం ఆశించిన స్థాయిలో ఎందుకు అభివృద్ధి సాధించలేకపోయింది? దీనికి ఎవరు బాధ్యులు అనే ప్రశ్నలకు సమాధానాలు రాబట్టలేకపోతున్నాం.ప్రణాళికాయుగంలో హిందూ గ్రోత్‌రేట్ (మందకొడి వృద్ధి) సగటున మూడు శాతం కంటే తక్కువ. వార్షిక వృద్ధిరేటు ఉపాధి రహిత వృద్ధి కొనసాగటమే భారతదేశ వెనుకబాటుతనానికి కారణమని రాజ్‌కృష్ణ లాంటి ఆర్థికవేత్తలు భావించారు.భారతదేశంలో రూపొందించబడ్డ ప్రభుత్వ విధానాలు లక్ష్యమార్గంలోనే ఉన్నప్పటికీ ఆ విధానాలను అమలు చేయడంలో విఫలమవటం వలన లక్ష్యాన్ని చేరుకోలేకపోయామని చెప్పిన మరొక ఆర్థికవేత్త ఎంఎల్ దంతవాలా మాటలలో నిజం లేకపోలేదు. 90వ దశకంలో ప్రపంచవ్యాప్తంగా ప్రారంభమైన స్వేచ్ఛాయుత సరళీకరణ ఆర్థిక విధానాలలో భాగంగా పూర్వపు రక్షణ బంధనాలను తెంచుకొని ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో భారత ఆర్థిక వ్యవస్థ కూడా పోటీపడి పురోగమిస్తున్న తరుణంలో 2047 నాటికి భారత్ కూడా ప్రపంచంలో ఒక బలమైన అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని భారతప్రభుత్వం లక్ష్యంగా నిర్దేశించుకున్నది. ఇటీవల న్యూఢిల్లీలో జరిగిన నీతి ఆయోగ్ ఎనిమిదవ గవర్నింగ్ బాడీ సమావేశంలో భారత ప్రధాన మంత్రి తన సందేశంలో భారత్‌ని అభివృద్ధిచెందిన దేశంగా చూడాలనే ఆకాంక్షను వెలిబుచ్చారు. మరొక 25 సంవత్సరాల తర్వాత భారతదేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా నిలపడానికి భారత ప్రభుత్వం ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్మెంట్ ఇన్నోవేషన్ ఇంక్లూషన్ లాంటి నాలుగు 'ఐ'లతో ముందుకు వెళ్లాలనే వ్యూహాన్ని రూపొందించుకున్నట్లుగా కనబడుతుంది. అభివృద్ధి చెందిన దేశంగా కంటే ముందు భారత్ ఐదు ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగటమే కాదు ప్రపంచంలో మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కూడా ఎదగాలి. 25 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అయిన అమెరికా 18 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ అయిన చైనాస్థాయికి భారత్ చేరుకోవాలంటే ఇంకా సుదూరం ప్రయాణం చేయాల్సి ఉందనే విషయాన్ని పాలకులు, ప్రజలు గమనించాలి. రాబోయే 25 సంవత్సరాలలో సంవత్సరానికి భారత్ 7.5 శాతం వృద్ధిరేటు సాధించగలిగితే 2047 నాటికి భారత్ 20ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా ఎదగబోతుందని ప్రధాన మంత్రి ఎకనామిక్ అడ్వైజర్ కౌన్సిల్ ఛైర్మన్ బిటెక్ దేబరాయ్ అభిప్రాయపడినారు. 142 కోట్ల జనాభాతో చైనాను అధిగమించి అత్యధిక జనాభా గల దేశంగా ఆవిర్భవించిన సందర్భంలో ఐక్యరాజ్యసమితి ప్రతినిధి చెప్పినట్లుగా 142 కోట్ల జనాభాని 142 కోట్ల అవకాశాలుగా మలుచుకునే ప్రణాళికలు భారత్ సిద్ధం చేసుకున్నప్పుడే భారత్ ప్రపంచంలో అత్యున్నత ఆర్థిక లక్ష్యాలను చేరుకునే అవకాశం ఉంటుంది. భారతదేశం భవిష్యత్తులో బలమైన దేశంగా ఎదగడానికి మానవ వనరులపరంగా




25 కోట్ల యువశక్తితోపాటు 15 నుండి 60 సంవత్సరాల మధ్య వయసుగల జనాభా దరిదాపు 65శాతం ఉండటం, సానుకూలమైన అంశంగానే భావించాలి. ప్రపంచీకరణ కొనసాగుతున్న నేపథ్యంలో అంతర్జాతీయ సహకారం లేకుండా ఏ ఒక్కదేశం బలమైన ఆర్థిక వ్యవస్థగా ఎదగలేవు. భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి ప్రపంచంలోని అనేక దేశాలు తమ పూర్తి సహకారాన్ని అందించే అవకాశాలే కనిపిస్తున్నాయి. చైనా అవలంబిస్తున్న వన్ చైనా పాలసీ వలన అంతర్జాతీయ సహకారానికి ఆ దేశం దూరం జరుగుతుంటే ఇందుకు భిన్నంగా భారత్ అవలంబిస్తున్న తటస్థ విధానం వసుధైక కుటుంబ విధానం ప్రపంచవ్యాప్తంగా భారత్‌ని బలమైన దేశంగా నిలబెడుతుంది.భారత్ లాంటి అతిపెద్ద మార్కెట్ ఉన్న దేశంతో ఆర్థిక ద్వైపాక్షిక్ష సంబంధాలను విస్తృత పరచుకోవడానికి అనేక దేశాలు ముందుకు వస్తున్నాయి. రష్యాతో సహా భారత్ రూపీతో అంతర్జాతీయ వ్యాపారం చేయడానికి 18 దేశాలు ఆమోదం తెలపడం మరికొన్ని దేశాలు సిద్ధంగా ఉండటం భారత్‌కి కలిసి వచ్చే అంశమే. రష్యా తక్కువధరకే క్రూడ్ ఆయిల్ సప్లయ్ చేయడం, చౌకగా వస్తువులను తయారు చేసే దేశాలలో భారత్ మొదటిస్థానంలో ఉండటం, గ్లోబల్ ట్రేడ్‌లో ఇండియా బలపడటానికి ఎదగడానికి అవకాశం కల్పిస్తుంది. ఇటీవల జపాన్ పపువా న్యూ గినియా ఆస్ట్రేలియా పర్యటన సందర్భంగా భారత్ ప్రధానికి దక్కిన గౌరవం భవిష్యత్తు సంకేతాలకు నిదర్శనం. కీలకమైన సమయంలో జి20 దేశాల అధ్యక్ష బాధ్యతను భారత్ చేపట్టడం భారత్‌కి ప్రపంచ సహకారంలో మరొక మైలురాయిగా నిలబడుతుంది. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటం అంటే సంపదను పోగేసుకోవటమే కాదు దేశంలో ఉన్న ఆర్థిక అసమానతలను రూపుమాపాలి. ఆక్స్‌ఫామ్ రిపోర్టు ప్రకారం దేశంలోని 40 శాతం సంపద ఒక శాతం ప్రజల చేతిలో కేంద్రీకృతమైంది. అలాగే దేశంలో బిలియనీర్ల సంఖ్య 102 నుంచి 166కి పెరిగి ప్రపంచంలోనే అమెరికా చైనా తరువాత అత్యధిక బిలియనీర్లు గల మూడో దేశంగా భారత్ నిలబడింది.మానవాభివృద్ధిసూచికలో ప్రపంచ స్థూల సంతోష సూచికలో, ఆహార ఆకలి సూచికలో ప్రస్తుతం ఉన్న ర్యాంకులను స్థాయిలను భారత్ మెరుగుపరచుకోవాలి. కింది వర్గాల ప్రజల ఆదాయాలు ఉపాధి ఉద్యోగాల కల్పన విస్తృతంగా జరిగినప్పుడే భారత్ సంపదలోనే కాదు సంక్షేమంలో కూడా అగ్రగామి దేశంగా ఎదగగలుగుతుంది. వృద్ధిరేటుని పెంచడంతోపాటు (ఐఎంఎఫ్ ప్రకారంగా ప్రపంచంలో అత్యధిక వృద్ధిరేటుని నమోదు చేస్తున్న దేశం భారత్ 2022-23 ఆర్థిక సంవత్సరంలో 7.4 శాతం వృద్ధిరేటుని భారత్ నమోదు చేసింది) విదేశీ వ్యాపారాన్ని విస్తరించి రూపాయి విలువ పతనాన్ని ఆపి వ్యవసాయ పారిశ్రామిక సేవల రంగాలలో స్థిరమైన సమ్మిళిత వృద్ధిని సాధిస్తే భారత్ తొందరలోనే అభివృద్ధి చెందిన దేశంగా ఎదిగే అవకాశం లేకపోలేదు. భారతదేశం ప్రస్తుతమున్న ఏడువేల డాలర్లకిపైగా ఉన్న తలసరి స్థూల జాతీయోత్పత్తి నుండి 12వేల డాలర్ల స్థూల జాతీయోత్పత్తికి ఎదగటం పెద్ద కష్టమేమీ కాదు. (వరల్డ్ బ్యాంకు ప్రకారంగా 12 వేలడాలర్ల, కంటే ఎక్కువ తలసరి జాతీయ ఉత్పత్తిగల దేశాలను అధికఆదాయ దేశాలుగా భావిస్తారు) మోర్గాన్ స్టాన్లీ రిపోర్టు ప్రకారంగా చివరి దశాబ్దికాలంలో భారతదేశం గణనీయమైన అభివృద్ధిని సాధించింది.జిఎస్టీ లాంటిపన్నుల వ్యవస్థ డిజిటల్ విధానం విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు భారత ఆర్థిక వ్యవస్థని బలోపేతం చేశాయి. భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఎదగటానికి నీతిఆయోగ్ మరింత క్రియాశీలకంగా పని చేయాల్సిన అవసరం ఉంది. ఫెడరల్ స్ఫూర్తితో దేశ అభివృద్ధిలో రాష్ట్రాల భాగస్వామ్యం పెరిగినప్పుడే భారత్ ఒక బలమైన దేశంగా ఎదగగలుగుతుంది. ఇప్పటికే భారత్ ప్రపంచ జిడిపిలో 16 శాతం వాటాని కలిగిఉంది. ఈ వాటాను 25శాతానికి పెంచడంతో పాటు అంతర్జాతీయ వ్యాపారంలో ప్రస్తుతం ఉన్న 1.7 శాతం వాటాని పెంచుకోగలిగినప్పుడే నవభారత నిర్మాణం జరుగుతుంది. ఉత్పత్తి వినియోగ ఆధారిత ఆర్థికవ్యవస్థ అయిన భారత్ ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న కొవిడ్, మాంద్య పరిస్థితులను తట్టుకుని నిల బడగలిగింది. కాబట్టి భవిష్యత్తులో భారత్ ఒక బలమైన ప్రపంచ ఆర్థిక శక్తిగా నిలబడే అవకాశం కనిపిస్తుంది. ●

# యుద్ధం ముగింపునకు ప్రపంచం చూపు భారత్ వైపు!


పిన్నింటి బాలాజీరావు

రష్యా-ఉక్రెయిన్ మధ్య హోరాహోరీగా సాగుతోన్న యుద్ధానికి అంతు ఉండట్లేదు. గత సంవత్సరం ఫిబ్రవరి 24వ తేదీన ఆరంభమైన యుద్ధం నెలల తరబడి నిరాటంకంగా కొనసాగుతూనే వస్తోంది.ఈ యుద్ధంలో ఉక్రెయిన్‌తూర్పు ప్రాంతంలోని పలునగరాలు ధ్వంసం అయ్యాయి.వేలాది మంది ప్రాణాలు కోల్పోయారు. అదేస్థాయిలో ఆస్తి నష్టంసంభవించింది. అయినప్పటికీ ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. సై అంటే సై అంటోన్నాయి. రష్యా- ఉక్రెయిన్ యుద్ధం గురించి ప్రపంచం మొత్తం ఆందోళన చెందుతోంది. ఈ యుద్ధం ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు, ముఖ్యంగా ఇంధనం, ఆహార మార్కెట్లకు భారీ షాక్ ఇచ్చింది. సరఫరాను తగ్గించి, నిత్యావసరాల ధరలను మునుపెన్నడూ లేని స్థాయికి పెంచింది. క్షిపణిలతో దాడులు చేస్తున్న దేశాన్ని స్మశానంగా మార్చేస్తున్నారు.ఈ యుద్ధం గురించి ఎవరు ఏం చెప్పినా పుతిన్ మాత్రం తగ్గేదేలేదంటున్నారు. మరోవైపు జెలెన్‌స్కీ కూడా అమెరికా, యూరప్ దేశాల సహాయంతో తన శక్తికి మించి పోరాడుతున్నారు. పలు దేశాల్లో తలదాచుకుంటున్నారు. యూరప్ దేశాలు ఉక్రెయిన్ వాసులకు ఆశ్రయం కల్పిస్తున్నాయి. అటు రష్యాపరిస్థితి ఆర్థికంగా అంతకంతకూ దిగజారుతోంది. ఉన్న వనరులన్నింటినీ యుద్ధానికే ఖర్చు పెడుతుండడంతో సగటు రష్యన్ బతుకు భారంగా మారింది. ఇంత వినాశనం కొనసాగుతున్నా యుద్ధ విరమణ ప్రయత్నాలు జరగడం లేదు. యుద్ధం ఎప్పుడు ముగుస్తుందో తెలియక అటు రష్యన్లు,ఇటు ఉక్రేనియన్లు నిరాశా నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతున్నారు. రెండు దేశాలతోపాటు యుద్ధభారాన్ని మోస్తున్న మిగిలిన ప్రపంచమూ నిర్వేదంలో ఉంది. రష్యాకు అనధికార మిత్రదేశంగాఉన్న భారత్‌కు యుద్ధాన్ని ఆపగలిగే శక్తి ఉందని మిగిలిన ప్రపంచమంతా భావిస్తోంది. భారత్, రష్యా మధ్య ఉన్న చిరకాల సాన్నిహిత్యం రెండు దేశా లకు ఉన్న పరస్పర నమ్మకం పుతిన్, మోడీ కొనసాగించారు. ఈ నేపథ్యం దృష్ట్యా మోడీ చెప్పే పరిష్కారమార్గాన్ని పుతిన్ తప్పకుండా అంగీకరిస్తారు. రష్యాకు, చైనాకుమధ్య కూడా మంచి స్నేహమే ఉన్నప్పటికీ డ్రాగన్‌పై మిగిలిన ప్రపంచానికి నమ్మకం లేదు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలన్‌స్కీ కూడా జిన్‌పింగ్‌ను నమ్మలేరు.జెలన్‌స్కీకి అమెరికాతో ఉన్న స్నేహం, అమెరికా, చైనాకు ఉన్న విభేదాలు డ్రాగన్ మధ్యవర్తిత్వానికి ఆటంకాలుగా మారాయి.కానీ భారత్‌కు ఈ ప్రతిబంధకాలు లేవు. మనదేశానికి రష్యా,అమెరికా రెండింటితోనూ మంచి స్నేహంఉంది. అందుకే యుద్ధాన్ని ఆపగల శక్తి ఉన్నవ్యక్తిగా ఇప్పుడు ప్రపంచం మొత్తం మోడీ వైపు చూస్తోంది. రెండో ప్రపంచ యుద్ధంలో అణుదాడితో అస్తిత్వాన్నే కోల్పోయి 78ఏళ్లుగా ఆ బాధలను మోస్తున్న హిరోషిమా నుంచే శాంతి సందేశం వినిపించారు ప్రధాని మోడీ. అటువంటి హిరోషిమా వేదికగా ప్రధాని మోడీ రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని ముగించేందుకు అన్ని ప్రయత్నాలూ చేస్తానని జెలన్‌స్కీకి హామీ ఇవ్వడం ఇక ఆ యుద్ధానికి ముగింపు కలుగుతుందనే ఆశ కలుగుతోంది. హిరోషిమాలో ఇటీవల జరిగిన జి7 శిఖరాగ్ర సదస్సు సందర్భంగా ఉక్రెయిన్ అధ్యక్షుడుజెలెన్‌స్కీ రష్యాతో యుద్ధాన్ని ముగించే శాంతి ప్రణాళికను ప్రధానిమోడీకి అందించారు. దానికి భారతదేశం ఆమోదం కోరారు. ఉక్రెయిన్‌లో పర్యటించాల్సిందిగా మోడీని ఆహ్వానించారు.75ఏళ్ల స్వతంత్ర భారతంలో పాకిస్థాన్, చైనాతో యుద్ధాలు జరిగినప్పటికీ ప్రధానంగా మనది శాంతికాముక దేశం. మిగిలిన దేశాల్లో కూడా మనకు అదే గుర్తింపు ఉంది. భారత్ శాంతినే కోరుకుంటుంది. శాంతియుతంగానే జీవిస్తుంది. యుద్ధాలు జరగకుండా ఉండేందుకు, జరుగుతున్న యుద్ధాన్ని నిలిపివేసేందుకు చేయదగిన అన్ని ప్రయత్నాలు చేస్తుంది.ఈ క్రమంలోనే రష్యా,ఉక్రెయిన్ యుద్ధాన్ని ఆపేందుకు భారత ప్రధానిమోడీ ప్రయత్నాలు ప్రారంభించారు. వీలైనంత త్వరగా యుద్ధ పరిష్కారాన్ని కనుక్కోవడానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అంతర్జాతీయ శాంతిపరిరక్షక ప్రయత్నాలలో ముఖ్యంగా ఐక్యరాజ్యసమితి మిషన్లలో పాల్గొనడంద్వారా భారతదేశం నిర్మాణాత్మక పాత్ర పోషిస్తూ వస్తోంది. ఐరాస శాంతి పరిరక్షక కార్యకలాపాలకు దళాలను స్థిరంగా అందించిన సుదీర్ఘ చరిత్ర భారత్‌కు ఉంది. పైగా ప్రపంచవ్యాప్తంగా సంఘర్షణ ప్రభావిత ప్రాంతాల్లో శాంతిభద్రతలను నిర్వహించడంలో భారత్ ముఖ్యపాత్రను పోషించింది. భారతదేశం సాంప్రదాయకంగా అంతర్జాతీయ సంఘర్షణలలో అలీనవిధానాన్ని, తటస్థవిధానాన్ని అనుసరిస్తోంది. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న సంఘర్షణపై భారత ప్రభుత్వం ఆందోళన వ్యక్తం చేస్తూ సంక్షోభాన్ని శాంతియుతంగా పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చింది. ●

# వృద్ధుల పట్ల నిర్లక్ష్యం విలువల పతనానికి పరాకాష్ఠ!

బుర్ర మధుసూదన్ రెడ్డి

విశ్వవ్యాప్తంగా జనాభా పెరగడం, సగటు ఆయుర్దాయం పెరగడంతో వృద్ధుల పట్ల నిర్లక్ష్య ధోరణిలు కూడా దినదినం పెరుగుతూ వృద్ధుల శారీరక, మానసిక ఆరోగ్యంపై తీవ్ర దుష్ప్రభావం పడడం, హక్కుల ఉల్లంఘనలు జరగడం, చివరికి దయనీయస్థితుల్లో ప్రాణాలు పోవడం మనం తరుచుగా చూస్తున్నాం. ప్రపంచవ్యాప్తంగా ఈ మా'నవ సమాజం' పండుటాకులను పలు రకాలుగా వేధిస్తున్నది. వయోవృద్ధులను వేధించడం, హింసించడం, శారీరకంగా, మానసికంగా గాయపరచడం, నిరాదరణకు గురి చేయడం, వృద్ధుల హక్కులను కాలరాయడం, అమ్మనాన్నల్ని అనాథలుగా ఇంట్లోంచి గెంటేయడం, అనాథాశ్రమాల్లో చేర్పించడం, తిట్లు, చివాట్లు పెట్టడం, అకారణంగా అవమానించడం, వారి గౌరవానికి భంగం కలిగించడం, ఆలనా పాలన చూసుకోకపోవడం, వృద్ధులను కుటుంబ సభ్యులుగా పరిగణించకపోవడం, పలు రకాలుగా బాధించడం లాంటి పలు సన్నివేశాలు మన చుట్టూ నిత్యం జరుగుతూనే ఉన్నాయి. అపార అనుభవాల నిధులైన వయోవృద్ధుల పట్ల సమాజ నిర్లక్ష్యం నేర సమానం.హక్కుల హననం కిందకు వస్తుంది. నేడు ప్రపంచంలో జనాభాతోపాటు సగటు ఆయుర్దాయం పెరగడం, వైద్య ఆరోగ్య వసతులు పెరగడంతో వయోవృద్ధుల జనాభా కూడా క్రమంగా పెరుగుతోంది. 2030 నాటికి ప్రపంచ వయోవృద్ధుల జనాభా 1.4 బిలియన్ల వరకు చేరవచ్చని అంచనా వేస్తున్నారు. పరిశోధనా సంస్థల ఆధారంగా ఆరు శాతం వరకు వృద్ధుల వేధింపులు మాత్రమే రిపోర్టు అవుతున్నాయని, అసలు సంఖ్య అనేక రెట్లు అధికంగా ఉండవచ్చునని అభిప్రాయపడుతున్నారు. ఇండియాలో దాదాపు 13.8 కోట్ల మంది వృద్ధులు (6.7 కోట్ల మంది పురుషులు, 7.1 కోట్ల మంది స్త్రీలు) ఉన్నారని అంచనా. ఇండియాలో దాదాపు 50 శాతానికి పైగా వృద్ధులు ఏదో ఒక రకమైన వేధింపులకు, నిర్లక్ష్యాలకు లోనవుతున్నారని హెల్పేజ్ ఇండియా నిర్వహించిన సర్వే నివేదిక పేర్కొంటున్నది. కొడుకుల వేధింపులకు 35శాతం వృద్ధులు, 21 శాతం కోడళ్ల వేధింపులు, రెండు శాతం ఇరుగుపొరుగు లేదా ఇతర కుటుంబ సభ్యులు వేధిస్తున్నట్లు తెలుస్తున్నది. ఇండియాలో 46 శాతం మంది వేధింపులకు గురవుతున్న వృద్ధులకు (సెక్షన్స్ 506, 294) చట్టపరమైన వెసులుబాటు రక్షణ పట్ల సరైన అవగాహన లేదని తెలుస్తున్నది. వేధింపులు, నిరాదరణ వలలో చిక్కిన వృద్ధుల పట్ల సమాజానికి దిశ నిర్దేశం చేయడానికి, వారి అంతరంగ ఆవేదనలు విని అర్థంచేసుకోవడానికి, వయోవృద్ధుల హక్కులను కాపాడే అవసరాలను చర్చించడానికి ప్రతి యేటా 15 జూన్ రోజున విశ్వవ్యాప్తంగా ' ప్రపంచ వృద్ధుల వేధింపుల /దుర్వినియోగ /నిర్లక్ష్య అవగాహన దినం' (వరల్డ్ ఎల్డర్ అబ్యూస్



అవేర్‌నెస్ డే) పాటించడం ఆనవాయితీగా మారింది. ఇంటర్నేషనల్ నెట్‌వర్క్ ఫర్ ది ప్రివెన్షన్ ఆఫ్ ఎల్డర్ అబ్యూస్' అభ్యర్థన మేరకు 2011లో ఐరాస సర్వసభ్య సమావేశం తీసుకున్న తీర్మానం ప్రకారం ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం (డబ్ల్యూహెచ్ఓ సహకారంతో) నిర్వహించడం జరుగుతున్నది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం 2023 నినాదంగా 'క్లోజింగ్ ది సర్కిల్' అడ్రెసింగ్ ది జెండర్ బెస్ట్ వయొలెన్స్ ఇన్ ఓల్డర్ ఏజ్ పాలసీ' లా అండ్ ఎవిడెన్స్ బేస్ట్ రెస్పాన్సెస్ అనే అంశాన్ని తీసుకొని ప్రచారం చేస్తున్నారు. వయోవృద్ధుల పట్ల ఆర్థిక, సామాజిక, సాంస్కృతిక, భావోద్వేగ, శారీరక, మానసిక వేధింపులు అనాదిగా జరుగుతూనే ఉన్నాయి. వృద్ధుల హక్కుల పరిరక్షణకు ప్రభుత్వాలు, స్వచ్ఛంద సంస్థలు, పౌర సమాజం చొరవ చూపి వారి పట్ల జరుగుతున్న నిర్లక్ష్య ధోరణిల పట్ల సంపూర్ణ అవగాహన కల్పించడం, వేధించిన కుటుంబ సభ్యులను, సమాజాన్ని కఠిన చట్టాల అమలుతో కట్టడి చేయడం, నిరంతరం యజ్ఞంగా కొనసాగాలి. వృద్ధులు అనుభవ నిధులని, పిల్లలకు వారి మార్గనిర్దేశనం రేపటి నైతికత కలిగిన సమాజ నిర్మాణానికి గట్టి పునాది అని మరిచిపోరాదు. వృద్ధాప్యం అంటే మరో బాల్యమని, పసివాళ్ల వలె వృద్ధులను కంటికి రెప్పలా కాపాడాలని, వృద్ధుల అభిప్రాయాలకు విలువ ఇవ్వాలని నేటి డిజిటల్ స్మార్ట్ సమాజానికి అవగాహన కల్పించాలి. నాలుగు గోడల మధ్య నలుగుతున్న పండుటాకులను సంతోషంగా ఉంచడానికి మనందరం పూనుకోవాలి. వృద్ధులు సంపాదించిన స్థిరచరాస్తులను ఆస్తులను అనుభవిస్తూ వారి శక్తికి మించిన పలు పనులను అప్పగిస్తూ తల్లిదండ్రులను సైతం అకారణంగా దూషిస్తూ, నిరాదరణకు గురిచేస్తూ, అవమానపరుస్తూ, ఒంటరిగా వదిలేస్తూ, అనాథలుగా మార్చడం సర్వసాధారణం అయింది. ప్రపంచ వృద్ధుల వేధింపుల అవగాహన దినం వేదికగా విద్యాలయాల్లో వృద్ధుల పట్ల అవగాహన కల్పించడం, ఆన్‌లైన్/ఆఫ్‌లైన్ సమావేశాలు నిర్వహించడం, వృద్ధుల హక్కులను కాపాడే సంస్థలను ఆర్థికంగా బలోపేతం చేస్తూ ప్రోత్సహించడం, వృద్ధులను హింసించే వ్యక్తులకు చట్టపరిధిలో శిక్షించడం, మీడియా ద్వారా అవగాహనను కల్పించడం,వృద్ధులకు అవసరమైన చేయూతనివ్వడం, వృద్ధుల సంరక్షణకు సంబంధించిన మౌలిక శిక్షణలు ఏర్పాటు చేయడం లాంటి పలు చర్యలు,కార్యక్రమాలు నిర్వహించాలి. పిల్లల పెంపకంలోని సంస్కారాలే వృద్ధులకు రక్షణగా నిలుస్తాయి. పిల్లల పట్ల అవ్యాజమైన ప్రేమలే వృద్ధాప్యంలో వారికి శాపంగా మారుతున్నాయి. తల్లిదండ్రుల్ని వదిలించుకోవడానికి సంతానం దురాలోచనలు చేస్తున్నది. కడదాకా కళ్లల్లో పెట్టుకొని పోషించాల్సిన కన్న కొడుకులు కాదుపొమ్మనే రోజులు వచ్చాయని వృద్ధ తల్లిదండ్రులు కూడా గమనించాలి. రెక్కలు వచ్చాక ఆస్తి పాస్తులను తీసుకొని ముసలి అమ్మనాన్నల్ని అనాథలుగా చేసి ఎగిరిపోయే సంతాన విష సంస్కృతి పెరగడం సమాజానికి శాపంగా మారుతున్నది. తండ్రిని చూసి ఆడ కూతురు, తల్లిని చూసి సుపుత్రుడు సంస్కార సుగంధాలు నేర్చుకుంటారు. అమ్మలా ఎవరూ ప్రేమించరని, నాన్నల ఎవ్వరూ కాపాడలేరని తెలుసుకొని మన వయోవృద్ధులకు మనమే ఊతకర్రలవుదాం. కడదాకా వారిని పువ్వుల్లో పెట్టి కాపాడుకుందాం. ●

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

విజయవాడ fb.com/vaartha

PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM, SRIKAKULAM

15-6-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 135, పేజీలు : 10+4 వెల : 6.50


**మణిపూర్‌లో ఆగని హింస.. మరో 11 మంది మృతి**

**రాహుల్‌పై కర్ణాటకలో పరువునష్టం కేసు**

9లో




బుధవారం విజయవాడలో ఎపిసెట్ ఫలితాలు విడుదల చేస్తున్న మంత్రి బొత్స సత్యనారాయణ

## ఇంజినీరింగ్‌లో 76.32% అగ్రికల్చర్‌లో 89.65%

### ఎపి సెట్‌లో ఉత్తీర్ణత ఫలితాలు విడుదల చేసిన మంత్రి బొత్స

### ఇంజినీరింగ్‌లో ఉమేష్ వరుణ్, అగ్రికల్చర్ ఫార్మసీల్లో సత్యరాజ జశ్వంత్ మొదటిస్థానం

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి సెట్ ఫలితాలు విడుదలయ్యాయి. 2022-23 సంవత్సరానికి గత నెలలో నిర్వహించిన ఈఎపీఏపీసెట్ ఫలితాలను విజయవాడ విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ అనంతరపురం జెఎన్‌టియూ అధికారులతో కలిసి విడుదల చేసారు. ఇంజినీరింగ్‌లో 76.32 శాతం ఉత్తీర్ణత, అగ్రికల్చరల్‌లో 89.65శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఈ సందర్భంగా మంత్రి వెల్లడించారు. ఇంజినీరింగ్ విభాగంలో ఎన్టీఆర్ జిల్లా నందిగామకు చెందిన చల్లా ఉమేష్ వరుణ్ 158 మార్కులతో మొదటి ర్యాంకు సాధించాడని తెలిపారు. అగ్రికల్చర్, ఫార్మసీ విభాగంలో బూరుపల్లి సత్యనారా ≫7

# ఇక 'జగనన్న సురక్ష'

### ● 23 నుంచి కొత్త కార్యక్రమం ఆరంభం ● జులై నుంచి ఇ-క్రాప్స్ బుకింగ్ ప్రారంభం ● సెప్టెంబర్ నెలాఖరులోగా తుది జాబితాలు ప్రదర్శించాలి: సిఎం జగన్

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** జగనన్నకు చెబుదాంకు వచ్చే వినతుల పరిష్కారంలో నాణ్యత ఉండటం ముఖ్యమని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసారు. జూన్23వ తేది నుంచి జూలై23వ తేది వరకు జగనన్న సురక్షా కార్యక్రమం రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించాలని సిఎం జగన్ స్పష్టం చేసారు. 'జగనన్న చెబుదాం' కార్యక్రమం బుధవారం సిఎం జగన్ తన క్యాంపు కార్యాలయంలో అధికారులతో ఉన్నత స్థాయి సమీక్షను నిర్వహించారు. ఇదే సందర్భంలో వివిధ జిల్లా కలెక్టర్లు, ఎస్పీలతో వర్చువల్‌గాను మాట్లాడారు. జగనన్నకు చెబుదాంతోపాటుగా గడపగడపకు మన ప్రభుత్వం, ఉపాధి హామీ పనులు, హౌసింగ్, వ్యవసాయం-సాగునీరు విడుదల, జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమాలపైన ఆయన సమీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సేవలు అందించడంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పుతున్నాం, ఒక వేళ గ్రీవెన్స్ రిజెక్ట్ చేస్తే, సంబంధిత ఫిర్యాదుదారు ఇంటికి వెళ్లి ,ఎందుకు రిజెక్షన్‌కు గురైందో వారికి వివరించాలన్నారు. పరిశీలించని గ్రెవెన్సెస్ ఏమైనా ఉంటే 24 గంటల్లోగా వాటిని పరిష్కరించాలన్నారు. జగనన్నకు అనుబంధంగా ఈ కార్యక్రమం కొనసాగుతుంది.

ఏదైనాపత్రాలకు సంబంధించి, సర్టిఫికెట్లుకు సంబంధించి అదే విధంగా ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉన్నాయా?, లేవా? అన్నదానిపై జల్లెడపడతారు. డాక్యుమెంటెషన్, సర్టిఫికెట్లు, ప్రభుత్వ పథకాలు, అర్హతలు తదితర వాటికి సంబంధించి మండలాధికారులు క్యాంపులు నిర్వహిస్తారు. సమస్యలు ఉన్నవారిని సచివాలయాల వద్దకు తీసుకునివచ్చి, వారి కావాల్సిన సర్టిఫికెట్లు, డాక్యుమెంట్లు అన్ని కుడా అందిస్తారు. జగనన్న సురక్షలో వివిధ పథకాల కింద అర్హులుగా గుర్తించిన వారికి ఆగస్టు 1న మంజూరు చేస్తారు. ఏడాదిలో 24 కోట్లు పనిదినాలు కల్పించాలి. ఇందులో 60శాతం పని దినాలు, ఆ నెలాఖరులోగా పూర్తి కావాలి. ప్రతి రోజూ ప్రతి జిల్లాలో కనీసం 75వేల పనిదినాలుకల్పించాలి. సచివాలయాలు, ఆర్బీకేలు, విలేజ్‌క్లినిక్స్, డిజిటల్ గ్రంథాలయాలను వెంటనే పూర్తి చేయాలని సీఎం జగన్ అధికార యంత్రాంగాన్ని ఆదేశించారు. రాష్ట్రంలో లక్షల సంఖ్యలో ఇళ్ళు కడుతున్నాం, ఇప్పటి వరకు సుమారు 3.9లక్షల వరకు ఇళ్లు పూర్తయ్యాయన్నారు. మిగతా ఇళ్లు వివిధ దశల్లో ఉన్నాయి. వాటి వేగాన్ని పెంచేలా చూడగలరు. ఈ ఆర్థిక సంవత్సరం ప్రారంభం అయిన తరువాత సుమారు రూ.147 కోట్లు ఇచ్చామని సిఎం జగన్ అన్నారు. సీఆర్డీయే ప్రాంతంలో ఇళ్ల నిర్మాణానికి ఇన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. జూలై 8 నుంచి పనులు ప్రారంభించాలన్నారు. ఖరీఫ్ పనులు ప్రారంభం అయ్యాయి. విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల కొరత రాకుండా చూడండడన్నారు. ఎక్కడైనా కల్తీలు కనిపిస్తే, కలెక్టర్లును, ఎస్పీలను బాధ్యుల్ని చేస్తానన్నారు. జూలై నుంచి ఇ- క్రాప్స్ బుకింగ్స్ ప్రారంభించాలన్నారు. సెప్టెంబరు మొదటి వారానికి పూర్తి చేయాలన్నారు. సెప్టెంబరు నెలాఖరులోగా తుది జాబితాలను గ్రామ సచివాలయాల్లో ప్రదర్శించాలన్నారు. సిసిఆర్సీ కార్డులపై అవగాహన కల్పించి, కౌలు రైతులకు మేలు చేసేలా చర్యలు తీసుకోండి, మొదటి ఫేజ్‌లో 2 వేల గ్రామాల్లో జగనన్న భూహక్కు, భూరక్ష కార్యక్రమం ≫7





## పోలీసు వలలో 'కబాలి' నిర్మాత

### కొకైన్ అమ్ముతూ పట్టుబడిన ఎన్‌కెపి చౌదరి

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** టాలీవుడ్‌కు చెందిన మరో ప్రముఖుడు మాదకద్రవ్యాలు అమ్ముతూ పోలీసులకు దొరికిపోయాడు. ఇంతకు ముందు అనేక మార్లు చిన్నస్థాయి నటులు లేదా ఇతర వర్గాలవారు మాదకద్రవ్యాల కేసులో అరెస్టవగా ఈసారి ఏకంగా సూపర్‌స్టార్ రజనీకాంత్ నటించిన కబాలి సినిమాకు నిర్మాతగా వ్యవహరించిన నిర్మాత సుంకర కృష్ణప్రసాద్ చౌదరి అలియాస్ ఎస్‌కెపి చౌదరి 82.75 గ్రాముల కొకైన్‌తో పట్టుబడ్డాడు. దీంతో పాటు రెండు లక్షల ఐదు వేల రూపాయల నగదు, నాలుగు సెల్‌ఫోన్లు, ఒక ఖరీదైన కారును కూడా పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలను రాజేంద్రనగర్ జోన్ డిసిపి జగదీశ్వర్ రెడ్డి బుధవారం నాడు మీడియాకు వెల్లడించారు. ఖమ్మం ≫7

## గ్రామ స్థాయి నుంచే నాణ్యమైన ఉచిత వైద్యం

### మంత్రి విడదల రజని

### ఎన్టీఆర్ జిల్లాలో 50 పడకల ఆస్పత్రిని ప్రారంభించిన మంత్రి



మైలవరం సామాజిక వైద్యకేంద్రం ప్రారంభోత్సవ సభలో మంత్రి రజని

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రప్రభుత్వం సామాన్యపేద తరగతుల ప్రజానీకానికి నాణ్యమైన ఉచిత వైద్యాన్ని అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేస్తోందని వైద్య ఆరోగ్య మంత్రి విడదల రజని స్పష్టం చేసారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి నేతృత్వంలో గ్రామస్థాయి నుండే వైద్యసేవలను అందుబాటులో ఉంచి ప్రతి పేదవానికి ఆరోగ్య సేవలు అందించడం జరుగుతుందన్నారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ జిల్లా మైలవరం పట్టణంలో రూ.3కోట్లు నాబార్డ్ నిధులతో నిర్మించిన 50 పడకల సామాజిక ఆరోగ్య కేంద్రం నూతన భవనాన్ని మంత్రి విడదల రజని ప్రారంభించారు. ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం అత్యవసర విభాగం, మైనర్ ఓటి డ్రెసింగ్ ఇంజక్షన్ సర్జికల్ వార్డు, ఆర్థోపెడిక్స్ ఓపీ, జనరల్ మెయిల్ ఓపెన్, ఇసిజి అల్ట్రా సౌండ్ ల్యాబ్, సర్జికల్ ఓపి తదితర విభాగాలను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో మంత్రి రజని మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుంచే ఖరీదైన వైద్యం, వైద్యపరీక్షలు ప్రభుత్వాస్పత్రుల్లో ఉచితంగా లభిస్తున్నాయన్నారు. ఇంటి ముంగిటకే వైద్యాన్ని తీసుకుని వచ్చిన విలేజీ క్లినిక్ వ్యవస్థ అద్భుతమన్నారు.

మైలవరం నియోజకవర్గంలో కిడ్నీ వ్యాధులకు సంబంధించి డయాలసిస్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎంఎల్‌ఏ వసంత కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి రాజశేఖరరెడ్డి ఆరోగ్యశ్రీ పెట్టి పేద ప్రజలకు ఉచిత వైద్యాన్ని అందించడం జరిగిందన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ఆరోగ్యశ్రీని సిఎం జగన్ విస్తరించారన్నారు. ఆరోగ్య ఆసరా ద్వారా వివిధ వ్యాధులకు దీర్ఘకాల చికిత్స పొందుతున్న రోగులకు పెన్షన్ అందిస్తున్నారన్నారు. మేము రాజకీయాలు చేయం ప్రతి ఒక్కరి సంక్షేమం అందాలని భావిస్తామన్నారు. వైద్యరంగంలో 17 మెడికల్ కళాశాలను తీసుకుని వస్తున్నామన్నారు. ఈఏడాదినుంచి అయిదు వైద్య కళాశాలలు ఏర్పాటవుతా ≫7



రాళ్లబూదుగూరులో ప్రజలకు అభివాదం చేస్తున్న ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడు

## సైకో ముఖ్యమంత్రిని భూస్థాపితం చేస్తాం

### చిత్రగుప్తునిలా లెక్కలు రాస్తున్నా..: మాజీ సిఎం చంద్రబాబు

**కుప్పం, జూన్ 14 ప్రభాతవార్త :** రాష్ట్రంలో సైకో ముఖ్యమంత్రిని భూస్థాపితం చేస్తామని ప్రజలు కూడా ఇందుకు మద్దతు పలకాలని ప్రతిపక్ష నేత, మాజీ సిఎం చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం కుప్పం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం రాళ్లబూదుగూరులో ప్రజలనుద్దేశించి రోడ్‌షోలో ప్రసంగించారు. సిఎం జగన్ లాంటి అవినీతి పరుడు ప్రపంచంలో ఎక్కడా లేరని విమర్శించారు. ఈవిషయం సాక్షాత్తూ కేంద్ర హోంమంత్రి అమిత్‌షా పేర్కొన్నారని అలాంటి సిఎంపై చర్యలు ఎప్పుడు తీసుకుంటారని ప్రశ్నించారు. ప్రజాధనాన్ని దోచి విదేశాల్లో దాస్తున్నారని ఆరోపించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం అవినీతిలో కూరుకుపోయిందని విమర్శించారు. ఆర్‌బిఐ రద్దు చేసిన 2వేల రూపాయల నోట్లను మద్యం దుకాణాల్లో మార్చుతున్నారని విమర్శలు ≫7



పవన్ కళ్యాణ్‌కు చిత్రపటాన్ని అందిస్తున్న ఎసి రమేష్‌బాబు

## సత్యదేవుని దర్శించి యాత్ర మొదలుపెట్టిన పవన్

### అశేషంగా తరలివచ్చిన జనసైనికులు

### స్వామి చిత్రపటాన్ని అందించిన ఎసి



**అన్నవరం/శంఖవరం, జూన్ 14, ప్రభాతవార్త:** జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ఉభయ గోదావరి జిల్లాల్లో వారాహి యాత్రను పురస్కరించుకుని మంగళవారం రాత్రి అన్నవరం సత్యగిరి కొండపై గల పల్లవి అతిథి గృహంలో బస చేశారు. బుధవారం ఉదయం అతిథి గృహం నుండి వాహనం ద్వారా రత్నగిరిపై గల తూర్పు రాజగోపురం వద్దకు చేరుకుని, అక్కడ నుండి మెట్లలు మార్గం ద్వారా, దేవస్థాన అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజలు అనం ≫7

## 5 రాష్ట్రాలను ఊపేస్తున్న బిపర్జోయ్



తుఫాన్ నేడు కచ్, సౌరాష్ట తీరాన్ని దాటే అవకాశం

150 కి.మీ. వేగంతో పెనుగాలులు

పాక్, యెమెన్, ఒమన్‌కు సైతం తాకిడి

47 వేల మంది సురక్షిత ప్రాంతాలకు తరలింపు

**న్యూఢిల్లీ, జూన్ 14:** బిపర్జోయ్ తుపాను అల్లకల్లోలం సృష్టిస్తోంది. 15వ తేదీనాటికి కచ్, సౌరాష్ట్ర తీరాలను దాటుతుందని గంటకు 150 కిలోమీటర్ల వేగంతో తుపాను గాలులు వీచేప్రమాదం ఉందని లోతట్టు ప్రాంత వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించాని అటు కేంద్ర హోంశాఖ రాష్ట్ర అధికారులకు ఆదేశాలిచ్చింది. ప్రధానిమోడీ, కేంద్ర హోం మంత్రి అమిత్‌షాల ఎప్పటికప్పుడు వీటిని పర్యవేస్తున్నారు. కాగా బిపర్జోయ్ తుఫాను ప్రభావం ఢిల్లీ, పంజాబ్, హర్యానా, వాయవ్య ఉత్తరప్రదేశ్‌లలో తీవ్రంగా ఉంటుందని అధికారులు వెల్లడించారు. తేలికపాటి నుంచి ఒకమోస్తరు వర్షాలతోపాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో కూడిన గాలులు వీస్తాయని స్కైమెట్ వాతావరణ సంస్థ హెచ్చరించింది. క్రమేపీ అరేబియా సముద్రంలో యెమెన్, ఒమన్ దేశాలవైపు దూసుకుపోతుందని స్పష్టంచేసింది. అలాగే పాకిస్థాన్‌తోపాటు భారత్‌లోని పశ్చిమ తీరప్రాంతాన్ని ఈ తుఫాను అతలాకుతలంచేస్తుందని కూడా హెచ్చరించింది. అరేబియా సముద్రంలో ఏర్పడిన బిపర్జోయ్ తుపాన్ పాకిస్తాన్‌ను సైతం అతలాకుతలం చేస్తోంది. 15వ తేదీ సాయంత్రం తుఫాన్ గుజరాత్‌లోని జఖౌ సమీపంలో తీరం దాటనుంది. తీరం దాటే సమయంలో ఈ తుఫాన్ కలిగించే నష్టాన్ని వాతావరణ శాఖ అంచనా వేసింది.

కచ్ సహా పలు ప్రాంతాల్లో రెడ్ అలర్ట్ జారీచేశారు. మాండ్వి లోని స్వామినారాయణ టెంపుల్‌లో దాదాపు 5000 ఫుడ్ ప్యాకెట్లను అవసరమైన సమయంలో ఇచ్చేందుకు సిద్ధం చేశారు. బిపార్జోయ్ తుఫాన్ నేపథ్యంలో చేపలు పట్టేందుకు ఎవరూ సముద్రంలోకి వెళ్లడం లేదు. దీంతో కచ్ తీరంలో పెద్ద ఎత్తున పడవలు నిలిచిపోయాయి. కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్సుక్ మాండవీయ కచ్‌లోని ఆసుపత్రులను తనిఖీ చేశారు. ఆక్సిజన్, వెంటిలెటర్, క్రిటికల్ కేర్ బెడ్స్ తదితర వివరాలపై ఆసుపత్రి వర్గాల నుంచి ఆరా తీశారు. తుఫాన్ అనంతరం సిద్ధంగా ఉండాలని, ఆసుపత్రిలో అన్ని సౌకర్యాలు ఉండాలని ఆదేశించారు. బిపార్జోయ్ తుఫాన్ నేపథ్యంలో గుజరాత్ తీర ప్రాంతాల్లో 4,500 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించినట్లు ఎన్డీఆర్ఆఫ్ ప్రకటించింది. వీరికి ద్వారకలో షెల్టర్ హోమ్స్ సిద్ధంచేశారు. సౌరాష్ట్ర, కచ్ ప్రాంతాల్లోని ఏడు జిల్లాల నుంచి మొత్తం 47,000 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**భార్య, కుమార్తెలను ముక్కలు చేసి కాల్వలో పడేసిన శాడిస్టు**

9లో

## దైవ దర్శనానికి వెళ్లొస్తూ మృత్యు ఒడికి

### ఏలూరు జిల్లాకు చెందిన నలుగురు మృతి



అదుపుతప్పి వాగులోపడిన టెంపో

**బూర్గంపహాడ్ ప్రభాతవార్త:** బూర్గంపహాడ్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వంతెనపై నుంచి టెంపో వాగులో పడిన ప్రమాదంలో నలుగురు మృతి చెందగా, మరో ఇద్దరు చిన్నారులకు తీవ్ర గాయాలయ్యాయి. దైవదర్శనానికి వెళ్లొస్తూ నలుగురు మృత్యువాత పడిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల పరిధిలోని ఆంధ్ర-తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. ఎపిలోని ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండల తిరుమలదేవిపేట గ్రామానికి చెందిన ఆరుగురు పెద్దలు, ఆరుగురు పిల్లలు టెంపో వాహనంలో భద్రాచలం సీతారామచంద్రస్వామి దేవాలయానికి దర్శన నిమిత్తం వచ్చారు. తిరుగు ప్రయాణంలో కిన్నెరసాని వాగు సమీపంలో వాహనం అదుపుతప్పి వంతెన కిందికిదూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన దుర్గారావు (40), శ్రీనివాసరావు (35)ను బూర్గం ≫7



### భక్తులకు దివ్యానుభూతి కలిగించేలా

# ఎస్వీ మ్యూజియం అభివృద్ధి

## తిరుమల క్షేత్రప్రాశస్త్యం, శ్రీవారి ఆభరణాలు ప్రదర్శన

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి విచ్చేసే భక్తులు స్వామివారి దర్శనానంతరం మరోదివ్యానుభూతి కలిగించేలా ఎస్వీమ్యూజియంను అభివృద్ధిచేయాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి అధికారులను ఆదేశించారు. మ్యూజియంలో ఏర్పాటుచేయనున్న తిరుమల క్షేత్రప్రాశస్త్యం, స్వామివారివైభవం, భక్తశిఖామణులు, శ్రీవారి ఆభరణాల గురించి వివరించారు. తిరుమలలో మ్యూజియం అభివృద్ధి పనులపై బుధవారం ఇఒ ధర్మారెడ్డి న్యూఢిల్లీ నేషనల్ మ్యూజియం విశ్రాంత డైరెక్టర్ జనరల్ ఎకెవిఎస్ రెడ్డి, కర్నాటక మ్యూజియం సలహాదారుడు ప్రొఫెసర్ రాఘవేంద్రకులకర్ణి, మ్యూజియం నిపుణులు శరత్‌చంద్ర, హైదరాబాద్ సాలార్జంగ్ మ్యూజియం డైరెక్టర్ డాక్టర్ నాగేంద్రరెడ్డి, ఎస్వీమ్యూజియం ప్రత్యేకాధికారి కృష్ణారెడ్డి,టిసిఎస్ ప్రతినిధులతో కలసి సమీక్షించారు. మ్యూజియంలో గ్రౌండ్‌ఫ్లోర్ కాకుండా మూడు ఫ్లోర్‌లు ఏర్పాటు చేయాలని చెప్పారు. ఒక్కోఫ్లోర్‌లో నాలుగు బ్లాక్‌లు ఉండాలన్నారు. గ్రౌండ్‌ఫ్లోర్‌లో స్వామివారి నేత్ర దర్శనం, బాలాజీగ్యాలరీ, కాయిన్స్‌గ్యాలరీలు ఉండేలా బెంగుళూరుకు చెందిన మ్యాప్ కంపెనీ ప్రతినిధి చరణ్ పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. మొదటిఫ్లోర్‌లో ఆర్కిటెక్చర్‌గ్యాలరీ, పరిపాలకుల చరిత్ర, సంగీత పరికరాలు, భక్తుల సమాచారంకు సంబంధించిన అంశాలు, రెండవ ఫ్లోర్‌లో హిందూ ధర్మం, ఔటర్ గ్యాలరీలుంటాయి. మూడవఫ్లోర్‌లో శ్రీమహావిష్ణువు సమస్త లోకాలనుపాలించే తయారుచేసిన డిజైన్లను ఇఒ ధర్మారెడ్డి పరిశీలించారు. మ్యూజియంలో స్టైయిర్‌కేస్‌లు, వృద్ధులు-వికలాంగులు కూర్చోవడానికి, అగ్నిప్రమాదాలను ఎదుర్కొనే యంత్రాలు, రిసెప్షన్ ఏర్పాట్లు చేయాలన్నారు. 2024 జనవరి నెలనుంచి భక్తులకు మ్యూజియం అందుబాటులోకి తీసుకురావాలన్నారు.

## ఆచార్య యార్లగడ్డకు 'రాజేంద్రస్మృతి అవార్డు'



**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** పద్మవిభూషణ్ ఆచార్య యార్లగడ్డ లక్ష్మీ ప్రసాద (వైఎల్‌పి)కి మరో విశిష్ట జాతీయ పురస్కారం లభించింది. వారణాసి(కాశీ) కేంద్రంగా హిందీ భాషాభివృద్ధికి జాతీయ స్థాయిలో కృషి చేస్తున్న నాంది సేవా ట్రస్టు,నాంది పత్రిక ప్రతి ఏడాది అందించే రాజేంద్రస్మృతి అవార్డును వైఎల్‌పికి ప్రకటించింది. ఈ నెల 26న వారణాసిలో జరిగే ప్రత్యేక వార్షిక సమ్మేళనంలో ఆచార్య యార్లగడ్డ ఈ అవార్డును భాషా కోవిదుల చేతుల మీదుగా అందుకుంటారు.అవార్డుకింద ఆయనకు రూ.లక్ష నగదు, ప్రశాంసా పత్రం, జ్ఞాపిక అందజేస్తారు.

ఈ కార్యక్రమంలో యార్లగడ్డ తెలుగు సాహిత్యంపై కీలక ప్రసంగం చేస్తారని ట్రస్టు నిర్వాహక అధ్యక్షురాలు శశికళా పాండే ఒక ప్రకటనలో తెలిపారు. వైఎల్‌పి బహుభాషా ప్రవీణుడు,ఆయన సుదీర్ఘకాలం హిందీ అధ్యాపకునిగా, ఆచార్యునిగా వ్యవహరించారు. ఆయనరచించిన ద్రౌపదికి సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.దేశ అత్యున్నత పురస్కారాలు ఆయన అందుకున్నారు. ఎపి అధికార భాషా సంఘం అధ్యక్షునిగాను పని చేసారు. రాజ్యసభ సభ్యునిగా వ్యవహరించారు.

## వివక్షకు తావు లేని ఆరోగ్య భారతం సాకారం కావాలి
### మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు

**వెంకటాచలం(నెల్లూరు) జూన్ 14 ప్రభాతవార్త:** పేదరికం వివక్షలకు తావులేని ఆరోగ్య భారతం సాకారం కావాలని భారతదేశ పూర్వ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు ఆకాంక్షించారు. శ్రీ పొట్టి శ్రీరాములునెల్లూరు జిల్లా వెంకటాచలంలోని స్వర్ణభారత్ ట్రస్ట్‌లో కిమ్స్ హాస్పటిల్ సహకారంతో ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబరాన్ని వెంకయ్యనాయడు ప్రారంభించారు. అనంతరం వెంకయ్యనాయడు మాట్లడుతూ జనాభా పెరుగుదల నేపద్యంలో సుఖంగా ఆరోగ్యకరంగా సంతోషకరంగా ప్రజలు జీవించే విదంగా భారతదేశంలో సౌకర్యాలు కల్పన అత్యంత అవసమన్నారు. ప్రభుత్వలతోపాటు వివిద రంగాలకు చెందిన నిపుణులు కూడా దృష్టి కేంద్రీకరించాలని సూచించారు.పెరుగుతున్న జనాబాకు అనుగుణంగా వైద్య సౌకర్యాలు కల్పన సేవాలతో కూడుకున్న గ్రామీణ ప్రాంతాల్లో మెరుగైన వైద్య సేవలు తక్కువగా దరలో అందుబాటులోకి తీసుకోచ్చేందుకు ప్రభుత్వాలు పాటు ప్రేవేట్ వైద్య సంస్థలు సేవ సంస్థలు దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. ప్రపంచ వ్యాప్తంగా మారుతున్న జీవన శైలీ కారణంగా అసంక్రమిత వ్యాధులు పేరుగుతున్నాయన్నారు. ప్రత్యేకించి యువత అప్రమత్తం కావాలని పిలుపునిచ్చారు.నిత్యం వ్యాయామయం యోగ,వంటి వాటికి అధిక సమయాన్ని కేటాయించడం జింక్ పుడ్‌కు దూరంగా ఉండటం పచనం చేసిన సంప్రదాయబద్ధమైన ఆహారాన్ని తీసుకోవడం వంటి జాగ్రత్తలతో జీవశైలీలో మార్పులు అవసరమని సూచించారు.స్వర్ణభారత్ ట్రస్ట్ స్థాపించిన నాటి నుండి నిపుణులైన వైద్యులు సహకారంతో నాణ్యమైన వైద్యాన్ని గ్రామీణ పేదలకు అందుబాటులోకి తీసుకోని వచ్చేందుకు కృషి చేస్తుందన్నారు.

### మొదటిఘాట్‌లో ప్రమాదాల నివారణకు శాస్త్రోక్తంగా

# మహాశాంతిహోమం



**తిరుమల, జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానంతరం తిరుగుప్రయాణమవుతున్న భక్తులు సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకునే లక్ష్యంతోనే మొదటిఘాట్‌లో 7వ మైలు ప్రసన్నాంజయనేయస్వామి విగ్రహం వద్ద మహాశాంతిహోమం శాస్త్రోక్తంగా నిర్వహించారు. తిరుమల మొదటిఘాట్‌లో ఇటీవల ప్రతిరోజూ యాత్రికుల వాహనాలు, ఆర్టీసి బస్సులు ప్రమదాలకు గురవడం, భక్తులు స్వల్పగాయాలకు గురవుతుండటం జరిగిపోతోంది. ఈ ప్రమాదాల నివారణకు తిరుమల తిరుపతి దేవస్థానం వైఖానస ఆగమం ప్రకారం బుధవారం ఉదయం 7వ మైలువద్ద ఉన్న ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం వద్ద దేవదేవుడు శ్రీవేంకటేశ్వరస్వామి,

### వేదోక్తంగా ఆలయ అర్చకులతో నిర్వహణ

శ్రీప్రసన్న ఆంజనేయస్వామి అనుగ్రహం కోరుతూ మహాశాంతి హోమాన్ని ఉదయం జరిపించారు. తొలుత విశ్వక్సేనారాధన, పుణ్యాహవచనం, పంచగవ్యారాధన, రక్షాబంధనం, అగ్నిప్రతిష్ట, విశేషహోమాలతో ఈ హోమం ప్రారంభమై మహాపూర్ణాహుతితో ముగిసింది. హోమం విశిష్టతను వివరించారు. ఈ సందర్భంగా టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి మాట్లాడుతూ ఇటీవల ఘాట్‌రోడ్లపై వరుస ప్రమాదాలు చోటుచేసుకుంటున్న నేపథ్యంలో వాటి నివారణకు వేంకటేశ్వరస్వామి ఆశీస్సులు కోరుతూ విశిష్టమహాశాంతిహోమం నిర్వహించడం జరిగిందన్నారు. ఘాట్‌రోడ్డులో వరుసప్రమాదాల్లో ఆర్టీసి బస్సు బోల్తా, మరి కొన్ని ప్రమాదాలు జరిగాయన్నారు.

శ్రీవేంకటేశ్వరస్వామి ఆశీస్సులతో భక్తులకు ఎటువంటి పెద్దప్రమాదాలు జరగలేదన్నారు. ఈ ఘటనల అనంతరం రోడ్డుప్రమాదాలను నివారించడానికి తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డి, జిల్లా ఎస్పి పరమేశ్వరరెడ్డి, ఆర్టీసి ఆర్ఎం చంగల్‌రెడ్డితో సమావేశం నిర్వహించామని ఇఒ ధర్మారెడ్డి తెలిపారు. ఇదే సమయంలో ఆంజనేయస్వామి అనుగ్రహం కోరుతూ హోమం నిర్వహించామన్నారు.

భవిష్యత్తులో ఘాట్‌రోడ్లలో ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా ఉండేందుకు ప్రసన్న ఆంజనేయస్వామి సన్నిధిలో మహాశాంతి హోమం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆగమసలహాదారుడు మోహనరంగాచార్యులు, తిరుమల ఆలయ ప్రధాన అర్చకుడు వేణుగోపాలదీక్షితులు, ఆలయ డిప్యూటీఇఒ లోకనాథం, రుత్వికులు సీతారామాచార్యులు, సాయిస్వామి, పారుపత్తేదార్ తులసీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## గుంటూరు లాం ఫారంలో మిరప విత్తనాలు అమ్మకానికి సిద్ధం

**గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి:** డాక్టర్ వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఉద్యాన పరిశోధనా స్థానం , లాం గుంటూరునందు ఈనెల 15,16 తేదీల్లో ఎల్.సి.ఎ-657 మరియు, ఎల్.సి.ఎ-643 మిరప రకాలు ఫౌండేషన్ విత్తనాలు అమ్మకానికి సిద్ధంగా పెడుతున్నట్టు ఉద్యాన పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్‌రావు తెలిపారు. ఎల్.సి.ఎ-697 (డాక్టర్ వైఎస్సార్‌హెచ్‌యు-క్రాంతి), రకం కాయలు పొడవుగా, ముదురు ఆకుపచ్చ రంగుతో ఉండి, పండినపుడు ముదురు ఎరుపు రంగుతో, తెల్లటి తొడిమ కలిగి ఆకర్షణీయంగా ఉంటాయన్నారు. ఈ రకం జెమిని వైరస్‌ను (బొబ్బోర) కొంత వరకు తట్టుకుంటుందన్నారు. ఎల్.సి.ఎ-643 రకం పొడవుగా ఎండుకాయలు కడ్డీ బ్యాడిగ వలే ముడగలు కలిగి ప్రశాశవంతమైన ఎరుపురంగుతో ఘాటుగా ఉంటాయన్నారు. ఈ రకం కొంతవరకు జెమిని వైరస్‌ను, బెట్టను తట్టుకుని నల్లతామర ఆశించినా కూడ మంచి దిగుబడిని ఇవ్వగలిగే రకంగా తెలిపారు.. ఈ రకాల విత్తనాలు కొనదల్చిన రైతులు నేరుగా ఉద్యాన పరిశోధనా స్థానం, లాంఫారంలో ఈనెల 15,16 తేదీల్లో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల లోపు విత్తన లభ్యతను బట్టి పొందవచ్చునానరు. ఈసందర భంగా పరిశోధనా స్థానం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కె.గిరిధర్ మాట్లాడుతూ, పైన తెలియజేసిన మిరప విత్తనాలు ఒక్కొక్క రైతుకు కేవలం 100 గ్రాములు మాత్రమే ఇవ్వగలమని తెలిపారు. దీని ధర రూ.120 అనితెలిపారు. ఈ విత్తనాలను నారు పెంచుకుని నాటు వేసుకోవాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.

## నీట్ పరిక్షల్లో సత్తా చాటిన ఎస్సీ గురుకుల విద్యార్థులు



ఎస్సీ గురుకుల విద్యార్థులతో మాట్లాడుతున్న మంత్రి మేరుగు నాగార్జున

### గత యేడాది కంటే మిన్నగా నీట్ ఫలితాలు
### మంత్రి మేరుగు నాగార్జున వెల్లడి

**సచివాలయం, జూన్14, ప్రభాతవార్త:** ఎస్సీ గురుకులాల నుంచి నీటి పరీక్షలకు హాజరైన విద్యార్థులతో గత ఏడాది కంటే అధికరంగా ఈ ఏడాది 28 మంది ఎంబీబీఎస్, 16 మంది డెంటల్ సీట్లను సాధించారని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మేరుగు నాగార్జున వెల్లడించారు. ఎస్సీ గురుకులాల నుంచి మొత్తం 181 మంది విద్యార్థులు నీట్ పరీక్షకు హాజరు కాగా వారిలో 171 మంది ఈ పరీక్షలో అర్హత సాధించారని వివరించారు. చిన్న టేకూరుకు చెందిన 43 మంది విద్యార్థులు హాజరవ్వగా అందరూ అర్హతను సాధించారన్నారు. ఈడ్పుగల్లు నుంచి 113 మందికి 106 మంది అర్హత సాధించారన్నారు. చిన్న టేకూరుకు చెందిన విద్యార్థి బెజవాడ మహేశ్వరరావు 97.76, మందా వివేక్ 95.88, బెలూం నరేష్ 95.16 పర్సంటైల్‌ను సాధించారని తెలిపారు. ఎక్కువ ప్రతిభను కనబరిచారని చెప్పారు. గత ఏడాది కంటే అధికంగా ఎంబీబీఎస్, బీడీఎస్ సీట్లను సాధించడానికి కృషి చేసిన గురుకుల కార్యదర్శి ఆర్ పావనమూర్తి, ఏఎంఒ సంజీవరావు, ఇతర ఉపాధ్యాయులను నాగార్జున అభినందించారు.

## కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సత్సంబంధాలున్నాయి
### మంత్రి బొత్స

**విజయవాడ, జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నడుమ సత్సంబంధాలున్నాయని విద్యాశాఖా మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేసారు.రాజకీయంగా ఆ పార్టీతో తాము ఎన్నడు కలిసి పనిచేయలేదన్నారు.కేంద్ర హోంమంత్రి అమిత్‌షా టిడిపి అభిమానులైన బిజెపి నేతల రాతలను బట్టి మాట్లాడుతున్నారన్నారు. వైకాంగ్రెస్ పార్టీ కేంద్ర కార్యాలయంలో బొత్స సత్యనారాయణ మీడియాతో మాట్లాడుతూ అమిత్‌షా చెప్పేవరకు ఎంపీ జీవీఎల్‌కు రాష్ట్రంలో అవినీతిపై తెలియదా? అన్నారు. ఇంతకాలం ఎందుకు ప్రశ్నించలేదో ఆయన ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. ఎవరో ఇచ్చిన స్క్రిప్టుతో అమిత్‌షా, జీవీఎల్ మాట్లాడారని అర్ధమవుతుందన్నారు. ప్రధాని మోడీతో మా బంధం ఎలా ఉందో, అమిత్ షాతోను అలానే ఉందన్నారు.ఒకరితో ఎక్కువ, మరొకరితో తక్కువ లేవన్నారు. ఈ విషయంలో మంత్రి కొట్టు సత్యనారాయణ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం అన్నారు,అన్ని రాష్ట్రాలతో పాటు 2 వందేభారత్ రైళ్ళు తప్ప భారతీయ జనతాపార్టీ ఏమిచ్చిందన్నారు. 9 ఏళ్ళ తరువాత రెవెన్యూ లోటు నిధులిచ్చి ఉద్ధరించామంటే ఎలా? వడ్డీతో సహా చూస్తే ఇంకా ఎక్కువే రావాలన్నారు. బిజెపి మాకు ఎలాంటి వెన్నుదన్ను ప్రత్యేకంగా లేదన్నారు. ప్రజా మద్దతును తాము నమ్ముకున్నామన్నారు.సీఎం జగన్ నేతృత్వంలోనే తమ పార్టీ వరుసగా రెండోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందన్నారు. ప్రజా సంక్షేమ పథకాలు అమలులో దేశంలోనే రాష్ట్రం ముందంజన ఉందన్నారు.పవన్ యాత్రపై మంత్రి బొత్స వ్యాఖ్యానిస్తూ కాశీయాత్ర మాదిరిగా వారాహియాత్ర అంటే ఎవరికి అర్ధమవుతుందన్నారు.చంద్రబాబు తాను తీసుకుని వచ్చిన ఒక పథకం పేరైనా చేప్పగలడా అన్నారు.



## పాలకుడైన జగన్‌కు స్వామి సంకల్పం కలగాలి
### మంచి ఆలోచనలు సిద్ధించాలని ప్రార్థించా
### మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ

**తిరుమల, జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో గత నాలుగుసంవత్సరాలలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి పాలనలో ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు అమలుచేశారని, రాష్ట్ర పాలకుడైన జగన్‌మోహన్‌రెడ్డిని మరింతగా అనుగ్రహించమని, ఆయన మంచి ఆలోచనలు సిద్ధించాలని ఆశీస్సులు కోరినట్లు రాష్ట్ర సమాచార పౌరసంబంధాలశాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాల కృష్ణ తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుస్థిరమైన జీవనాన్ని సాగించే దిశగా పాలన అందిస్తున్నారని అన్నారు. ఎన్నో మంచికార్యక్రమాలు చేపడుతున్న జగన్‌కు మరింతగా స్వామివారి ఆశీస్సులు కలగాలని, రాష్ట్ర ప్రజలు కష్టాలు తొలగించాలని, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు అమలుచేస్తున్న జగన్‌పై సంపూర్ణఅనుగ్రహం ప్రసాదించమని స్వామివారిని వేడుకున్నానని మంత్రి తెలిపారు. బుధవారం ఉదయం విఐపి బ్రేక్ దర్శనంలో తన అనుచరులతో కలసి మంత్రి వేణుగోపాలకృష్ణ ఆలయంలోనికి చేరుకున్నారు. ఓంనమోవేంకటేశాయ నామంతో స్వామివారిని దర్శించుకున్నానని తెలిపారు. అనంతరం ఆలయ అర్చకులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## హిందూ ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుంది
### ఎస్‌సి కమిషన్ సభ్యుడు ఆనంద్‌ప్రకాశ్

**తిరుమల,జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ధర్మాన్ని రక్షిస్తే అది మనల్ని రక్షిస్తుందని ఎస్‌సి కమిషన్ సభ్యుడు చల్లెం ఆనంద్‌ప్రకాశ్ తెలిపారు. కులవ్యవస్థ నిర్మూలన దిశగా తిరుమల తిరుపతి దేవస్థానం దళిత గోవింద అర్చకుల శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. 43మందికి 15రోజులు శిక్షణనిచ్చి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని దేవాలయాలకు అర్చకులుగా నియమించడం జరుగుతుందని తెలిపారు. టిటిడి ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో దళిత గోవింద అర్చక శిక్షణ కార్యక్రమం నిర్వహించడం సంతోషనీయమన్నారు. బుధవారం ఉదయం తిరుపతి పద్మావతి అతిథిగృహంలో దళితగోవింద శిక్షణకార్యక్ర మంలో ఆనంద్‌ప్రకాశ్ ముఖ్యఅతిథిగా పాల్గొనగా, శిక్షణ కోఆర్డినేటర్ హేమంత్‌కుమార్, శిక్షకులు విశాఖపట్నం, నంద్యాల,అనకాపల్లికి చెందిన వెంకటేశ్వరరావు, అనకాపల్లి రాంబాబు, సూర్య ప్రకాష్, రాధ, మనోరమ, అరుణబాయ్ హాజ రయ్యారు.



## 24మంది దాతలు రక్తదానం

**తిరుమల, జూన్ 14ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచరక్తదాన దినోత్సవం సందర్భంగా తిరుమల అశ్విని ఆస్పత్రిలో బుధవారం ఉదయం ప్రత్యేక రక్తదానశిబిరం నిర్వహించారు. ఏదేని ప్రమాదాల్లో గాయపడిన, అత్యవసర పరిస్థితుల్లో వారికి రక్తం అవసరమైనపుడు అందించేందుకు వీలుగా దాతలు రక్తదానం చేయాలని టిటిడి అశ్వినీ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎస్.కుసుమకుమారి పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది జూన్ 14 ప్రపంచరక్తదాన దినోత్సవాన్ని తిరుమలలోని అశ్వినీ ఆస్పత్రిలో జరుపుకోవడం జరుగుతుందన్నారు.

# 23నుంచి ధర్మరాజుల తిరునాళ్లుకు ముస్తాబు



**శ్రీకాళహస్తి, జూన్ 14 ప్రభాతవార్త:** ఈ నెల 23 నుంచి శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్నాయి. శ్రీకాళహస్తిలో ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి వారికి ప్రత్యేక ఆలయం ఉంది.ఈ ఆలయం సుమారు రెండు ఎకరాల స్థలంలో నిర్మించిఉన్నారు. గతంలో ఈ ఆలయాన్ని జూలుగంటి కుటుంబం నిర్వహించేది. అయితే ప్రస్తుతం దీనిని దేవస్థానం నిర్వహిస్తుంది. ఏటా జూన్, జూలై మాసంలో ధర్మరాజుల స్వామి తిరునాళ్లు నిర్వహించటం ఆనవాయితి. శిధిలావస్థలో ఉన్న ఈ ఆలయాన్ని దేవస్థానం స్వాధీనం చేసుకున్న తరువాత దశల వారిగా అభివృద్ధి పరిచారు. నేడు ఈ ఆలయంవద్ద పలువురు పొంగళ్లు నిర్వహించుకోవటం జరుగుతుంది. ఈ నెల 23 శుక్రవారం ధ్వజారోహణంతో కార్యక్రమాలు ప్రారంభమౌతాయి. ఈ ఉత్సవాలకు సంబంధించి భారత పఠనానికి సంబంధించి నెల ముందు నుంచే దేవస్థానం ప్రచారం నిర్వహించేది. పోస్టర్లుముద్రించి వాడ వాడల్లో అతికించేవారు. అయితే ప్రస్తుతంఆలయ పాలనఅంతా సీక్రేట్‌గా మారింది.

**ఆలయ పాలకమండలి పర్యవేక్షణ:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించిన కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించుటకు ప్రతి కార్యక్రమాలను ఆలయ ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.ఈనేపధ్యంలో భక్తులతో మమేకమయ్యే కార్యక్రమాలు ధర్మరాజుల స్వామి ఉత్సవాలు కాబట్టి మూడు రోజులుగా ఛైర్మెన్ శ్రీనివాసులు ప్రత్యేకంగా పర్యవేక్షిస్తున్నారు.ఏర్పాట్లలో ఎక్కడా ఇబ్బంది లేకుండా వచ్చిన ప్రతిభక్తుడు సుదర్శనం చేసుకోవాలని ఈ మేరకు అధికారులు పర్యవేక్షించాలని సూచిస్తున్నారు.

**ఆలయ ఆవరణలో భారత పఠనం:**

నెల ముందు నుంచి ఇక్కడ భారత పఠనం నిర్వహించటం ఆనవాయితి ఈ నేపథ్యంలో భారత పఠనం ప్రతి రోజూ మధ్యాహ్నం జరుగుతుంది. ఇఒ బాధ్యతలు చేపట్టిన తరువాత ధర్మరాజుల స్వామి ఆలయంలో వస్తున్న రెండవ సంవత్సరం ఉత్సవాలు కాబట్టి ఎలాంటి ఇబ్బంది లేకుండా నిర్వహించుటకు సిబ్బందిని ఆదేశిస్తున్నారు. ఏర్పాట్లును ఇప్పటికే ఆలయ ఇఒ ఇంజనీరింగ్ విభాగంతో కలసి సమీక్షించారు.ప్రతి ఏడాది వేసవి కాలంలో నిర్వహించే ఉత్సవాల్లో ధర్మరాజుల స్వామి బ్రహ్మోత్సవాలు,ఆడికృత్తిక మహోత్సవాలు ఎంతో ముఖ్యమైనవి. చుట్టు పక్కల గ్రామాలకుచెందిన భక్తులు వచ్చే ఉత్సవాలు కాబట్టి ఎంతో ప్రాధాన్యత సంతరించుకుంది. బ్రహ్మోత్సవాల సందర్భంగా రంగస్థల కళాకారులచే భోగాతం కార్యక్రమాలు ఉంటాయి.

చివరి నాలుగురోజులు ఉత్సవాలకు కనీసం రోజుకు 50వేల మంది భక్తులు పాల్గొంటారు. కాబట్టి ఇక్కడ ఏర్పాట్లు కట్టుదిట్టంగా ఉండాలని ఇఒ ఇంజనీరింగ్ విభాగాన్ని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆలయం వద్ద పూజారి దయానందం సూచనలతో ఉత్సవాల్ని ఘనంగా నిర్వహించాలని గ్రామోత్సవం సుమారు 5కిలో మీటర్లు ఉంటుంది కాబట్టి సమయ పాలన ఎంతో అవసరమని ఇఒ ఆదేశించారు. ప్రతి రోజూ ఉదయం రాత్రి ఊరేగింపులను భక్తులు తిలకించే రీతిలో చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కాగా ఆలయానికి వచ్చే భక్తులకు సుదర్శనం ఏర్పాటు చేయాలని సూచించారు. అర్జున తపస్సు,అలుగు కుంభాగ్రాన నిల్పుట, అగ్నిగుండం సందర్భంగా భక్తుల భద్రత దృష్ట్యా అదనపు పోలీసు బందోబస్తును ఏర్పాటు చేయాలని ఆ శాఖను కోరారు. పోలీసులతో పాటు సెక్యూరిటి, ఎస్‌పిఎఫ్ దళాలు జాగ్రత్తగా వ్యవహరించాలని ప్రణాళిక సిద్ధం చేశారు. వేల మంది వచ్చే కార్యక్రమాల్లో వారి భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని ఇఒ తన సిబ్బందిని సూచించారు.ఇప్పటికే ఇక్కడ ఏర్పాట్లులో అధికారులు తలమునకలై ఉన్నారు. పందిళ్లువేయటం, అగ్నిగుండంకుసున్నాలు వేయటం, రంగస్థల కళాకారులకు కోసం ప్రత్యేక వేదిక ముస్తాబు, ప్రసాదాల తయారికి ప్రత్యేక షెడ్డు పొంగళ్లు పెట్టుకోవటానికి ప్రత్యేక స్థలం ఏర్పాటు చేస్తున్నారు.

**కార్యక్రమ వివరాలు:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా నిర్వహిస్తున్న శ్రీ ద్రౌపదీ సమేత ధర్మరాజుల స్వామి ఆలయంలో ఉత్సవాలకు సంబంధించి చిన్న ఆలయాల ఇన్‌చార్జి వెంకటస్వామి వివరించారు. ఈ నెల 23 సాయంత్రం 4 గంటలకు అంకురార్పణ, సాయంత్రం 5గంటలకు ధ్వజారోహణం, పాండవ,కౌరవ జననం, 24 పాండవ విద్యాభ్యాసం, 25న సాయంత్రం 6గంటలకు హిడింబాసుర వధ, 26 మత్స్య యంత్రచ్ఛేధనం, 27 రాత్రి 8గంటలకు ద్రౌపదీ కళ్యాణం, 28 రాజసూయాగం, 29 ద్రౌపదీ వస్త్రాపహరణం, 30 సాయంత్రం 4గంటలకు అర్జున తపస్సు, రాత్రి 12గంటలకు అలుగు కుంభాగ్రన నిలుపుట, జూలై 1న సాయంత్రం 7గంటలకు ఉ త్తర గోగ్రహణం, 2న ఉదయం దుర్యోధన, దుశ్శాసన వధ, అమ్మవారి కురులు ముడివేయుట, 11గంటలకు పూర్ణాహుతి, రాత్రి 7గంటలకు అగ్నిగుండం, 3 వసంతోత్సవం, 4న కుంభం, 5న పార్వేట ఉత్సవం నిర్వహించబడుతుందని తెలిపారు.

## ఆదిపురుష్ టిక్కెట్ రేట్ల పెంపునకు ప్రభుత్వం అనుమతి

**విజయవాడ,జూన్14,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభాస్,కృతీసనన్ నాయక, నాయికలుగా రామాయణం ఇతివృత్తంగా నటించిన ఆదిపురుష్ చిత్రానికి రూ.50ల మేరకు టిక్కెట్లు ధరను పెంచుకునేందుకు ప్రభుత్వం అనుమతినిచ్చింది.ఈ నెల 16న ఆదిపురుష్ పాన్ ఇండియా మూవీగా విడుదలవుతుంది.ఈ చిత్ర నిర్మాణ బడ్జెట్‌ను దృష్టిలో ఉంచుకుని టిక్కెట్లు ధర పెంచుకునేందు చిత్ర నిర్మాణ యూనిట్ ప్రభుత్వాన్ని కోరింది.10 రోజుల పాటు ఈ సినిమా టిక్కెట్లు రూ.50పెంచి అమ్ముకోవడానికి ప్రభుత్వం అనుమతినిచ్చింది.



బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆర్డినెన్స్‌కు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనలో కేజ్రీవాల్, డి. రాజా, కె. నారాయణ తదితరులు

# ఇక 'జగనన్న సురక్ష'

>> పూర్తయిందన్నారు. సచివాలయాల స్థాయిలోనే రిజిస్ట్రేషన్ సహా అన్ని రకాలు సేవలు వీరికి అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి పని కుడా గ్రామ సచివాలయాల స్థాయిలో జరగాలన్నారు. రెండో దశ కింద మరో 2 వేల గ్రామాల్లో సెప్టెంబరు 30 కల్లా భూపత్రాలు అందాలన్నారు. అక్టోబరు15 నుంచి ఇక్కడ రిజిస్ట్రేషన్ కార్యక్రమాలు ప్రారంభం కావాలన్నారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఓ, ఒక విఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. మొత్తం సర్వే పూర్తయిన తరువాత చెత్తా చెదారం తొలిగించి, పిచ్చి మొక్కలు ఏమైనా ఉంటే జంగిల్ క్లియరెన్స్ కింద వాటన్నింటిని తొలిగించి, చివరగా రైతుల సమక్షంలోనే సర్వే రాళ్ళు పాతాలన్నారు. క్షేత్రస్థాయిలో లక్ష్యాలు పెట్టుకుని ఉపాధి హామీ పనులు చేపట్టాలన్నారు. కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లు, పీడీలు, ఎంపీడీఓలు ఇలా ప్రతి అధికారి ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. రాష్ట్రంలో పేదలకు ఇళ్ల నిర్మాణంలో ఎటువంటి అవినీతికి. అవకతవకలకు తావులేకుండా పనులు వేగవంతంగా జరగాలని సిఎం వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. అవినీతి నిరోధకానికి ఎసిబి 14400లు పేరుతో ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకుని వస్తోన్నట్లు తెలిపారు. అధికారులు నిరంతరం ప్రజలకు దగ్గరగా ఉండి, వారి పట్ల మానవీయ దృక్పథంతో వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో పరిపాలనా వికేంద్రీకరణలో భాగంగా జిల్లాలను పునర్ వ్యవస్థీకరణ వలన అనేక ప్రయోజనాలు అందుబాటులోకి వచ్చాయన్నారు. ఖరీఫ్ సీజన్‌లో పంటల సాగు కోసం సర్టిపై చేసిన విత్తనాలు, ఎరువులు, పురుగుల మందులను వైఎస్సార్ ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచేలా వ్యవసాయ శాఖ యాక్షన్ ప్లాన్ రూపొందించింది. తొలిసారి వాణిజ్య పంటలైన పత్తి, మిరప, మొక్కజొన్న, కూరగాయల విత్తనాల (నాన్ సబ్సిడీ)ను కూడా ఆర్బీకెల ద్వారా రైతులకు సరఫరా చేసామన్నారు. ఖరీఫ్‌లో ప్రతి రైతుకు వారి గ్రామాల్లోనే విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులు వంటి వాటిని ఆర్బీకేల్లో అందుబాటులో ఉంచేలా చర్యలు చేపట్టాం. సేంద్రియ సాగును ప్రోత్సహించేలా ఆర్బీకేల ద్వారా రైతులకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేశాం. పంటలు వైపరిత్యాల బారిన పడకుండా సాధ్యమైనంత త్వరగా సీజన్ ప్రారంభించేలా కసరత్తు చేస్తున్నది ప్రభుత్వం సీజన్‌కు ముందుగానే విత్తనాలు, ఎరువులు, పురుగుమందులు వంటి వాటిని అందుబాటులో ఉంచే ఏర్పాటు చేస్తున్నాం. వైద్యం, ఆరోగ్యం. కుటుంబ సంక్షేమ కార్యక్రమాలు అంకిత భావంతో నిర్వహించాలన్నారు. గడప. గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో కేటాయించిన నిధుల వినియోగంపై పూర్తి దృష్టిని కేంద్రీకరించాలన్నారు. ఈ - క్రాపింగ్ జాబితాలు ప్రతి సచివాలయంలో ప్రదర్శించాలన్నారు. సీఆర్డీఏ పరిధిలో పేదలకు ఇళ్ల పట్టాలు వచ్చే నెలల్లో అందించాలన్నారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రూ.10,200కోట్లు ఖర్చు చేసామన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.15,810కోట్లు ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. మాదక ద్రవ్యాల వినియోగం విషయంలో కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేసారు. జిల్లాల పోలీసు కార్యాలయాల్లో ప్రత్యేక డివిజన్లు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రతి కళాశాలలోను ఎస్ఈబీ టోల్ ఫ్రీనెంబరు ప్రదర్శించాలని సిఎం జగన్ అధికారులను ఆదేశించారు. జగనన్న విద్యాకానుక కిట్ల పంపిణీపై కలెక్టర్లు సమీక్ష చేయాలన్నారు, ఎక్కడైనా సరిపడా లేకున్నా, ఇచ్చిన వస్తువుల బాగోలేకున్నా, వెంటనే సమాచారం తెప్పించుకోవాలన్నారు. నాడు, నేడు కింద పనులు పూర్తి చేసుకున్న పాఠశాలల్లోని తరగతి గదుల్లో ఆరోతరగతి, ఆపైబడ్డ క్లాసులకు సంబంధించి తరగతి గదుల్లో జూలై 12 కల్లా, ఐఎఫ్‌పీ ప్యానెల్స్ ఏర్పాటు కావాలన్నారు.

# 'కబాలి' నిర్మాత

>> జిల్లా బోనకల్ మండలానికి చెందిన ఎస్‌కెపి చౌదరి బిటెక్ పూర్తిచేసి కొంతకాలం మహారాష్ట్రలోని ఇండియన్ ఇన్స్‌టిట్యూట్ ఆఫ్ ఏరోనాటికల్ ఇంజినీరింగ్‌లో ఆపరేషన్స్ డైరక్టర్‌గా పనిచేశాడు. 2016లో ఈ ఉద్యోగానికి రాజీనామ చేసి సినీ రంగంలో దిగాడు. తెలుగుతో పాటు తమిళ సినీ రంగంలో పలు సినిమాలకు ఇతను డిస్ట్రిబ్యూటర్‌గా వున్నాడు. రజనీకాంత్ నటించిన కబాలి సినిమాతో పాటు పవన్ కల్యాణ్ నటించిన సర్దార్ గబ్బర్ సింగ్, మహేష్ బాబు, వెంకటేష్ నటించిన సీతమ్మ వాకిట్లో సిరిమల్లె పువ్వు, అర్జున్ సురవరం సహా మరో రెండు సినిమాలకు ఇతను డిస్ట్రిబ్యూటర్‌గా వున్నాడు. ఈ క్రమంలో సినీ రంగంలో ప్రముఖులతో చౌదరికి పరిచయాలు ఏర్పడ్డాయి. అయితే తాను డిస్ట్రిబ్యూటర్‌గా పనిచేసిన సినిమాలు ఆశించిన స్థాయిలో లాభాలు తెచ్చిపెట్టక పోవడంతో ఇతను గోవాకు మకాం మార్చి అక్కడ ఓహెచ్‌ఎం క్లబ్ పేరిట ఓపబ్‌ను స్థాపించి దీనికేంద్రంగా మాదక ద్రవ్యాల సరఫరా ప్రారంభించాడు. ఈ క్రమంలో నైజీరియాకు చెందిన పెటిట్ ఇబుజర్ అలియాస్ గాబ్రియల్ అనే వాంటెడ్ నేరగాడితో పరిచయం ఏర్పడి మాదక ద్రవ్యాల సరఫరాలో రాటుదేలాడు. గోవాలోని తన క్లబ్‌కు టాలీవుడ్‌తో పాటు తమిళ రంగానికి చెందిన ప్రముఖులను రప్పించి వారికి డ్రగ్స్‌ను అందించేవాడు. అయితే గోవాలోని ఇతని పబ్‌లో కూడా ఊహించినంతగా కస్టమర్లు రాకపోవడంతో చౌదరి తన మకాంను గత ఏప్రిల్ నెలలో హైదరాబాద్‌కు మార్చాడు. గోవా నుంచి హైదరాబాద్‌కు వచ్చే సమయంలో చౌదరి గాబ్రియల్ నుంచి వంద ప్యాకెట్ల కొకైన్ ఖరీదు చేశాడు. ఇందులో పదింటిని చౌదరి వాడగా మిగతా 90 ప్యాకెట్లు (వీటిలో 82.75) తన వద్ద వుంచుకుని సినీ రంగంలో ప్రముఖులకు అమ్మేందుకు యత్నించసాగాడు. కాగా చౌదరి గోల్ మాల్ కార్యకలాపాలపై నిఘా వుంచిన మాదాపూర్ ఎస్ఓటి పోలీసులతో పాటు రాజేంద్రనగర్ పోలీసులు బుధవారం ఉదయం రాజేంద్రనగర్ పరిధిలోని కిస్మత్‌పూర్ వద్ద కాపుకాశారు. ఈ సమయంలో చౌదరి బెంజ్ కారు (నంబర్ డిఎల్ 2సిఎటి 503)లో రాగా పోలీసులు అడ్డగించి కారును సోదాచేయగా 90 ప్యాకెట్ల కొకైన్‌తో పాటు నాలుగు సెల్‌ఫోన్లు, రెండు లక్షల ఐదు వేల రూపాయల నగదు లభ్యమయ్యింది. పట్టుబడ్డ సామాగ్రి విలువ 78 లక్షల 50 వేల రూపాయలు వుంటుందని తేలింది. నిందితుడిపై మాదకద్రవ్యాల చట్టం కింద కేసు నమోదు చేసి, రిమాండుకు తరలించారు.

# మృత్యు ఒడికి

>> పహాడ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. నిర్మల అనే మహిళకు గాయాలవడంతో ఆమెను భద్రాచలం ఆసుపత్రిలో చేర్పించారు. మిగిలిన ముగ్గురు పెద్దలు స్వల్ప గాయాలతో బయటపడ్డారు. నలుగురు చిన్నారులకు గాయాలవడంతో వారిని చికిత్స నిమిత్తం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. వీరిలో ప్రదీప్(10), సందీప్(12) చికిత్స పొందుతూ మృతి చెందారు. సంఘటన స్థలానికి ఎస్ఐ చేరుకుని క్షతగాత్రులను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రమాదానికి గల కారణాలను స్థానికులను అడిగి తెలుసుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# పవన్‌కు, ఆయన పార్టీకి సొంత అజెండా లేదు: సజ్జల

**విజయవాడ, జూన్14, ప్రభాతవార్తప్రతినిధి:** పవన్ కల్యాణ్‌కు, ఆయన పార్టీకి సొంత అజెండా లేదని, ఆయన ఎన్ని కబుర్లు చెప్పిన చంద్రబాబు కోసమే పనిచేస్తున్నాడని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. విశాఖలో అమిత్‌షా అనాలోచితంగా రాష్ట్ర ప్రభుత్వంపై విమర్శలు చేసారన్నారు. బిజెపి ముసుగు కప్పుకున్న టీడీపీ అంతర్గత నేతల రాసిచ్చిన స్క్రిప్ట్ ఆయన చదివారన్నారు. దేశంలో ఏపీ అంతర్భాగం కాదన్నట్లుగా అమిత్‌షా మాట్లాడారన్నారు. స్క్రిప్ట్‌లో ఏముందో కుడా తెలుసుకోకుండా అమిత్‌షా మాట్లాడారని స్పష్టమవుతుందన్నారు. బుధవారం బిసి విభాగం సదస్సులో సజ్జల పాల్గొన్నారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ బిసిల సంక్షేమానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఎన్నికలకు ముందే బిసి డిక్లరేషన్ సీఎం జగన్ చేస్తే కువిమర్శలు చేసిన నేతలు ఇప్పుడు అసూయతో కుళ్ళుకుంటున్నారన్నారు. పాలనతో సహా బిసిలకు అత్యంత ప్రాధాన్యతను సీఎం జగన్ ఇచ్చారన్నారు. జనసేన పవన్ కల్యాణ్ ఖచ్చితమైన ఆలోచనలతో రాజకీయాలు చేయడం లేదన్నారు. పవన్ వాయిదా వేసుకుంటూ యాత్రలు చేయడం సరికాదన్నారు. గతరెండుసార్లు పవన్, చంద్రబాబును మేసాం న్నారు. ఇప్పుడు మరో సారి పవన్ చంద్రబాబు కోసమే పనిచేస్తున్నారన్నారు. వెనుకబడిన కులాలకు వైఎస్సార్సీపీ ప్రభుత్వం ఆర్థికంగా చేయూతను అందిస్తోందన్నారు. సామాజిక న్యాయం అమలు కాకపోతే సమాజానికి మంచిది కాదన్నారు. ఎప్పటికైనా తిరుగుబాటు వస్తుందన్నారు. అందరి చేతుల్లో అధికారం ఉండాలనే దిశగానే సీఎం జగన్ అడుగులు వేసారన్నారు. రాబోయే ఐదారేళ్ళలో ఎంతో మార్పు వస్తుందన్నారు. కాలం మారుతుందన్నారు.



ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా బుధవారం న్యూఢిల్లీలో రక్తదానం చేస్తున్న భద్రతా సిబ్బంది

# ఉచిత వైద్యం

>> యన్నారు. ఏ ఆస్పత్రి ఫలానా పోస్టు ఖాళీ అనే మాట రానివ్వడం లేదన్నారు. ఎన్టీఆర్ జిల్లా కలెక్టరు ఎస్. ఢిల్లీరావు మాట్లాడుతూ మైలవరం ఆస్పత్రిని 30 పడకల నుంచి 50 పడకలకు విస్తరించి, ఆధునీక వసతులు వైద్యసేవలు అందుబాటులోకి తీసుకుని వచ్చామన్నారు. అన్ని అత్యాధునీక వైద్య సేవలు, పరీక్షలు ఇక్కడ అందుబాటులో ఉంటాయన్నారు. ఏపీయుపి డైరెక్టరేట్ కమీషనర్ డాక్టర్ వెంకటేశ్వర్, డీఎంహెచ్‌వో డాక్టర్ ఎం. సుహాసిని, ఆరోగ్యశ్రీ జిల్లా కో ఆర్డినేటర్ డాక్టర్ జె, సుమన్, మైలవరం జెడ్పీటీసీ సభ్యులు ఎస్, తిరుపతిరావు, రెడ్డిగూడెం జడ్పీటీసీ సభ్యులు విజయభాస్కరరెడ్డి, ఆసుపత్రి కమిటీ అధ్యక్షులు నాగులూరి అజాద్, మైలవరం సర్పంచ్ మంజు భార్గవి, మైలవరం ఎంపీపీ ఐ. ప్రసన్న రాణి, జి. కొండూరు ఎంపీపీ వేముల కొండలక్ష్మి దుర్గమ్మ, డీసీహెచ్ అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# అగ్రికల్చర్‌లో 89.65%

>> యణ 53 మార్కులతో మొదటి ర్యాంక్ సాధించారు మొత్తం ఫలితాల్లో బాలికలే ఎక్కువ ఉత్తీర్ణత సాధించారు. అయితే మొదటి పది ర్యాంకులను బాలురే సాధించారు. ఫలితాలు విడుదల చేసిన అనంతరం మంత్రిబొత్స మీడియాతో మాట్లాడుతూ ఈ ఏడాది మార్చిలో ఏపీఈఏపీసెట్‌కు నోటిఫికేషన్ ఇచ్చామని, ఈ పరీక్షలకు 3,39,739 మంది హాజరయ్యారని తెలిపారు. ఇందులో ఇంజినీరింగ్‌కు 2.38 లక్షల మంది దరఖాస్తు చేసారన్నారు. అగ్రికల్చర్, ఫార్మసీలకు 1,00,559 మంది దరఖాస్తు చేసుకున్నారని పేర్కొన్నారన్నారు. ఇంజినీరింగ్‌కు మే 17 నుంచి 19 వరకు అదే విధంగా అగ్రికల్చర్‌కు మే 28,29వ తేదిల్లో పరీక్షలు జోన్లుగా విభజించి 136 సెంటర్లలో పరీక్షలు నిర్వహించామన్నారు.

ఇంజినీరింగ్‌కు సంబంధించి 2,24,724 మంది, అగ్రికల్చర్‌లో 90,574 మంది మొత్తంగా 94శాతం మంది పరీక్షలు రాసారని తెలిపారు. ఈఏపీఏపీసెట్‌కు సంబంధించి ఇంజినీరింగ్ విభాగంలో ఉమేశ్ వరుణ్ (నందిగామ) మొదటి స్థానంలో నిలవగా, అభినవ్ చౌదరి(హైదారాబాద్), రెండో స్థానంలో సాయి దుర్గారెడ్డి(పిడుగురాళ్ళ), మూడో ర్యాంకు బాబు సుజన్‌రెడ్డి (తిరుపతి), నాలుగో ర్యాంకు వెంకట యుగేశ్(రాజంపేట) ఐదో స్థానం దక్కించుకున్నారు. అగ్రికల్చర్, ఫార్మసీల్లో సత్యరాజ జశ్వంత్( కాతేరు) మొదటి ర్యాంకు సాధించగా, వరుణ్ చక్రవర్తి (శ్రీకాకుళం) రెండోర్యాంకు, రాజ్‌కుమార (సికింద్రా బాద్) మూడో ర్యాంకు, సాయి అభినవ్(చిత్తూరు) నాలుగో ర్యాంకు, కార్తికేయరెడ్డి(తెనాలి) ఇదో ర్యాంకు వచ్చాయి



# డెక్కన్ క్రానికల్ అధినేత టి. వెంట్రామిరెడ్డి అరెస్టు

**హైదరాబాద్, జూన్ 14, ప్రభాతవార్త:** మనీ లాండరింగ్ కేసులో డెక్కన్ క్రానికల్ అధినేత తిక్కవరపు వెంకట్రామిరెడ్డి సహా పికె మణి అయ్యర్, ఊమెన్ అనే వ్యక్తులను ఈడీ అధికారులు బుధవారం అరెస్టు చేశారు. పలు జాతీయ బ్యాంకుల నుంచి 8800 కోట్ల రూపాయల రుణం తీసుకున్న వెంకట్రామిరెడ్డి వాటిని తిరిగి చెల్లించడంలో విఫలం కావడంతో పాటు ఆ నిధులను దారి మళ్లించినట్లు ఇడి గుర్తించింది. దీనిపై గతంలోనే సిబిఐ కేసు నమోదు చేయగా ఆ కేసు నేపథ్యంలో రంగంలోదిగిన ఇడి అధికారులు బ్యాంకుల నుంచి తీసుకున్న నిధులను మనీ లాండరింగ్‌కు దారి మళ్లించినట్లు గుర్తించారు. ఈ కేసుకు సంబంధించి బుధవారం ఉదయం ఇడి అధికారులు వెంకట్రామిరెడ్డితో పాటు ఆయన సన్నిహితులు పికె మణి అయ్యర్, ఊమెన్‌లను అరెస్టు చేసి రిమాండుకు తరలించారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - SINGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 253481
2nd Prize Rs.7000/- 43517
3rd Prize Rs.3500/-
01944 07514 37046 38189 50967
60975 62237 70051 70359 77769
4th Prize Rs.200/-
0344 1123 2129 2867 3512 3682 4611
5521 7166 9976
5th Prize Rs.100/-
0239 0594 3078 4753 6221 7361 7573
8220 8440 9105
6th Prize Rs.50/-
0019 2075 3610 4902 5746 7682 8975
0334 2084 3634 4965 5770 7687 9038
0503 2096 3712 4969 5808 7783 9081
0631 2265 3787 5082 6033 8085 9175
0820 2427 3790 5241 6060 8100 9264
0881 2689 3850 5255 6082 8103 9532
0940 2705 3860 5280 6195 8143 9561
1043 2905 4133 5307 6309 8167 9764
1318 2934 4176 5381 6430 8202 9821
1358 3044 4313 5421 6528 8234 9907
1406 3119 4437 5440 6710 8267
1537 3238 4538 5452 6752 8457
1537 3310 4615 5462 7400 8496
1728 3374 4665 5509 7416 8673
1900 3515 4724 5518 7667 8789

DAY - KUIL SERIES Dr No:191
1st Prize Rs.100000/- 468534
2nd Prize Rs.7000/- 77593
3rd Prize Rs.3500/-
12333 19895 32160 34990 39196
46559 65292 70516 79053 98065
4th Prize Rs.200/-
1572 1817 4192 5540 6156 6157 6188
6770 8254 8406
5th Prize Rs.100/-
2427 3258 5028 5822 6667 8550 8672
8724 9032 9179
6th Prize Rs.50/-
0016 1826 2970 4461 6298 8117 9403
0068 1841 2994 4534 6313 8128 9415
0268 1861 3079 4801 6565 8382 9517
0278 2004 3278 4893 6631 8508 9550
0448 2050 3539 5017 6870 8573 9731
0602 2082 3645 5156 6902 8628 9816
0752 2100 3714 5418 6920 8780 9907
0764 2263 3757 5479 6972 8978 9910
0769 2295 3937 5766 7000 9052 9963
1003 2487 4100 5819 7005 9103 9982
1110 2594 4103 6013 7100 9137
1491 2612 4155 6043 7333 9217
1691 2754 4198 6081 7456 9305
1720 2756 4223 6097 7584 9353
1731 2851 4356 6154 7725 9386

ROSA DEAR PEARL WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - ROSA SERIES Dr No:191
1st Prize Rs.100000/- 599826
2nd Prize Rs.7000/- 18235
3rd Prize Rs.3500/-
11422 27797 40652 53850 69480
71033 79905 84871 88123 90907
4th Prize Rs.200/-
1164 3143 3400 3403 4263 4551 5545
8398 8721 8819
5th Prize Rs.100/-
0015 0248 0417 0951 1127 1706 2332
3417 8433 8750
6th Prize Rs.50/-
0089 2039 3103 3981 5482 7158 9216
0363 2075 3259 4131 5642 7462 9217
0375 2164 3324 4168 5736 7573 9388
0529 2256 3407 4648 5947 7624 9507
0587 2369 3436 4692 6102 7709 9574
0615 2469 3536 4808 6121 7755 9751
0666 2584 3544 5036 6239 8259 9804
0910 2602 3565 5116 6472 8303 9815
0996 2642 3594 5190 6581 8407 9927
1031 2794 3596 5198 6619 8416 9987
1483 2822 3616 5319 6709 8527
1713 2874 3683 5367 6752 8668
1841 3057 3707 5399 6845 8953
1994 3077 3871 5409 6869 9019
2033 3086 3966 5412 7137 9075

DAY - DEAR SERIES Dr No:191
1st Prize Rs.100000/- 574872
2nd Prize Rs.7000/- 31126
3rd Prize Rs.3500/-
04458 18019 31074 61289 61804
66989 74600 85584 86420 99219
4th Prize Rs.200/-
0862 1775 1779 2919 3043 3431 5782
6544 6777 9226
5th Prize Rs.100/-
0507 2069 3413 4039 4312 5242 5601
6417 8259 9809
6th Prize Rs.50/-
0097 2149 3360 4983 6737 7652 9201
0197 2201 3378 5177 6769 7693 9306
0239 2404 3428 5203 6773 7694 9458
0400 2438 3610 5567 6836 7891 9546
0438 2459 3673 5700 6882 8047 9688
0683 2528 3707 5832 6896 8161 9696
0687 2696 3876 5958 6970 8208 9755
0936 2736 3997 5970 6983 8223 9859
1017 2804 4214 6054 7058 8299 9887
1374 2810 4391 6101 7140 8306 9950
1387 2887 4582 6127 7192 8476
1805 3002 4589 6249 7297 8623
1847 3192 4677 6393 7386 8646
1941 3219 4829 6670 7424 8703
2032 3268 4881 6705 7534 8830

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - THANGAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 828125
2nd Prize Rs.7000/- 19506
3rd Prize Rs.3500/-
40965 57797 64429 64648 81685
81717 82830 83225 87406 88089
4th Prize Rs.200/-
0175 3181 3616 4006 4289 4915 5812
7713 8857 9192
5th Prize Rs.100/-
1815 1840 4766 4818 5372 6371 6433
6771 7975 8698
6th Prize Rs.50/-
0072 1979 3844 4784 5821 7897 9444
0077 2112 4020 4813 5828 8176 9452
0165 2142 4047 4938 6142 8184 9470
0481 2384 4104 4943 6307 8263 9498
0521 2471 4129 4951 6358 8289 9517
0730 2480 4130 4974 6718 8739 9624
0745 2733 4224 5044 6825 8740 9749
0832 2926 4280 5174 7016 8762 9824
0888 3195 4311 5210 7077 8813 9844
0992 3228 4364 5226 7121 8985 9865
1028 3266 4475 5254 7309 9010
1226 3328 4524 5368 7314 9099
1535 3404 4525 5492 7485 9106
1886 3680 4602 5765 7496 9187
1974 3736 4693 5795 7506 9376

DAY - VAIRAM SERIES Dr No:50
1st Prize Rs.50000/- 328797
2nd Prize Rs.7000/- 76193
3rd Prize Rs.3500/-
17540 20870 38139 40788 42512
64946 75628 89542 94621 98821
4th Prize Rs.200/-
0655 3521 3918 4703 7158 7441 7534
9838 9866 9911
5th Prize Rs.100/-
0392 0988 2562 2923 4050 4930 5814
7574 9224 9338
6th Prize Rs.50/-
0058 1444 3128 4992 6561 8026 9375
0186 1456 3515 4998 6596 8105 9395
0243 1525 3647 5002 6664 8126 9493
0281 1595 3723 5267 6725 8201 9503
0466 1760 3749 5334 6761 8345 9543
0506 1887 3847 5420 6820 8458 9679
0592 2312 3922 5426 7052 8514 9740
0800 2355 3934 5466 7080 8877 9809
0883 2501 4003 5473 7104 9071 9848
0890 2630 4102 5476 7180 9075 9984
1212 2666 4608 5679 7269 9181
1227 2741 4611 6113 7279 9185
1251 2894 4685 6234 7307 9217
1394 3061 4696 6302 7439 9242
1411 3102 4875 6356 7912 9322

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - NALLANERAM SERIES Dr No:191
1st Prize Rs.100000/- 353483
2nd Prize Rs.7000/- 96346
3rd Prize Rs.3500/-
06260 29359 39288 48603 56214
60259 77131 90087 90840 91099
4th Prize Rs.200/-
0898 2025 2085 2405 3848 5297 5566
7872 8720 9398
5th Prize Rs.100/-
0213 0738 1167 2099 3201 6306 6556
7917 8631 9783
6th Prize Rs.50/-
0009 1926 3322 5384 6807 8539 9441
0160 1987 3333 5487 7088 8577 9444
0212 2023 3423 5508 7117 8586 9507
0791 2225 3622 5524 7269 8593 9594
0842 2256 3687 5641 7432 8649 9595
0846 2274 3701 5703 7441 8746 9637
0895 2563 3725 5785 7685 8814 9788
0939 2589 3803 5794 8030 8873 9790
0962 2629 4008 6126 8073 8959 9882
1168 2882 4225 6128 8124 8989 9895
1302 2975 4550 6172 8137 9014
1342 3005 4602 6594 8259 9249
1463 3016 4816 6612 8384 9339
1505 3097 5082 6729 8458 9362
1878 3245 5231 6769 8517 9403

DAY - MANI SERIES Dr No:50
1st Prize Rs.50000/- 637959
2nd Prize Rs.7000/- 97757
3rd Prize Rs.3500/-
10557 16021 17179 27678 30805
38328 41157 52840 82290 98090
4th Prize Rs.200/-
6653 7277 8189
5th Prize Rs.100/-
1347 1782 2013 3015 3179 4520 8747
8836 9138 9233
6th Prize Rs.50/-
0229 1394 2771 4195 5885 7173 8976
0241 1423 2877 4433 5966 7189 9053
0281 1574 3079 4571 6059 7252 9073
0431 1576 3107 4603 6085 7269 9117
0476 1619 3167 4631 6298 7458 9151
0587 1632 3324 4662 6402 7510 9198
0599 1918 3330 4799 6415 7564 9343
0673 2006 3333 4871 6430 7792 9548
0705 2017 3384 5237 6431 8046 9763
0729 2105 3443 5423 6441 8047 9818
0969 2173 3716 5557 6537 8073
1224 2278 3763 5631 6576 8587
1233 2412 3787 5641 6727 8597
1255 2636 3851 5671 7051 8712
1259 2767 4016 5751 7122 8859

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - KUMARAN SERIES Dr No:191
1st Prize Rs.50000/- 429425
2nd Prize Rs.7000/- 65397
3rd Prize Rs.3500/-
00040 07290 15381 23554 29754
35637 44912 55705 57763 98135
4th Prize Rs.200/-
2460 2622 2819 4328 5220 6024 6305
6736 8137 8367
5th Prize Rs.100/-
1973 2488 3540 4489 4708 6652 6920
7405 7550 9375
6th Prize Rs.50/-
0033 1819 3208 4781 6072 7906 9217
0134 1840 3279 4840 6095 7972 9235
0329 2285 3401 5050 6117 8200 9310
0410 2289 3622 5064 6241 8277 9312
0572 2314 3663 5201 6450 8301 9381
0713 2535 3714 5326 6725 8397 9673
0837 2561 3738 5396 6741 8473 9683
0842 2568 3883 5481 6802 8494 9794
1113 2700 3934 5515 6821 8550 9865
1147 2897 4298 5565 7088 8959 9984
1149 2931 4355 5581 7223 8961
1234 3050 4406 5655 7307 9000
1384 3082 4495 5915 7694 9048
1576 3128 4681 5943 7802 9186
1639 3155 4770 6007 7869 9210

DAY - VISHNU SERIES Dr No:191
1st Prize Rs.50000/- 984301
2nd Prize Rs.7000/- 75638
3rd Prize Rs.3500/-
02942 08700 12003 13714 17032
18001 41845 64011 89637 98972
4th Prize Rs.200/-
0420 2665 3343 3645 4103 6342 8151
8188 9581 9618
5th Prize Rs.100/-
1403 2440 2859 2912 3255 4549 6558
8244 8797 9419
6th Prize Rs.50/-
0054 1528 2646 4209 6210 7893 8942
0065 1687 2703 4333 6256 7978 8944
0211 1719 2753 4394 6341 8011 9042
0309 1796 2945 4452 6353 8018 9244
0386 1804 3026 4542 6399 8212 9372
0474 1858 3128 4562 6424 8292 9612
0494 1874 3164 4579 6428 8332 9747
0719 1883 3286 4612 6894 8347 9854
0760 1940 3287 4707 6938 8428 9855
0792 2022 3655 4758 6970 8596 9899
0946 2044 3902 4967 7006 8666
1011 2146 3915 5276 7122 8691
1040 2166 3934 5778 7135 8709
1256 2363 3967 5995 7445 8722
1494 2366 4030 6140 7813 8764

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:14/06/23

DAY - SWARNALAXMI SERIES Dr No:191
1st Prize Rs.50000/- 139726
2nd Prize Rs.7000/- 85132
3rd Prize Rs.3500/-
17789 39311 41603 52501 63569
63906 74242 74628 85717 96873
4th Prize Rs.200/-
0126 2832 4341 4484 4765 6868 8973
9515 9741 9809
5th Prize Rs.100/-
1349 2026 2974 2996 4565 6278 6456
7675 7766 9136
6th Prize Rs.50/-
0180 1334 2984 4806 5973 7799 9001
0256 1382 3087 4899 5981 7887 9427
0382 1582 3189 5060 6129 7921 9585
0421 1885 3234 5273 6144 8053 9700
0446 1888 3253 5314 6375 8054 9708
0452 2010 3264 5382 6385 8088 9708
0486 2254 3298 5417 6414 8194 9800
0559 2288 3300 5450 6720 8235 9879
0587 2365 3447 5454 6750 8283 9939
0622 2667 4047 5570 6884 8472
1013 2799 4063 5649 7011 8511
1083 2931 4210 5763 7258 8583
1161 2959 4250 5793 7396 8735
1207 2980 4625 5797 7450 8744

DAY - LION SERIES Dr No:50
1st Prize Rs.50000/- 816850
2nd Prize Rs.7000/- 73441
3rd Prize Rs.3500/-
16282 27215 38368 49414 51159
62388 62967 73986 84544 95285
4th Prize Rs.200/-
0521 1562 1710 2286 3114 5129 5376
5592 8733 8911
5th Prize Rs.100/-
0811 2016 2922 3489 3809 4487 5458
5843 8674 9332
6th Prize Rs.50/-
0016 1705 2982 4853 6288 7693 9232
0207 1803 3123 5034 6343 7815 9407
0310 1882 3229 5072 6362 7855 9453
0315 2141 3603 5082 6375 7889 9461
0801 2157 3688 5234 6493 7955 9713
0974 2217 3721 5252 6511 7977 9718
1004 2539 3777 5488 6559 8036 9777
1028 2622 3795 5538 6814 8543 9808
1041 2631 3839 5657 6985 8656 9885
1055 2663 3966 5706 6999 8737 9908
1246 2732 4335 5746 7216 8868
1247 2792 4495 5790 7336 9106
1289 2809 4660 5818 7339 9131
1467 2832 4648 6067 7518 9153
1653 2864 4766 6173 7565 9158

# భూస్థాపితం చేస్తాం

>> చేశారు. చిత్రగుప్తుడిలా తాను అన్ని లెక్కలు రాస్తున్నానని తప్పుడు పనులు, కేసులు పెట్టే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. చివరకు 14 ఏళ్లపాటు ముఖ్యమంత్రిగా 9ఏళ్లు ప్రతిపక్ష నేతగా పనిచేసిన తనకు కూడా ఇబ్బందులు పెడుతున్నారన్నారు. కుప్పంలో సొంత ఇల్లు కట్టుకునేందుకు పర్మిషన్ ఇవ్వరా? అని ఆగ్రహించారు. రాష్ట్రం సిఎం జగన్‌రెడ్డి తాత జాగీరు కాదని 5 కోట్ల మంది ప్రజలది అని పేర్కొన్నారు. అసలు తాను అనుకుని ఉంటే సిఎం జగన్ తిరిగేవారా అని ప్రశ్నించారు.

**యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తా :**

రాష్ట్రంలో టిడిపి అధికారంలో వస్తే యువతకు 20లక్షల ఉద్యోగాలు ఇస్తామని టిడిపి అధినేత చంద్రబాబు ప్రకటించారు. గతంలో తాను సిఎంగా ఉన్నపుడు ఐటి రంగంలో 9లక్షల ఉద్యోగాలు కల్పించానన్నారు. అధికారంలో వస్తే యువతకు నిరుద్యోగ భృతిగా 3వేలు చెల్లిస్తామన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో వస్తే తప్ప యువతకు ఉద్యోగాలు రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. గతంలో తాను ఇచ్చిన నిరుద్యోగ భృతిని ఎందుకు తీసేశారని ప్రశ్నించారు. గత నెలలో రాజమహేంద్రవరంలో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టోను ప్రకటించామన్నారు. అధికారంలో వస్తే వెనుకబడిన వర్గాలవారి కోసం కమీషన్ ఏర్పాటుచేస్తానన్నారు. సంపద సృష్టించే పార్టీ తెలుగుదేశం పార్టీ అన్నారు. పిల్లలను బాగా చదివించే బాధ్యత తనది అన్నారు. 18-59 ఏళ్లలోపు మహిళలు, యువతులకు ప్రతినెలా 1500లు ఇస్తామని, తల్లికి వందనం పథకంలో భాగంగా ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి 15వేలు అందిస్తామని పేర్కొన్నారు. అమ్మఒడి పేరిట వైఎస్సార్సీ ప్రభుత్వం దగా చేసిందన్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేతలు గోపీనాథ్, గాజుల ఖాదర్ బాషా, నాలుగు మండలాల నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యాత్ర మొదలుపెట్టిన పవన్

>> తరం అనివేటి మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించారు. దేవస్థానం ఏసి రమేష్‌బాబు ఏపిఆర్ఓ లక్ష్మీ నారాయణ స్వామి చిత్రపటాన్ని, ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పవన్ కల్యాణ్ అతిథి గృహంలోకి చేరుకున్నారు. పవన్ కల్యాణ్ రాకతో మంగళవారం రాత్రి నుండి కార్యకర్తలు, అభిమానులు, జన సైనికులు రత్నగిరి కొండపైకి చేరుకున్నారు. ఆయన వెంట నాదెండ్ల మనోహర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ , జిల్లా నాయకులు ఉన్నారు. పవన్ కల్యాణ్‌ను చూసేందుకు ఉత్సాహం చూపుతూ సిఎం పవన్ అంటూ నినాదాలు చేశారు. ఏ వైపు చూసినా జన సైనికుల ప్రవాహంతో రత్నగిరి కిక్కిరిసింది. అడుగు తీసి అడుగేయడానికి ఖాళీ లేని పరిస్థితి నెలకొంది. పవన్ కల్యాణ్ కదలికలను ఫోన్లలో చిత్రీకరించేందుకు అభిమానులు, వీర మహిళలు, జన సైనికులు పోటీ పడ్డారు.

**తొలి పావంచాల నుండి విజయయాత్రకు శ్రీకారం..**

జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ చేపట్టిన వారాహి విజయ యాత్ర అన్నవరం సత్యదేవుని తొలి పావంచాల వద్ద నుండి ప్రారంభించారు. జనసేన యాత్ర నిమిత్తం ప్రత్యేకంగా రూపొందించిన వారాహి వాహనం కొండ దిగువనే నిలిపివేశారు. వాహనం పెద్దదిగా ఉండటంతో రత్నగిరి పైకి తీసుకురావడం కష్టంగా ఉంటుందని భావించి కొండ దిగువన గల ప్రైవేట్ స్కూల్ ఆవరణలో నిలిపివేశారు. సాయంత్రం కొండ దిగువన గల స్వామి తొలి పావంచాల వద్ద వాహనానికి పూజలు నిర్వహించి అనంతరం వారాహి విజయ యాత్రకు శ్రీకారం చుట్టారు. వాహనాన్ని చూసేందుకు వాహనంతో ఫోటోలు తీసుకునేందుకు జన సైనికులు అభిమానులు అత్యంత ఉత్సాహం చూపారు.

**విప్లవ తార చేగువేరా:పవన్**

బానిస సంకెళ్లను తెంచి ఆలోచనలకు భౌగోళిక హద్దులు ఉండవు అని నిరూపించిన విప్లవ యోధుడు చేగువేరా జనసేనకు స్పూర్తి అని జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. బుధవారం సత్యదేవుని దర్శనానంతరం పత్రికా ప్రకటన విడుదల చేశారు. విశ్వ మానవుడిగా నీవు మారితే సమస్త మానవాళి ఆక్రందంలో నీకు వినిపిస్తాయి అంటూ క్యోభా విప్లవ యోధుడు చేగువేరా పేర్కొన్నారని అన్నారు. అర్జెంటీనా దేశంలో పుట్టి క్యూబా దేశంలో బానిసత్వం నీడలో మగ్గిపోతున్న పీడిత ప్రజల పక్షాన గెరిల్లా పోరాటం చేసి తుదికు బోలివియా పోరాటంలో వీరమరణం పొందిన చేగువేరా స్పూర్తి సదా స్పూర్తిదాయకమని, ఆయనలోని యోధుడిని నేను ప్రత్యేకంగా అభిమానిస్తానన్నారు. చేగువేరా జయంతి వేడుక నేడు జనసేన వారాహి విజయ యాత్రను మొదలు పెట్టడం యాదృచ్ఛికంగా ప్రజా పోరాటాల్లో జనసేన పార్టీకి స్పూర్తిదాయకమన్నారు. ఆయన జయంతి సందర్భంగా పార్టీ తరుపున నివాళులర్పించారు.

## వారం - వర్జ్యం

15-6-2023 గురువారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం,
జ్యేష్ఠ మాసం, కృష్ణ పక్షం, కార్తి మృగశిర
ద్వాదశి ఉ.09-03; భరణి మ.03-01
వర్జ్యం రా.03-08 ల 04-45
రా.కా.మ.1-30 ల 3-00 వ
యమగండం ఉ.6-00 ల 7-30 వ
దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ
మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** వాహన యోగం. ప్రయాణం లాభిస్తుంది. వ్యాపారులకు సామాన్యం.

**వృషభం:** ఆకస్మికంగా కోర్టు వ్యవహారాలకు హాజరు కావాల్సి వస్తుంది.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కర్కాటకం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయిగా ఉంటుంది. రుణాలు తీరుస్తారు.

**సింహం:** ఉద్యోగులకు స్థాన చలనం. క్రయ-విక్రయాలు బాగుంటాయి.

**కన్య:** వృత్తి వ్యాపారాల్లో వున్నవారికి బాగుంటుంది. స్త్రీలకు శుభ యోగం.

**తుల:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. మానసిక ప్రశాంతత లభిస్తుంది.

**వృశ్చికం:** ఆర్థికంగా బాగుంటుంది. ప్రారంభించిన పనులు పూర్తి చేస్తారు.

**ధనుస్సు:** ప్రతికూల వాతావరణం ఉంటుంది. ఆర్థిక ఇబ్బందులను అధిగమిస్తారు.

**మకరం:** ఉన్నతాధికారులను సందర్శిస్తారు. క్రయ-విక్రయాలు సామాన్యంగా ఉంటాయి.

**కుంభం:** వ్యాపారులకు సమస్యలుంటాయి. కోర్టు వ్యవహారాలు వాయిదా పడతాయి.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారుల మధ్య మనస్పర్థలకు అవకాశం.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# ఎన్నికల కోసమే చంద్రబాబు కుల సమావేశాలు

## - మంత్రి ఆదిమూలపు సురేష్ మండిపాటు

గుంటూరు, జూన్ 14, ప్రభాతవార్త ప్రతినిధి: కులాల మధ్యచిచ్చుపెట్టటం చంద్రబాబుకు వెన్నతోపెట్టిన విద్య అని మంత్రి ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం తాడేపల్లిలోని వైకాపా కేంద్ర కార్యాలయంలో మంత్రి మీడియాతో మాట్లాడారు. దళితు లను కించపరిచిన చంద్రబాబుకు డప్పు కొట్టటానికి సిగ్గులేదా అని అన్నారు. ఉన్న ట్టుండి తెదేపా నేతలకు , చంద్రబాబుకు కులాల సమావేశాలు ఎందుకు గుర్తుకొచ్చాయని ప్రజలు ఆశ్చర్యపోతున్నారని అన్నారు.. చంద్రబాబుకు తన వ్యక్తిగత ప్రయోజనాలు తప్ప ప్రజల ప్రయోజనాలు ఎన్నడూ పట్టవని విమర్శించారు. ఇప్పటికపుడు ఆయనకు కులాల ప్రస్థావన గుర్తుకువస్తోందంటే ఎన్నికల కోసమే అనేది సుస్పష్టమన్నారు. తెదేపా నేతలు దళితులను అసహ్యించుకుంటే.. మా నేత వైస్ జగన్ దళితులను అక్కున చేర్చుకుని అందలంఎక్కించారన్నారు.. డప్పుకళాకారులకు, చర్మకళాకారులకు పింఛన్ మేమిచ్చామని చెప్పుకుంటున్నారని, మీరు చెప్పే మాటల్లో వాస్తవాలంతో ప్రజలంతా గమనించాలన్నారు.



**సింఎంగా జగన్ వచ్చాకే దళితులకు రాజకీయ సాధికారత:** మాదిగా సామాజిక వర్గానికి పెద్దపీట వేసి, రాజకీయంగా సాధికారిత కల్పించే దిశంగా రాష్ట్రంలో జగన్ ప్రభుత ం అడుగులు వస్తోందని మంత్రి అన్నారు.. దళితుల్లో మూడుప్రధాన ఉపకులాలకు ఆర్థికంగా వెసులుబాటు, సాధికారత కల్పించాలని ఫైనాన్స్ కార్పొరేషన్లు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. జగనన్న ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మాదిగ సామాజిక వర్గానికి సంబంధించి ముగ్గురిని ఎస్సీ కమిషన్ మెంబర్లుగా నియమించటం జరిగిందన్నారు. నాలుగు మునిసిపాలిటీలకు చైర్‌పర్సన్లుగా మాదిగలకు కేటాయించటం జరిగిందని అన్నారు. గుంటూరు జడ్పీ చైర్‌పర్సన్‌గా క్రిస్టినాకు అవకాశం ఇవ్వటం జరిగిందని, డిసిఎమ్మెస్ చైర్‌పర్సన్లుగా మరో ఇద్దరు మాదిగలకు ఇవ్వటం జరిగిందన్నారు. మరో ఇద్దరు జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు, డిప్యూటీమేయర్లు ఇద్దరు, 46మంది జడ్పీటిసిలు, 55 మంది ఎంపిపిలు, 13 మంది మునిసిపల్ వైస్ చైర్మన్లు కూడ మాదిగ సామాజిక వర్గం వారేనని మంత్రి తెలిపారు. తూర్పుగోదావరి జిల్లాలో తొలిసారిగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఎమ్మెల్సీగా ప్రతినిధ్యం ఇచ్చిన ఘనత సిఎం జగన్‌కే దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో తెదేపాకు, చంద్రబాబుకు సరైన విధంగా బుద్ధి చెప్పటానికి దళితులు సిద్ధంగా ఉన్నారన్నారు.

# ఏలూరులో మహిళపై యాసిడ్ దాడి

## - నేరస్తులను వెతికేపనిలో నిమగ్నమైన పోలీసులు

## - స్వీయ పర్యవేక్షణ చేస్తున్న డిఐజి, ఎస్పీలు

**ప్రభాతవార్త-ఏలూరు**: రాష్ట్రంలో రోజు రోజుకూ మహిళలపై దాడులు పెరుగుతూనే వున్నాయి. మహిళల పట్ల జరుగుతున్న వికృత, పైశాచికత్వ దాడులు సభ్య సమాజాన్ని తలదించుకునేలా చేస్తుంది. ఒక ప్రక్క కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల రక్షణకు పెద్దపీట వేస్తూ దిశ వంటి చట్టాలు అమలులోకి తీసుకువచ్చినప్పటికీ దాడులు నిరంతరం కొనసాగుతూనే వుండటం తీవ్ర చర్చనీయాంశమవుతోంది. నిన్న మొన్నటి వరకు మహిళలపై జరిగిన సామూహిక అత్యాచారాలు, హత్యలు జరిగిన సంఘటనలు ఇంకా మరువక ముందే తాజాగా ఏలూరు నగరంలో ఒక మహిళపై యాసిడ్ దాడి జరగడంతో హేలాపురి ఒక్కసారిగా ఉలిక్కిపడింది. గతంలో ఎన్నడూ వినని, ఎవ్వరూ ఊహించని విధంగా జరిగిన ఈ యాసిడ్ దాడి ఇటు ప్రభుత్వంతో పాటు అటు పోలీసు శాఖను సైతం విస్మయానికి గురిచేసింది. హైదరాబాద్ వంటి మెట్రో పాలిటన్ నగరాల్లోనే ఇటువంటి యాసిడ్ దాడులు అరకొరగా కనిపిస్తున్న నేపధ్యంలో ఎన్నడూలేని విధంగా ఏలూరు నగరంలో ప్రప్రధమంగా యాసిడ్ దాడి జరగడం నగర ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేసింది. దీంతో ఈ విషయంపై ప్రభుత్వంతో పాటు ఇటు పోలీసు శాఖ సైతం తీవ్రంగా పరిగణించింది. యాసిడ్ దాడి సంఘటనలో నేరస్తులను పట్టుకునేందుకు పోలీసు శాఖ సవాల్‌గా స్వీకరించింది. అంతేకాకుండా నిందితుల కోసం ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరి ప్రశాంతి స్వీయ పర్యవేక్షణలో ప్రత్యేక పోలీసు బృందాలు గాలింపు చర్యలు చేపట్టాయి. ఈ సంఘటనకు సంబంధించి వివరాలు ఇలా వున్నాయి. ఏలూరు నగరంలోని శ్రీరామ్ నగర్ 9వ రోడ్డులోని బెనీలా చర్చి సమీపంలో నివాసం వుంటున్న ఎడ్ల ప్రాంచీన అనే మహిళ స్థానికంగా ఒక ప్రైవేటు డెంటల్ ఆసుపత్రిలో రిసెప్షనిస్టుగా పని చేస్తుంది. అయితే ఈమెకు గత 6 సంవత్సరాల క్రితం ఆంజనేయులు అనే వ్యక్తితో కులాంతర వివాహం జరిగింది. వీరి దాంపత్య జీవితంలో 4 సంవత్సరాల కుమార్తె జన్మించింది. అయితే గత రెండు సంవత్సరాల క్రితం కుటుంబ తగాదాల నేపథ్యంలో ప్రాంచీన ఏలూరులోని తల్లిదండ్రుల వద్దే వుంటూ జీవిస్తుంది. అయితే ఈ తరుణంలో ఈ నెల 13వ తేదీ రాత్రి ఇరువురు గుర్తు తెలియని వ్యక్తులు ఆమె నివాసానికి సమీపంలో ప్రాంచీన శరీరంపై యాసిడ్ దాడి చేసి ద్విచక్రవాహనంపై పరారయ్యారు. యాసిడ్ దాడిలో తీవ్ర గాయాలపాలైన ప్రాంచీన బిగ్గరగా కేకలు వేస్తూ సమీపంలోని ఇంటికి వెళ్ళి తల్లిదండ్రులకు జరిగిన విషయం చెప్పడంతో వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం హుటాహుటిన ఏలూరు ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే ప్రాంచీన ఛాతిపైభాగం, కుడివైపు ముఖంపైభాగం, భుజాలు, వీపు భాగం యాసిడ్ వల్ల తీవ్రంగా గాయమైంది. దీంతో సమాచారం అందుకున్న ఏలూరు రేంజ్ డిఐజి అశోక్ కుమార్, ఎస్పీ మేరి ప్రశాంతిలు హుటాహుటిన ప్రభుత్వాసుపత్రికి చేరుకుని బాధితురాలిని పరామర్శించి జరిగిన విషయం అడిగి తెలుసుకున్నారు. అంతేకాకుండా యాసిడ్ దాడి జరిగిన సంఘటనా స్థలానికి చేరుకుని ప్రాథమిక దర్యాప్తు చేపట్టారు. బాధితురాలి సెల్‌ఫోన్ ఆధారంగా ఆమెపై ఎవరైనా ఇటువంటి దుశ్చర్యకు పాల్పడి వుంటారా అనే కోణంలో కూడా దర్యాప్తు నిర్వహిస్తున్నారు. ఇప్పటికే భర్త, వారి కుటుంబీకులతో పాటు బాధితురాలి స్నేహితులు, ఇతరత్రా సమాచారాన్ని సాంకేతిక పరిజ్ఞానం ద్వారా జల్లెడ పడుతున్నారు. వీలైనంత త్వరితగతిన నేరస్తులను అదుపులోకి తీసుకునేందుకు పోలీసు శాఖ తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టింది. ఇదిలా వుంటే యాసిడ్ దాడి సంఘటనతో రాష్ట్ర హోం మంత్రి తానేటి వనిత స్పందిస్తూ నేరస్తులు ఎంతటి వారైనప్పటికీ వి డిచిపెట్టే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఏలూరు జిల్లాలో ఇటువంటి దాడి జరగడం బాధాకరమని, బాధితురాలికి మెరుగైన వైద్య చికిత్సల నిమిత్తం మణిపాల్ ఆసుపత్రికి తరలించినట్లు చెప్పారు. బాధితురాలికి కుడివైపు కంటి భాగం, ఛాతి భాగంలో గాయాలు తీవ్రంగా వున్నట్లు వైద్యులు నిర్ధారించడం జరిగిందన్నారు. నేరస్తులను విడిచిపెట్టే ప్రసక్తేలేదని, ఈ విషయంపై ఏలూరు జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతితో మాట్లాడటం జరిగిందన్నారు. ఇదిలా వుంటే అసలు బాధితురాలిపై ఇంతటి కక్షపూరిత ధోరణిలో యాసిడ్ దాడికి పాల్పడిన వ్యక్తులు ఎవరనే దానిపై సర్వత్రా చర్చనీయాంశమైంది. రాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు యాసిడ్ దాడి చేసి పరారవ్వడం పట్ల కూడా అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. మహిళల రక్షణ కోసం జిల్లా ఎస్పీ మేరి ప్రశాంతి ప్రత్యేక చర్యలు చేపడుతున్నప్పటికీ ఇటువంటి సంఘటనలు చోటు చేసుకోవడం దురదృష్టకరమని చెప్పవచ్చు. ఇటీవల కాలంలో జిల్లాలో మహిళలపై జరుగుతున్న దాడులు అధికంగానే వుంటున్నాయి. 13వ తేదీ రాత్రి శ్రీరామ్‌నగర్‌లో ఒక మహిళపై యాసిడ్ దాడి జరగగా వట్లూరు గ్రామంలో మరొక మహిళపై ఇరువురు వ్యక్తులు మద్యం మత్తులో దాడి చేశారు. ఇంకోవైపు ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న గంగాభవాని అనే వివాహితపై ప్రభుత్వాసుపత్రిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కాంట్రాక్టర్‌తో పాటు మరో ఇరువురు అసభ్యకరంగా ప్రవర్తించడంతో ఆమె న్యాయం చేయాలని కోరుతూ 12వ తేదీ ఏలూరులో ధర్నా నిర్వహించారు. ఇప్పటికైనా ప్రభుత్వం మహిళల సంరక్షణ కోసం అమలులోకి తీసుకువచ్చిన చట్టాలను పటిష్టంగా అమలు చేయాల్సిన అవసరం ఎంతైనా వుందని చెప్పవచ్చు.



యాసిడ్ దాడికి గురైన ఎడ్ల ప్రాంచీన

# అవగాహన లేని అసమర్థుడు సిఎం జగన్మోహన్‌రెడ్డి

## వైఎస్సార్సీ ప్రభుత్వంపై లోకేష్ ఘాటు విమర్శలు

**మర్రిపాడు (నెల్లూరు), జూన్ 14 ప్రభాతవార్త:** రాష్ట్రంలోపాలన సాగిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అవగాహన లేని అసమర్థుడని జాతీయ తెలుగుదేశంపార్టీ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌బాబు ఆరోపించారు. మెట్ట ప్రాంత రైతులతో ఆయన శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లాలోని మర్రిపాడు మండలం పడమటి నాయుడు పల్లిలో ముఖా ముః సమావేశం నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో మాట్లా డుతూ వైసిపి ప్రభుత్వంపై ఘాటు విమర్శలు చేశారు. రాష్ట్రంలో ని రైతుల కష్టాలు, చావులు ప్రభు త్వానికి పట్టడం లేదన్నారు. కల్తీ విత్తనాలకు కేరాఫ్ అడ్రస్‌గా వైసిపి ప్రభుత్వం పేరు సంపాదించుకుందన్నారు. టిడిపి హయాంలో రైతులను అన్ని విధాల ఆదుకున్నామన్నారు. పట్టిసీమ వంటి ప్రాజెక్టులను పూర్తిచేశామని ప్రస్తుతం పూర్తిచేశామని డబ్బా కొట్టుకుంటున్న ప్రాజెక్టులన్నీ టిడిపి హయాంలో ప్రారంభించి అరాకొరా పనులు మిగిలి ఉన్నాయన్నారు. జగన్ ప్రభుత్వం అలాంటి ప్రాజెక్టులను తామే పూర్తిచేశామని అంటున్నారని హేళన చేశారు. కాకాణి గోవర్ధన్‌రెడ్డికి వ్యవసాయ శాఖామంత్రిగా ఇచ్చినా ఎలాంటి ప్రయోజనం జరగలేదన్నారు. టిడిపి హయాంలో సమావేశం జరిగిన ప్రతిసారి మేలు చేసే విషయంలో పలువురి పెద్దల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు వెళ్ళేవారమన్నారు. ప్రస్తుత ప్రభుత్వం లో జగన్ చెప్పే మాటలకు మంత్రులు తల ఊపడం తప్ప క్యాబినెట్ మీటింగ్‌లో ఏ చర్చ జరగడం లేదన్నారు. బాబు హయాంలో ఏర్పాటు చేసిన భూసార పరిక్షలు ప్రస్తుతం అదృశ్యమయ్యాయన్నారు. రైతులు లేని రాజ్యంగా పాలన చేస్తున్న ప్రభుత్వం వైసిపిదేనన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ప్రభుత్వం దిగే సమయంలో ప్రతి రైతుకి తలసరిగా 75 వేల రూపాయలు అప్పు ఉండదని ప్రస్తుత ప్రభుత్వంలో ప్రతి రైతుపై తలసరి అప్పు 2.50లక్షలుగా పెరిగిందన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే మెట్టప్రాంత రైతులకు వరప్రసాదమైన సోమశిల హైలెవల్ కెనాల్ ముంపు ప్రాంత రైతులకు తక్షణ నష్టపరిహారం అందించడం, 5సంవత్సరాల లోపు ప్రాజెక్ట్ పనులను పూర్తిచేసి ప్రతి ఎకరాకు నీరు అందిస్తామని రైతులకు హామీ ఇచ్చారు. జగన్ ప్రభుత్వం పని అయి పోయిందని అధికారం లోకి రాబోయేది తెలుగుదేశం ప్రభుత్వ మేనన్నారు. చంద్ర బాబు లక్ష్యం ప్రతి ఎకరాకు నీరు అందించడమేనని, అవగాహన లేని అనుభవం లేని ముఖ్యమంత్రి వలన అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకు పోయే పరిస్థితి వచ్చింద న్నారు. కల్తీ విత్తనాల విక్రయాలను నిరోధించడానికి ఒక పిడి యాక్ట్ తెచ్చి సంవత్సరం జైలు శిక్ష విధించేలా చర్యలు తీసుకుంటామన్నారు. పోలీసులకు ఫోటోలు తీసే బాధ్యతను మాత్రమే ఇచ్చారని, మన రాష్ట్రంలో గంజాయిని పక్కరాష్ట్రంలో పట్టుకుంటుండడం ప్రతినిత్యం గమనిస్తున్నా మన్నారు. ఆటోలను ఆపి మరీ చలానా విధించడంతో వారి బాధలను తమ ముందు చెప్పుకుంటున్నారని, పాలు ఇచ్చే ఆవును వదులుకొని తన్నే దున్నపోతును తెచ్చుకోవడంతో ప్రజలు విసిగిపోయారన్నారు. ముద్దులు పెట్టి మళ్ళీ మాయమాటలు చెప్పి ఓట్లు అడిగేందుకు జగన్ వస్తాడని ఆ ప్రలోభాలకు ఎవరూ లొంగవద్దన్నారు. అకాల వర్షాలతో అపార నష్టం పొందిన రైతులకు ఆర్థిక సాయం అందక ఆత్మహత్య చేసుకుంటున్న సంఘటనలు రాష్ట్రంలో మెండుగా చూస్తున్నా మన్నారు. బాబు హయాంలో అయితే నష్టపోయిన రైతులకు పరిహారం వెంటనే అందించి రైతుల పట్ల అభిమానాన్ని చూపిన ప్రభుత్వం టిడిపి ప్రభుత్వమేనన్నారు. రానున్న రోజుల్లో టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే రైతు సమస్య పరిష్కారానికి నడుం భిగించి పనిచేస్తామని లోకేష్‌బాబు పేర్కొన్నారు. మాజీ మంత్రి , వెంకటగిరి శాసనసభ్యులు ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడ ుతూ వ్యవసాయం పై ఆధారపడి జీవనం సాగిస్తున్న మెట్ట రైతులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి రైతులతో ప్రత్యక్షంగా సమావేశం కావాలనే ఉద్దేశంతో లోకేష్‌బాబుతో ఈసమావేశం నిర్వహించామన్నారు



# ఎఎన్‌యులో ఆర్.నారాయణమూర్తికి సత్కారం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, జూన్14, ప్రభాతవార్త: ప్రముఖ దర్శకుడు, నిర్మాత, నటుడు, ఆర్.నారాయణమూర్తి నిర్మించి నటించిన 'యూనివర్సిటీ' అనే సినిమాపై బుధవారం ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో ఇంటరాక్టివ్ సెషన్ జరిగింది. అధ్యాపకులు, ఉద్యోగులు, విద్యార్థులు, పరిశోధకులతో ఆర్.నారాయణమూర్తి మాట్లాడారు. సినిమాపై విద్యార్థుల అభిప్రాయం తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాలాయూనివర్సిటీల్లో విద్యార్థులు పడుతున్న బాదలను కళ్ళకుకట్టినట్లు చూపించారని పేర్కొన్నారు. చాలా యూనివర్సిటీల్లో ఫీజులు చెల్లిస్తేనే హాల్‌టికెట్లు ఇచ్చి పరీక్షలు రాయిస్తామంటున్నారని, ప్రభుత్వం చెల్లించే ఫీజులను కూడా విద్యార్థుల దగ్గర నుండి వసూలు చేస్తున్నారని సినిమాలో చూపించినట్లు వివరించారు. అనంతరం నారాయణ మూర్తి మాట్లాడుతూ సామాజిక స్పృహ కలిగిన సినిమాలకు ప్రజాదరణ ఎక్కువగా ఉంటుందని తన సినిమాల్లో ఇదే ఎక్కువగా ఉంటుందన్నారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ మాట్లాడుతూ నారాయణమూర్తి సినిమాల్లో ఎక్కువగా సమాజంలో చోటుచేసుకున్న సంఘటనలతో కూడి ఉంటాయన్నారు. అందుకే ఆయన పీపుల్‌స్టార్ అయ్యారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ఆచార్య బి.కరుణ, ప్రిన్సిపాల్స్ ఆచార్యులు స్వరూపరాణి, సిద్దయ్య, శ్రీనివాసరెడ్డి, ప్రమీళారాణి, జాన్సన్, సిడిఇ డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, సిడిసి డీన్ ఆచార్య మధుబాబు, ఐఎస్‌సి డైరెక్టర్ ఆచార్య చెన్నారెడ్డి, బాలురవసతిగృహాల ఛీఫ్ వార్డెన్ నాగరాజు, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్.నారాయణమూర్తిని సన్మానిస్తున్న విసి ప్రొఫెసర్ రాజశేఖర్, అధికారులు




# నీట్-2023 ఫలితాల్లో రికార్డులతో కొనసాగిన నారాయణ విజయపరంపర

## ఆలిండియా 10 లోపు 4,100 లోపు 35 ర్యాంకులు నారాయణవే!

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14:** వైద్య విద్య ప్రవేశాల కోసం నిర్వహించిన నీట్-2023 ఆల్ ఇండియా ఆల్ కేటగిరిలలో నారాయణ విద్యార్థులు విజయదుందుభి మోగించారు. శశాంక్ సిన్హా ఆలిండియా 4వ ర్యాంక్‌తో సంచలన విజయం అందుకున్నారు. వీటితో పాటు పాటు ఆలిండియా అన్ని కేటగిరీల్లో 4,7,8,8,12,12,15,19,19,19,20,24,25,31,35,37,38,47, 51,51,51,52,53,55,56,57,62,68,69,79,80,85,89,93,97, వంటి 100 లోపు 35 ర్యాంకులు,అలాగే 500 లోపు112,1000 లోపు 169 సాధిం పజేసి సరికొత్త రికార్డు నెలకొల్పి ఆలిండియా అగ్రగామిగా నిలిచిందని నారాయణ విద్యాసంస్థ డైరెక్టర్స్ డాక్టర్ పి.సింధూర నారాయణ,పి.శరణి నారాయణ పేర్కొన్నారు. విశిష్టమైన ప్రణాళికతో రూపొందించిన స్టార్ సిఓ బ్యాచ్,ఎన్-40 ప్రోగ్రామ్‌ల ద్వారా మాత్రమే టాప్ ర్యాంకుల సాధన నిరంతరాయంగా కొనసాగుతోందని పేర్కొన్నారు. సీబీఎస్ ఈ సిలబస్ ఆధారంగా చేసుకుని నిర్వహించబడుతున్న నీట్ పరీక్ష కోసం అత్యంత వినూత్న విద్యాప్రణాళిక వలనే ఈ టాప్ ర్యాంకులు సాధించగలిగామని నారాయణ విద్యా సంస్థల డైరెక్టర్స్ తెలిపారు. సీబీఎస్ఈ బయాలజీ సబ్జెక్టులో తెలుగు విద్యార్థులు ఎటువంటి అసౌకర్యానికి లోనుకాకుండా,ఫిజిక్స్,కెమిస్ట్రీలలో సిబీఎస్ఈ వారు తయారు చేసే ప్రశ్నాపత్రాలకు అనుగుణంగా అకడమిక్ ప్రోగ్రామ్‌ను తయారు చేసి కాన్సెప్ట్ బేస్డ్ విద్యా విధానాన్ని పరిగణలోకి తీసుకోవటం వలనే అత్యధిక సంఖ్యలో టాప్ ర్యాంకులు సాధించగలిగామని ఈ సందర్భంగా చెప్పారు. ఈ సందర్భంగా జాతీయ స్థాయిలో మొట్టమొదటిసారిగా మూడు సార్లు ఎఐపీఎంటీ ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించిన ఘనత ఒక్క నారాయణ విద్యా సంస్థదే అని గుర్తు చేశారు. సమగ్ర విశ్లే షణతో బలహీనతలను అధిగమిస్తూ ఆత్మవిశ్వాసంతో ముందుకు దూసుకుపోయేలా ప్రతి విద్యార్థిని తాయరు చేస్తున్నట్లు చెప్పారు.

# నీట్ 2023 ఫలితాల్లో ఆలిండియా టాపర్ శ్రీచైతన్య

## జాతీయ స్థాయితో పాటు ఏపీ,తెలంగాణలో మొదటి స్థానం




**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జూన్14**: దేశ వ్యాప్తంగా 20లక్షలకు పైగా విద్యార్థుల పోటీపడి నీట్-2023 ఫలితాల్లో శ్రీచైతన్య ఆలిండియా టాపర్‌గా నిలిచింది. 720కి 720 మార్కులతో ఓపెన్ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంకు శ్రీచైతన్య విద్యార్థి బోరా వరుణ్ చక్రవర్తి కైవసం చేసుకోగా 715 మార్కులతో ఆలిండియా 9వ ర్యాంకును ఎస్.వరుణ్, 715 మార్కులతో ఆలిండియా 14వ ర్యాంకును శంశాక్‌కుమార్, 715 మార్కులతో ఆలిండియా 15వ ర్యాంక్‌ను కంచని రఘురామరెడ్డి హస్తగతం చేసుకుని శ్రీచైతన్య సత్తా చాటారు. ఆలిండియా ఓపెన్ కేటగిరిలో టాప్ 15లోపు 4, టాప్ 50లోపు 10, టాప్ 100 లోపు 16 ర్యాం కులు, అలాగే వివిధ కేటగిరీల్లోనూ ఆలిండియా 1,1,1,2,3,3,5,7,7,9,10 ర్యాం కులతో టాప్ 10లోపు 11, టాప్ 100 లోపు 79 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్య సాధించింది. 700 మార్కులు ఆపైన 55 మంది శ్రీచైతన్య విద్యార్థులే ఉండటం నీట్‌లో శ్రీచైతన్య అధిపత్యానికి నిదర్శనం. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 1,,9,14,15 ర్యాంకులతోపాటు ఆల్ కేటగిరీల్లో ఆలిండియా 1,1,1,2,3,3, 5,7,9, 10 ర్యాంకులు ఒక్క శ్రీచైతన్యవే. ఓపెన్ కేటగిరీలో ఆలిండియా 1వ ర్యాంకుతో పాటు ఎస్టీ కేటగిరిలో ఆలిండియా 1వ ర్యాంకులు విజయవాడ శ్రీచైతన్య విద్యార్థులవే. ఎస్టీ కేటగిరిలో 3వ ర్యాంక్,ఎస్టీ కేటగిరిలో ఆలిండియా 7వ ర్యాంకులు హైదరాబాద్ నారాయణగూడ శ్రీచైతన్యవే. ఈ సందర్భంగా శ్రీచైతన్య విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్,ఇన్ఫినిటీ లెర్న్ ఫౌండర్ డైరెక్టర్ సుష్మ మాట్లాడుతూ దేశంలో నిష్ణాతులైన టాప్ ఫ్యాకల్టీతో ఆన్‌లైన్,ఆఫ్‌లైన్ విధానాల్లో నాణ్యమైన శిక్షణను అందిస్తూ అనితర సాధ్యమైన ప్రోగ్రాములు, మైక్రోషెడ్యూల్స్,ఇంటర్నల్ ఎగ్జామ్స్,ర్యాంకింగ్ సిస్టమ్స్‌తో ఇంతటి అద్భుతమైన ఫలితాలు సాధ్యమయ్యాయని తెలిపారు. ఘన విజయం సాధించిన విద్యార్థు లను,వారి తల్లిదండ్రులను, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని శ్రీచైతన్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ బిఎస్‌రావు అభినందించారు.

# పట్టాలు తప్పిన గూడ్స్

## అనకాపల్లి రూట్‌లో ప్రయాణించే పలు రైళ్లు రద్దు

**జ్ఞానాపురం , జూన్ 12 ప్రభాతవార్త** ఇప్పుడు గూడ్స్ పట్టాలు తప్పింది. విశాఖ రావాల్సిన గూడ్స్ రైలు అనకాపల్లి తాడి వద్ద పట్టాలు తప్పడంతో ట్రాక్ బాగా దెబ్బతిన్నట్టు రైల్వే అధికారులు తెలిపారు. రైల్వే సిబ్బంది హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరి గూడ్స్ రైలు పునరుద్ధరణ పనులు చకచకా నిర్వహిస్తున్నారు. బుధవారం తెల్లవారుజామున 3.30గంటలకు తాడి వద్ద బొగ్గు లోడ్‌తో ప్రయాణిస్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో విశాఖ నుంచి విజయవాడ వైపు వెళ్ళాల్సిన పలు రైళ్లను వాల్తేరు డివిజన్ అధికారులు రద్దు చేశారు. మరికొన్ని రైళ్ల ఆలస్యంగా నడుస్తున్నట్టు అధికారులు తెలిపారు. జన్మభూమి ఎక్స్‌ప్రెస్ రైలు, విశాఖ-గుంటూరుల మధ్య నడిచే సింహాద్రి ఎక్స్‌ప్రెస్ , రత్నాచల్‌లు జూన్ 15వ తేదీ వరకు రద్దు చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే విశాఖ నుంచి రాజమండ్రి, కాకినాడల మధ్య నడిచే పలు రైళ్లను రైల్వేశాఖ రద్దు చేసింది. విశాఖ-సికింద్రాబాద్‌ల మధ్య నడిచే వందేభారత్ రైలు సుమారు 3 గంటలు ఆలస్యంగా నడుస్తోంది. రీషెడ్యూల్ చేసిన రైళ్ళు రైలు నెంబర్ 20834 సికింద్రాబాద్-విశాఖల మధ్య నడిచే వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14న మధ్యాహ్నం మూడు గంటలకు బయలుదేరాల్సి ఉండగా ఈ రైలు రాత్రి 7 గంటలకు బయలుదేరింది. రైలె నెంబర్ 17243 గుంటూరు-రాయఘడల మధ్య నడిచే రైలు ఈ నెల 13న గుంటూరులో బయలుదేరి విజయనగరం వరకు నడిపారు. అలాగే రాయఘడ - గుంటూరు ఎక్స్‌ప్రెస్ రైలు ఈ నెల 14వ తేదీన విజయనగరం నుంచి ప్రారంభమైంది. విశాఖ-కోర్బాల(18518) ఎక్స్‌ప్రెస్ రైలు రాత్రి 09.05 గంటలకు విశాఖ నుంచి బయలుదేరాల్సి ఉండగా ఈ రైలు రాత్రి 11 గంటలకు బయలుదేరింది.



# చంద్రబాబు ప్రకటించిన ఆరు పథకాలు భవిష్యత్తుకు సోపానాలు

## - గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడు గేట్లు పెట్టలేని సిఎం మూడు రాజధానులు ఎలా కడతాడు

## - మేదరమెట్ల సదస్సులో గొట్టిపాటి

**అద్దంకి, జూన్ 14, ప్రభాతవార్త** నందమూరి తారాక రామారావు జన్మదిన సందర్భంగా మహానాడు వేదికగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన భవిష్యత్తుకు గ్యారంటీ మేనిఫెస్టోలోని ఆరు అంశాలు ఆంధ్ర రాష్ట్ర ప్రజల భవిష్యత్తుకు సోపాలని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ అన్నారు. కొరిశపాడు మండలం మేదరమెట్లలోని ఎస్‌బి కన్వెన్షన్ హాలులో మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సమావేశానికి కొరిశపాడు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జాగర్లమూడి జయకృష్ణ అధ్యక్షతవహించారు. ముందుగా ఎన్‌టిఆర్ చిత్రపటానికి గొట్టిపాటి రవికుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పాలనలో గుండ్లకమ్మ ప్రాజెక్టు మూడు గేట్లు దెబ్బతింటే వాటికి మరమ్మత్తు చేయటమే చేతకాలేదని ఇటువంటి ముఖ్యమంత్రి రాష్ట్రంలో మూడు రాజధానులను ఏలా కడతారని ఏద్దేవ చేశారు. రాష్ట్రంలో ఇసుక, లిక్కర్ మాఫియాల రాజ్యం నడుస్తుందని వీరా ప్రజలకు మేలు చేసేదని ఎమ్మెల్యే ప్రశ్నించారు. యువ నాయకులు నారా లోకేష్ యువగళం యాత్ర ఇప్పటికే 1585 కిలోమీటర్ల పూర్తి అయిందని, ఎన్నో అవరోధాలను అధికమించి యాత్ర దిగ్విజయంగా ముందుకు సాగుతూ విశేష ప్రజాదారణతో పొందుతుందన్నారు. నెల్లూరు జిల్లాలో యువగళం యాత్ర ప్రవేశంచనున్నదని, కడప జిల్లాలో యువగళానికి అపూర్వ ఆదరణ లభించదని అన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే విద్యుత్ చార్జీలు, ఇబ్బడిముబ్బడిగా పెంచి, ప్రజలపై మోయలేని భారాన్ని ఈ ప్రభుత్వం మోపిందన్నారు. ఆర్‌టిసి చార్జీలు పెంచి ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తుందన్నారు. ఇక ప్రభుత్వ ఉద్యోగులను అనేక బాధలకు గురిచేసుందని, ఈ వైసిపి ప్రభుత్వానికి ఉద్యోగులు గుణపాఠం చెబుతారని ఎమ్మెల్యే రవికుమార్ అన్నారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు చేయకుండా గుండ్లకమ్మనదిలో అక్రమంగా ఇసుక త్రవ్వకాలకు తెరలేపి గుండ్లకమ్మ ప్రాజెక్టునుండి రైతులకు సాగునీరు అందించలేని దౌర్భాగ్య స్థితిలో వుందన్నారు. ఈ స్థితిలో కొన్ని వేల ఎకరాలు బీడ్లుగా మారాయని ఎమ్మెల్యే అన్నారు. ఇక ప్రాజెక్టు గేట్లకు మరమ్మత్తులు చేయనందువలన మత్స్యకారులు జీవనోపాధి కొల్పోయారన్నారు. ఇక ప్రజాదారణ కోల్పోయని వైసిపి ప్రభుత్వం టిడిపి సానుభూతిపరుల ఓట్లను తొలగించేందుకు కుట్రలు పన్నుతుందని అయన అన్నారు. ముఖ్యంగా కొరిశపాడు మండలంలో యర్రం చినపోలిరెడ్డి ఎత్తిపోతల పథకం ముంపు గ్రామాల సమస్యలను తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి ప్రాధాన్యతగా పూర్తిచేస్తామన్నారు. ఈ పరిస్థితిలలో ఆంధ్ర రాష్ట్ర ప్రజలను ఆదుకునేందుకు రానున్నఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అధికారాన్ని చేపట్టబోతుందని వారి భవిష్యత్తు గ్యారంటీ కోసం ఆర పథకాలను నారా చంద్రబాబు నాయుడు ప్రకటించారని ఆ పథకాలే ప్రజలకు సోపానాలు కానున్నాయని ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ వివరించారు. వీటిలో మహిళాశక్తి - ఈ పథకం ద్వారా తెలుగింటి ఆడపచులను అన్నిరంగాలలో ముందుండేలా ప్రొత్సహించేందుకు భద్రత, భరోసా, ఆర్థిక, సమాజిక, ఉన్నతికి తెలుగుదేశం పార్టీ ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అమ్మకు వందనం - తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే అమ్మకు వందనం పథకం ద్వారా ప్రతిఇంటిలో ఎంతమంది చదవుకుంటున్న అందరికీ 15వేల చొప్పున తల్లుల ఖాతాలో జమచేస్తారని, 18 సంవత్సరాలనుండి 59 సంవత్సరాలు వయస్సు వున్న వారికి ఇంట్లో ఎంత మంది వున్నా 1500 రూపాయల చొప్పున వారి ఖాతాలలో వేస్తారని అన్నారు. ఏడాదికి మూడు గ్యాస్ సిలిండర్‌లు - దీపం పథకం కింద ప్రతి ఏడాది మూడు గ్యాస్ సిలిండర్‌లను ఉచితంగా ఇవ్వనున్నారు. మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాం - మహిళలకు పూర్తిగా టిక్కెట్ లేకుండా ఉచిత బస్సుసౌకర్యాం కల్పిస్తామని అన్నారు. అన్నదాత పథకం - రైతులకు ఏడాదికి 20వేలు ఖాతాలో జమచేస్తామన్నారు. బిసిల రక్షణ కోసం - ప్రత్యేక చట్టం తెచ్చి ఫార్ములా -4, ప్రకారం పేద వాడిని ధనికుడిగా మార్చడమే చంద్రబాబు నాయుడు అంతిమలక్ష్యమన్నారు. యువతకి ఉపాధి - 3వేల నిరుద్యోగభృతి - యువగళం నిధికింద ప్రతి నిరుద్యోగికి ఉద్యోగం వచ్చేవరకు నెల 3వేలు నిరుద్యోగ భృతి ఇస్తామని, 20లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా ముందుకు వెళతామని చెప్పారు. ఇంటింటికి మంచినీటి పథకం - ప్రతి మనిషికి రోగాల బారిన పడకుండా రాష్ట్ర మొత్తం ఇంటింటికి ఉచిత సురక్షత మంచినీటి కుళాయిల కన్‌క్షన్‌లు ఇస్తామన్నారు. అనంతరం మేనిఫెస్టో ప్రతులను అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ స్థానిక నేతలతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మన్నె రామారావు, నాగినేని రామకృష్ణ, కర్నాటి పూర్ణచంద్రరావు, మేదరమెట్ల శ్రీనివాసరావు, బొల్లేపల్లి సుబ్బారావు, మన్నె దుర్గారావు, చెన్నుపాటి హరిబాబు, కారుసాల గురుబాబు, కారుసాల బాబు, రవ్వారపు బ్రహ్మయ్య, చావా రాజేష్, గండి ఏహేజ్కెల్ తోపాటు మండలంలోని అన్ని గ్రామాల టిడిపి కార్యకర్తలు, అభిమానులు, పార్టీలోని అనుబంధసంఘాల నేతలు పార్టీలో వివిధ హోదాలలో వున్న నేతలు పాల్గొన్నారు.



# అనంత ఆణిముత్యం లేఖన

## - ఎపి ఎంసెట్‌లో 49వ ర్యాంకు

**అనంతపురం, జూన్ 14 ప్రభాతవార్త బ్యూరో** రాష్ట్ర స్థాయిలో అనంతపురం నగరానికి చెందిన లేఖన ర్యాంకు సాధించి పలువురితో శభాష్ అని మన్ననలు అందుకుంటోంది. అనంత ఆణి ముత్యంలా మెరిసింది. అనంతపురం నగరంలోని శ్రీనివాస హోమి యో స్టోర్ యజమాని సదుం జగదీశ్వర్‌రెడ్డి-నవత దంపతుల కుమార్తె లేఖన రాష్ట్ర స్థాయి ఏపి ఎంసెట్ ఫలితాల్లో 49వ ర్యాంకు సాధించి రికార్డు సృష్టించింది. లేఖన 5వ తరగతి వరకు ఉశోధయ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదివింది. ఆ తర్వాత అనంతపురంలో శ్రీచైతన్య, విజయవాడలోని శ్రీ చైతన్య కాలేజీల్లో చదివి మంచి ప్రతిభ సాధించింది. రాష్ట్రస్థాయిలో లేఖనకు ర్యాంకు రావడం పట్ల వారి తల్లిదండ్రులతోపాటు, బంధుమిత్రులు ఆనందానికి గురవుతున్నారు.



# అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడు రుణపడి ఉంటుంది

## పట్టణాభివృద్ధిశాఖ మంత్రి ఆదిమూలపు సురేష్

**య ర్రగొండపాలెం, జూన్ 14, ప్రభాతవార్త** రాష్ట్రప్రజలకు సంక్షేమ ప్రభుత్వం అందివ్వాలని ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి ప్రధాన ధ్యేయంగా పెట్టుకున్నారని,ఆ దిశగా అడుగులు వేస్తున్నారని రాష్ట్రపురపాలక,పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అన్నారు. బుధవారం యర్రగొండపాలెం మండలంలోని వీరభద్రపురం పంచాయతీలో జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో మహిళలు మంత్రి సురేష్‌కు హారతులు పట్టి ఘనంగా స్వాగతం పలికారు. ప్రతి గడపకు వెళ్ళి 4సంవత్సరాలుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి వ్యక్తిగతంగా తమ కుటుంబానికి చేకూరిన లబ్ధిగురించి ఆయన వివరించారు.

## రాహుల్‌పై కర్ణాటకలో
# పరువునష్టం కేసు



### సహనిందితులుగా సిఎం సిద్ధరామయ్య, డిప్యూటీ శివకుమార్

**బెంగళూరు, జూన్ 14:** కాంగ్రెస్ నాయకులు ఎఐసిసి మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ క్రిమినల్ పరువునష్టం కేసులో రెండేళ్ల జైలుశిక్ష విధించిన తీర్పుతో ఆయన లోక్‌సభ సభ్యత్వం కోల్పోవడంతోపాటు అత్యవసరంగా ఆయన ఉంటున్న భవనాన్ని సైతం ఖాళీచేయాల్సి వచ్చింది. ఈ తతంగం కొనసాగుతుండగానే మరో పరువునష్టం కేసు కర్ణాటకలో ఆయనపై దాఖలయింది. సహనిందితులుగా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య, ఆయన డిప్యూటి డికె శివకుమార్‌లు కూడా ఉన్నారు. వీరందరికీ చీఫ్‌మెట్రోపాలిటన్ మేజిస్ట్రేట్ సమన్లు జారీచేసారు. బిజెపి రాష్ట్ర కార్యదర్శి కేశవప్రసాద్ గతనెల 9వ తేదీ ఈ పిటిషన్ దాఖలుచేసారు. 40శాతం అవినీతి అంటూ తమ ప్రభుత్వంపైనా, పార్టీపైనా ఆరోపనలుచేసి పరువు నష్టం కలిగించారని ఆరోపించారు. అంతేకాకుండా కాంగ్రెస్ పార్టీ దినపత్రికల్లో గతనెల 5వ తేదీ ప్రకటనలు ఇస్తూ బిజెపి ప్రభుత్వం 40శాతం అవినీతిలో కూరుకుపోయిందని, గడచిన నాలుగేళ్లలో 1.5 లక్షలకోట్లను దోపిడీచేసిందని ప్రకటించిందనిబిజెపి నేత ఆరోపించారు. దీనిపై ఈముగ్గురునేతల స్పందనను కోరుతూ చీఫ్ మెట్రోపాలిటన్‌మేజిస్ట్రేట్ సమన్లుజారీచేసి విచారణను వాయిదావేసారు.

# మైనింగ్ కింగ్ గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తుల జప్తు

**బెంగళూరు, జూన్14:** మైనింగ్ కింగ్, కర్ణాటక మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే, కళ్యాణ రాజ్యప్రగతి పక్ష పార్టీ అధినేత గాలి జనార్ధర్‌రెడ్డికి షాక్ తగిలింది. ఆయన, ఆయన భార్యపై ఉన్న ఆస్తులు జప్తు చేయాలని సిబిఐ ప్రత్యేక కోర్టు ఆదేశాలు జారీ చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డిపై నమోదైన మైనింగ్ అక్రమాలు కేసుల విచారణలో భాగంగా కోర్టు ఈ ఉత్తర్వులు ఇచ్చింది. గాలి జనార్ధన్ రెడ్డి, ఆయన భార్య అరుణ పేరు మీద ఉన్న 124 ఆస్తుల్లో వందకు పైగా ఆస్తులను జప్తు చేసుకోవాలని ఆదేశించింది. గాలి జనార్ధన్‌రెడ్డి, ఆయన కుటుంబ సభ్యులు, సన్నిహితుపై నమోదైన క్రిమినల్ కేసుల విచారణ పూర్తయ్యే వరకు ఈ ఆస్తులు జప్తులోనే ఉంటాయని సిబిఐ స్పెషల్ కోర్టు స్పష్టం చేసింది. గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తులు, జప్తు చేసేందుకు ఎందుకు అనుమతులు ఇవ్వడం లేదని గతంలో కర్ణాటక ప్రభుత్వాన్ని అప్పట్లో సిబిఐ ప్రత్యేక కోర్టు ప్రశ్నించింది. అయితే దానిపై తాజాగా కర్ణాటక ప్రభుత్వం ప్రమాణ పత్రం దాఖలు చేసింది. గాలి ఆస్తుల జప్తుపై సమర్పించిన ప్రమాణ పత్రంలో కర్ణాటక ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో గాలి జనార్ధన్‌రెడ్డి ఆస్తులు జప్తు చేయాలని కోర్టు ఆదేశాలు జారీ చేసింది.



గాలి జనార్ధన్‌రెడ్డి కర్ణాటకతో పాటు తెలంగాణలోనూ ఇళ్లు, ఇంటి స్థలాలు, ప్లాట్లతో పాటు వివిధ ఆస్తులను కొనుగోలు చేసినట్లు సిబిఐ బృందం గుర్తించింది. అక్రమ గనుల తవ్వకాలలోతోనే గాలి ఈ ఆస్తులను కొనుగోలు చేసినట్లు సిబిఐ అధికారులు కోర్టుకు విన్నవించారు. గత ఎన్నికల వేళ జనార్ధన్‌రెడ్డి తన ఆస్తుల వివరాలను ఎన్నికల సంఘానికి సమర్పించారు. ఆ సందర్భంలో మాట్లాడిన గాలి జనార్ధన్‌రెడ్డి తన ఆస్తులను సీజ్ చేసినా భయపడనని తేల్చి చెప్పారు. తాను జైలులో ఉన్న సమయంలో తనకు చెందిన 1200 కోట్ల విలువైన ఆస్తులను సీజ్ చేశారని, కోర్టు ద్వారా న్యాయపోరాటం చేసి వాటిని వెనక్కి తెచ్చుకున్నట్లు వెల్లడించారు.

ఇటీవల జరిగిన కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో గాలి జనార్ధన్‌రెడ్డి ఎమ్మెల్యేగా గెలుపొందారు. అక్రమ మైనింగ్ కేసులో జైలుకు వెళ్లి వచ్చిన గాలి కర్ణాటక ఎన్నికలకు ముందు కళ్యాణరాజ్యప్రగతి పక్ష పార్టీని స్థాపించారు.

ఈ పార్టీ తరఫున తాజా ఎన్నికల్లో విజయం సాధించారు. అయితే ఈఎన్నికల్లోఆయన భార్య అరుణ మాత్రం పరాజయం పాలయ్యారు.

# ఛత్తీస్‌గఢ్‌లో వేసవి సెలవులు పొడిగింపు
## 26వరకూ మూసివేయాలని విద్యాశాఖ ఆదేశం



**నయారాయ్‌పూర్, జూన్ 14:** వేసవి ఉష్ణోగ్రతలు మరింతగాపెరుగుతూ వడగాడ్పులు విజృంభిస్తున్న కారణంగా ఛత్తీస్‌ఘర్‌ప్రభుత్వం వేసవి సెలవులను పొడిగించింది. ప్రస్తుతం ఉన్న సెలవులను ఈనెల 26వ తేదీవరకూ పొడిగించినట్లుప్రకటించింది. వాస్తవానికి ఈనెల 16వ తేదీనుంచి బడులు ప్రారంభం కావాల్సి ఉంది. వేసవి వడగాడ్పుల కారణంగానే ఈనెల 26వ తేదీవరకూ పొడిగిస్తున్నట్లు అధికారులు ప్రకటించారు. తదుపరి సమాచారం కోసం విద్యార్థుల తల్లితండ్రులు తమతమ ప్రాంతాల్లోని విద్యాసంస్థల్లో సంప్రదించాలని కోరారు. ముఖ్యమంత్రి భూపేష్‌భాగెల్ ఉత్తర్వులమేరకు ఈ సెలవులను పొడిగించినట్లు తెలిపారు. భారీ స్థాయిలో అత్యంత వేడిమి వాతావరణం కొనసాగుతోందని, ఉష్ణోగ్రతలు కూడా గణనీయంగాపెరుగుతుండటంతో విద్యార్థులకు వడదెబ్బసోకే ప్రమాదం ఉన్నందున ఈ నిర్ణయం తీసుకున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు. రాయ్‌పూర్‌లోని వాతావరణశాఖ వచ్చే నాలుగురోజుల్లో ఉష్ణోగ్రతలు మరింతగాపెరిగే అవకాశం ఉందని ప్రకటించింది. ఛత్తీస్‌ఘర్‌తోపాటే జార్ఖండ్ రాష్ట్రంలో కూడా పాఠశాలలను ఉష్ణోగ్రతల కారణంగానే మూసివేస్తున్నారు.

## ప్రపంచ దేశాల్లో 69కోట్లు దాటేసిన బాధితులు
## 68.91 లక్షలకు చేరుకున్న మృతులు

**జెనీవా, జూన్ 14:** ప్రపంచదేశాల్లో కరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ప్రపంచ వ్యాప్తంగా మొత్తం 69,03,29,203 మందికి కరోనాసోకి వారిలో 68,91,075 మందిచనిపోయినట్లు తేలింది. బాధితుల్లో 37,571 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 66,28,02,981 మంది కోలుకోగా మరో 2,06,35,147 మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నట్లు తెలుస్తోంది. యూరోప్ దేశాల్లో మొత్తం 24.95 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 20.64 లక్షలమందిచనిపోయారు. మరో 5629 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 24.56 కోట్లకుపైగా నమోదుకాగా మరో 19.03 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.68 కోట్లమందికిపైగాబాధితులుంటే వారిలో 16.35 లక్షలమందిచనిపోయారు. మరో 6007 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 12.28 కోట్లకుపైగా నమోదుకాగా మరో 23.92 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తం 21.78 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 15.47 లక్షలమందిచనిపోయారు. రికవరీలు 20.15 కోట్లకుపైగానమోదుకాగా మరో 1.47 కోట్లమందివరకూ ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. దక్షిణ అమెరికాదేశాల్లో మొత్తం 6.88 కోట్లమందికిపైగా బాధితులుంటే వారిలో 13.57 లక్షలమందిచనిపోయారు.మరో 10,103 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.65 కోట్లకుపైగా నమోదుకాగా మరో 9,43,521 మందిపరిస్థితి ఆందోళనకరంగా మారింది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 2,58,782 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 1.21 కోట్లకుపైగా ఉన్నాయి. మరో 4,80,559 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.45 కోట్లకుపైగా బాధితులుంటే వారిలో 28,560 మంది చనిపోయారు. రికవరీలు 1.43 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1,36,192 మందిపరిస్థితి ఆందోళనగా ఉన్నట్లు తేలింది.



## నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ శ్లాబ్ కూలి ఒకరు మృతి

**న్యూఢిల్లీ,జూన్ 14:** నిర్మాణంలో ఉన్న భవనం కూలిపోవడంతో అక్కడే ఉన్న ఒక క్రేన్ ఆపరేటర్ దుర్మరణం పాలయ్యాడు. 48వ నెంబరు జాతీయ రహదారిపై సమల్కా వద్ద నిర్మిస్తున్న ఫ్లైఓవర్ కూలిపోయింది. దీనితో అక్కడే ఉన్న క్రేన్‌పై ఈశకలాలు పడ్డాయి. అక్కడే ఉన్న క్రేన్ ఆపరేటర్ అక్కడికక్కడే మృతిచెందాడు. ద్వారకా ఎక్స్‌ప్రెస్ వేను కలుపుతూ ఈ ఫ్లైఓవర్‌ను ఢిల్లీలో నిర్మిస్తున్నారు. నైరుతి ఢిల్లీ డిసిపి మనోజ్ మాట్లాడుతూ రెండు పిల్లర్ల మధ్యలో ఉన్న స్పాన్లు అకస్మాత్తుగా కూలి నేలపై పడిపోయాయయని, జెసిపి ఆ ప్రాంతం మీదుగా వెళుతున్న సమయంలో ఆపరేటర్ మహ్మద్ షకీల్ చనిపోయాడు.మృతులు రాజస్థాన్‌లోని భరత్‌పూర్‌కు చెందినవాడని తెలింది. శిథిలాల కింద చిక్కుకుని నలిగిపోయాడు. తీవ్ర గాయాలపాలయిన ఆతడిని ఆసుపత్రికి తరలించడంతో చికిత్సపొందుతుండగా చనిపోయినట్లు డిసిపి తెలిపారు. ట్రాఫిక్‌లేని ప్రాంతంలో కూలడం వల్ల ప్రాణనష్టం లేదన్నారు. ఈప్రమాదంతో ఎన్‌హెచ్48పై ఉన్న ట్రాఫిక్‌ను పూర్తిగా ఇతర మార్గాలకు మళ్లించారు.



# కాంగ్రెస్ వర్కింగ్ కమిటీకి కొత్త నియామకాలు!

**న్యూఢిల్లీ, జూన్14:** కాంగ్రెస్ పార్టీలో చాలా కాలంగా పెండింగ్‌లో ఉన్న పార్టీ అత్యున్నత నిర్ణయాధికార సంస్థ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ పునర్వ్యవస్థీకరణపై పార్టీ చీఫ్ మల్లికార్జునఖర్గే దృష్టి సారించారు. ఈ యేడాది డిసెంబర్‌లోనే తెలంగాణ సహా అయిదు రాష్ట్రాలకు ఎన్నికలు జరుగుతుండటం, మరో యేడాదిలో సార్వత్రిక ఎన్నికలు ఎదుర్కోవాల్సిన దృష్ట్యా సిడబ్ల్యుసి నియామకాలను పూర్తి చేసే కసరత్తులో పడ్డారు. ఈ యేడాది ఫిబ్రవరిలో చత్తీస్‌గఢ్‌లోని రాయ్‌పూర్‌లో జరిగిన పార్టీ మూడు రోజుల ప్లీనరీ సమావేశంలో, వర్కింగ్ కమిటీ సభ్యులందరినీ నామినేట్ చేసేందుకు పార్టీ అధ్యక్షుడికే పూర్తి అధికారం ఇవ్వాలని స్టీరింగ్ కమిటీ ఏకగ్రీవంగా నిర్ణయించిన నేపథ్యంలో అందుకు అనుగుణంగా కుల, ప్రాంత, రిజర్వేషన్‌ల ప్రాతినిథ్యం ఆధారంగా సభ్యుల ఎంపికను మొదలుపెట్టినట్లు ఎఐసిసి వర్గాలు చెబుతున్నాయి. రాయ్‌పూర్ ప్లీనరీలో తీసుకున్న నిర్ణయం మేరకు సిడబ్ల్యుసిలో ఎస్సీ, ఎస్టీ, ఒబిసి, మైనారిటీలు, మహిళలు, 50 ఏళ్లలోపు యువకులకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించిన నేపథ్యంలో వీటి ఆధారంగా ఇప్పటికే కొన్ని పేర్లను షార్ట్‌లిస్టు చేసినట్లు తెలుస్తోంది. రాహుల్‌గాంధీ అమెరికా పర్యటన ముగించుకుని తిరిగి వచ్చిన తర్వాత ఈ లిస్ట్‌పై చర్చలు చేసి నెలలోగా తుది ప్రకటన చేస్తారని సమాచారం. ఇక సిడబ్ల్యుసిలోకి తెలుగు రాష్ట్రాల నుంచి ఎవరిని తీసుకుంటారనే దానిపై ఆసక్తి నెలకొంది. ఈ యేడాది చివరన జరగనున్న ఎన్నికల దృష్ట్యా తెలంగాణ నుంచి ఒకరికి అవకాశం దక్కుతుందని ఎఐసిసి వర్గాల్లో ప్రచారం జరుగుతోంది. బిజెపి పార్టీలో అత్యున్నత పార్లమెంటరీ బోర్డుతో పాటు, కేంద్ర ఎన్నికల కవి ుటీలో సీనియర్ నేత కె.లక్ష్మణ్‌కు ఆ పార్టీ అవకాశం ఇచ్చింది. మరోపక్క పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలిగా డికెఆరుణకొనసాగుతున్నారు. తెలంగాణ నేతలకు బిజెపి ఇచ్చిన ప్రాధాన్యత మాదిరే రాష్ట్ర నేతలకు రాష్ట్ర హైకమాండ్ సీడబ్ల్యుసిలో ప్రాధాన్యమిస్తుందని భావిస్తున్నారు. ఒకవేళ చోటు కల్పించాలని నిర్ణయిస్తే షార్ట్‌లిస్‌లో ఎంపి లు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటి రెడ్డి, వెంకట్ రెడ్డితో పాటు మాజీ ఎంపి వి.హను మంతరావు పేర్లు ఉండే అవకాశం ఉందని తెలుస్తోంది. పదేళ్ల కింద తెలంగాణ నుంచి మాజీ పిసిసి అధ్యక్షుడు కేశవరావు సిడబ్ల్యుసిలో సభ్యునిగా ఉండగా, ఆ తర్వాత రాష్ట్రం నుంచి కొత్త సభ్యుడిగా ఎవరికి అవకాశం దక్కుతుందన్న ఆసక్తి నెలకొంది.



# మణిపూర్‌లో మళ్లీ అల్లర్లు
## కాల్పుల్లో 11 మంది మృతి 15 మందికి గాయాలు
### కర్ఫ్యూవేళలను పెంచిన బీరేన్‌సింగ్ ప్రభుత్వం

**ఇంఫాల్, జూన్ 14:** మణిపూర్‌లో జాతుల మధ్య నలుగుతున్న అంతర్యుద్ధం ఇప్పటికీ కొనసాగుతూనే ఉంది. శాంతి కమిటీ ఏర్పాటయినా , కేంద్ర హోంమంత్రి అమిత్‌షా మూడురోజులపాటు పర్యటించి ఇరువర్గాలతో చర్చలుజరిపినా పరిస్థితుల్లో మార్పురాలేదు.మణిపూర్‌లో జరుగుతున్న అల్లర్లలో తాజాగా 11 మంది గ్రామస్తులు చనిపోయారు. ముందురోజురాత్రి పొద్దుపోయాక ఖేమెన్‌లోక్‌గ్రామంలో జరిగిన హింసలో తీవ్ర గాయాలపాలయిన వారిలో 11 మంది చనిపోయినట్లు అధికారులు ప్రకటించారు. అనేకమందినిఆసుపత్రుల్లోని ఐసియుల్లో చేర్చారు. చనిపోయినవారిలో ఒక మహిళకూడా ఉంది. మణిపూర్‌లో మరోసారి కర్ఫ్యూను అమలువేళలను పెంచారు. ఆంక్షలు మరింతగా కఠినంచేసారు. ఇంఫాల్ తూర్పుజిల్లాలోని ఖేమెన్‌లోక్‌గ్రామంలో తలెత్తిన ఘర్షణలు కాల్పులకు దారితీసి. 11 మంది మృతిచెందడంతోపాటు మరో 15 మంది తీవ్రగాయాలపాలయి సమీప ఆసుపత్రుల్లో ఉన్నారు. గిరిజనులు, గిరిజనేతరులమధ్యఘర్షణలు, కాల్పులతో మణిపూర్ దద్దరిల్లుతోంది. తమను ఎస్టీల్లో చేర్చాలని మైయిటీ తెగ ప్రజలు ఆందోళన చేస్తున్నారు. దీనిపై ఎస్టీలుగా ఉన్న కుకీ తెగ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. ఈ అంశమే ఇపుడు తీవ్రస్థాయి ఘర్షణలకు దారితీసింది. వందలమందికి గాయాలయ్యాయి. ఇళ్లు, వాహనాలు, దుకాణాలకు ఆందోళనకారులు నిప్పంటించారు. హింసాత్మక ప్రాంతాల్లోనివసించే ప్రజలను అధికారులు సురక్షిత ప్రాంతాలకు తరలించి తాత్కాలిక బస ఏర్పాటుచేసారు. సిబిఐ దర్యాప్తునకు ఆదేశించడంతోపాటు ప్రత్యేక విచారణ కమిటీ న్యాయవిచారణకు కూడా నియమించినప్పటికీ కుట్రకోణంపైనా, విద్రోహ చర్యలపైనా దర్యాప్తులుజరుగుతున్నాయి.



## మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం
## కర్ణాటక ఆర్టీసీకి రోజుకు 8.84 కోట్లు నష్టం

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటకలోని కాంగ్రెస్ ప్రభుత్వం నారిశక్తి పథకం కింద మహిళలకు కర్ణాటక ఆర్టీసీ బస్సుల్లో ఉచితప్రయాణం వల్ల రోజుకు 8.84 కోట్ల రూపాయలు ప్రభుత్వ ఖజానాపై భారం పడుతోంది. మొట్టమొదటిరోజే కర్ణాటక ఆర్టీసీకి 1.40 కోట్లు నష్టం వచ్చిందని, రెండురోజుల్లోనే మొత్తం వ్యయం ఈ పథకం కింద 10.24 కోట్లుగా ఉందని తేలింది. మొదటిరోజు కర్ణాటక రోడ్ రవాణా సంస్థ 3.58 కోట్లరూపాయలవరకూ నష్టం వాటిల్లింది. సిటీ బస్సుల్లో 1.75 కోట్లు, వాయవ్య కర్ణాటక ప్రాంతంలో రూ.211 కోట్లు నష్టం వచ్చినట్లు తేలింది. ఇక కల్యాణ కర్ణాటక ఆర్టీసికి 1.40 కోట్లు నష్టం భర్తీచేసుకోవాల్సి వస్తుందని తేలింది. ఇదే తీరున కొనసాగితే ఆర్టీసికి సాలీనా 3200 కోట్లనుంచి 3400 కోట్లవరకూ భారం పడుతుందని ఒకరవాణా శాఖ అధికారి వెల్లడించారు. కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్‌ప్రభుత్వం అమలులోకి వచ్చిన వెంటనేఐదు హామీలను అమలుచేస్తామని తొలి సంతకం చేసింది. ఈ మొత్తం హామీల ఖర్చు 59 వేల కోట్లు అవుతుందని కూడా ప్రకటించింది. ఇందుకోసం మిగిలి ఉన్న నెలలకుగాను ప్రభుత్వానికి 41 వేల కోట్లు వ్యయం అవుతుంది. మొత్తం హామీలన్నింటినీ పూర్తిచేయాలంటే ఎలాంటి షరతులు లేకుండా అమలుచేస్తే ఆర్థికశాఖకు 1.03 లక్షలకోట్లు వ్యయం అవుతుందని ఆర్థికరంగ నిపుణులు చెపుతున్నారు.

# కాళ్లకు షూలు వేసుకుని పూజలుచేసిన సిఎం సిద్ధరామయ్య

**బెంగళూరు, జూన్ 14:** కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య మరోసారి వివాదంలో చిక్కుకున్నారు. సిద్ధరామయ్య హిందూ వ్యతిరేకి అంటూ గతంలో బిజెపి నాయకులు ఆరోపణలు చేసిన విషయం విదితమే. ఇప్పుడు హిందువులు పవిత్రంగా పూజలు చేసే సమయంలో పాదరక్షలు వదిలి కాళ్ల మీద నిలబడి పూజలు చేస్తారని అందరికి తెలుసు. బెంగళూరులో సహకర సమృద్ధి సౌధ భవనానికి బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా సిఎం సిద్ధరామయ్య కాళ్లకు షూలు వేసుకుని పూజలు చేసి అడ్డంగా చిక్కిపోయారు. బెంగళూరులో సహకార శాఖ ఆధ్వర్యంలో సహకార సమృద్ధి సౌధ భవనానికి బుధవారం భూమి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిఎం సిద్ధరామయ్య కాళ్లకు షూలు వేసుకుని అలాగే పూజలు చేయడంతో మీడియా కెమెరాల కంటికి చిక్కారు. సిఎం సిద్ధరామయ్యతో పాటు కర్ణాటక సహకార శాఖ మంత్రి కెఎన్.రాజన్న, న్యాయశాఖ, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి హెచ్‌కె పాటిల్, మంత్రి జమీర్ అహ్మద్ ఖాన్ ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. సిఎం సిద్ధరామయ్యతో పాటు ఈ మంత్రులు అందరూ షూలు, పాదరక్షలు వేసుకుని పూజలు చేశారు. షూలు వేసుకునే సిద్ధరామయ్య దేవుడికి పూలు సమర్పించి పూజలు చేస్తూ కనిపించారు.



సాధారణంగా పూజలు చేసేటప్పుడు పాదరక్షలు, చెప్పులు, షూలు తీసేయడం హిందూ సాంప్రదాయం ప్రకారం ఆనవాయితీ. చెప్పులు తీసేసి పూజలు చేయడం దేవుని పట్ల చేపే గౌరవం, స్వచ్ఛమైన మనస్సుతో కూడిన భక్తితో పూజలు చేస్తారు. అయితే సిద్ధరామయ్య బూట్లు తొడుక్కోవడమే కాకుండా ఆయన వెంట ఉన్న మంత్రులు కూడా అదే బాట పట్టి పూజలు చేశారు. అందరూ పాదరక్షలు వేసుకుని భూమి పూజ చేసినట్లు వెలుగు చూసింది. కొన్ని ప్రాంతాలను మనం అత్యంత పవిత్రమైన ప్రదేశంగా భావిస్తాం. అటువంటి ప్రదేశం శుభ్రంగా మరియు ఆరోగ్యంగా ఉండాలి. అప్పుడు పాజిటివ్ ఎనర్జీ వస్తుంది. సంతోషకరమైన వాతావరణంలో స్థిరపడతారు. మన పాదాలను రక్షించుకోవడానికి పాదరక్షలను ఉపయోగిస్తాం. మనకు తోచినప్పుడల్లా ధరించి తిరుగుతున్నాం. నేలమీద చాలా మురికి, క్రిములు ఉంటాయని మనం పాదరక్షలు వేసుకుంటాం. పవిత్ర స్థలాలకు వీటిని ధరించడం వల్ల ఆ ప్రదేశం అపవిత్రం అవుతుంది. అలాగే నెగెటివ్ ఎనర్జీ ఆకర్షణ పెరుగుతుంది. కాబట్టి ఇళ్లు, దేవాలయాల లోపల బూట్లు, చెప్పులు ధరించరాదని చెబుతారు.

ఇలాంటి సున్నిత విషయాలు తెలిసి కూడా సిఎం సిద్ధరామయ్య, మంత్రులు బూట్లు వేసుకుని భూమి పూజలు చేశారని వెలుగు చూడడంతో ప్రజలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. హిందూ మతం మనోభావాలను కావాలనే వీళ్లు దెబ్బ తీస్తున్నారని బిజెపి కార్యకర్తలు మండిపడుతున్నారు.



## భారత్‌నుంచి వలసలు పోతున్న బిలియనీర్లు!

**న్యూఢిల్లీ, జూన్14:** భారత్ నుంచి విదేశాలకు వెళ్లిపోయే సంపన్నుల సంఖ్య భారీగా ఉంటోంది. కేవలం 2023లోనే సుమారు 6500 మంది అత్యధిక ఆదాయం కలిగిన వ్యక్తులు దేశం విడిచి వెళ్లే అవకాశం ఉందని తాజా అధ్యయనం పేర్కొంది. ప్రపంచవ్యాప్తంగా పెట్టుబడులు, సంపన్నుల కదలికల తీరును విశ్లేషించే హెన్లీ ప్రైవేట్ మైగ్రేషన్ నివేదిక 2023 ఈ వివరాలను వెల్లడించింది. హెన్లీ అండ్ పార్ట్నర్స్ ప్రకారం 10 లక్షల డాలర్లు అంతకంటే ఎక్కువ పెట్టుబడులు పెట్టే వారిని మిలియనీర్లు లేదా అత్యధిక సంపద కలిగిన వ్యక్తులుగా పరిగణిస్తుంది. సంపన్నులను కోల్పోతున్న దేశాల జాబితాలో ఈ యేడాది చైనా ముందు నిలిచింది. 2023లో చైనా నుంచి దాదాపు 13,500 మంది హెచ్‌ఎన్‌డబ్ల్యుఐలు వలస వెళతారని అంచనా. తర్వాతి స్థానంలో భారత్‌ఉన్నప్పటికీ గతేడాడితో పోలిస్తే మాత్రం ఈ సంఖ్య తక్కువే. గతేడాదిలో భారత్ నుంచి 7500 మంది సంపన్నులు వలస వెళ్లారని అంచనా. ఈ యేడాది వెళ్లేవారిలో ఎక్కువగా దుబాయ్, సింగపూర్ దేశాలకు వలస వెళుతున్నట్లు తేలింది. ఇక యుకె నుంచి 3200 మంది రష్యా నుంచి 3 వేల మంది వెళ్లిపోనున్నారట. బ్రిటన్‌లో ఈ సంఖ్య గతేదాడితో పోలిస్తే రెట్టింపుగా ఉంది. ఇలా గడిచిని దశాబ్దకాలంగా మిలియనీర్ల వలసల్లో భారీ పెరుగుదల కనిపిస్తోందని హెన్లీ అండ్ పార్ట్నర్స్ సిఇఒ డాక్టర్ జెయుక్డ్ స్టెఫెన్ పేర్కొన్నారు. భారత్ నుంచి భారీ సంఖ్యలో వెళ్లిపోతున్నప్పటికీ అంతకుమించిన సంఖ్యలో మిలియనీర్లు తయారవుతున్నారని న్యూవరల్డ్ వెల్త్‌కు చెందిన పరిశోధకుడు ఆంద్రూ ఆమోయిల్స్ పేర్కొన్నారు. అందుకే ఇలా భారత్ నుంచి వలసలు ఉంటున్నప్పటికీ ప్రమాదం ఏమీ లేదని అభిప్రాయపడ్డారు. అయితే విదేశీ పన్ను చెల్లింపులకు సంబంధించి భారత్‌లో కఠిన నిబంధనలు ఉండటం వంటి సమస్యలు విదేశాల్లో పెట్టుబడుల ఆసక్తికి కారణమవుతున్నాయని మార్కెట్ నిపుణురాలు సునీతాసింగ్ పేర్కొన్నారు.

## తమిళ మంత్రి సెంథిల్ బాలాజీ అరెస్ట్
## మనీలాండరింగ్ కేసు


**చెన్నై, జూన్ 14:** ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ సారథ్యంలో తమిళనాడులో అధికారంలో ఉన్న డిఎంకెకు చెందిన కీలక నాయకుల నివాసాలపై గతంలో జరిగిన ఆదాయపు పన్ను శాఖ అధికారులు మెరుపుదాడులు, అరెస్టులకు దారి తీశాయి. విద్యుత్, ఎక్సైజ్ శాఖ మంత్రి వి సెంథిల్ బాలాజీ అరెస్ట్ అయ్యారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. ఈ ఘటన తమిళనాడు రాజకీయాల్లో కలకలం రేపుతోంది. సెంథిల్ బాలాజీ మనీలాండరింగ్ పాల్పడినట్లు తేలడంతో ఆయనను అరెస్టు చేశారు. వైద్య పరీక్షల కోసం చెన్నైలోని ఒమందురార్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. బుధవారం ఉదయం ఆసుపత్రిలో ఆయనను తోటి మంత్రులు పొన్ముడి, అన్బిల్ మహేష్ సహా డిఎంకెకు చెందిన పలువురు సీనియర్ నాయకులు, కార్యకర్తలు పరామర్శించారు. కేంద్ర ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగా ఇడి, ఐటి, సిబిఐని ప్రయోగిస్తోందని, వాటిని తన రాజకీయ అవసరాల కోసం వినియోగించుకుంటోందంటూ మండి పడ్డారు. అయితే బుధవారం తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకె స్టాలిన్ కూడా ఒమందురార్ ఆసుపత్రికి చేరుకున్నారు. సెంథిల్ బాలాజీని పరా మర్శించారు. ఆయనకు ధైర్యం చెప్పారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఆసుపత్రి నుంచి బయటికి వచ్చిన అనంతరం స్టాలిన్ విలేకరులతో క్లుప్తంగా మాట్లాడారు. రాజకీయంగా తమను ఇబ్బందులకు గురి చేయాలనే ఉద్దేశమే కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా, మంత్రి వీ సెంథిల్ బాలాజీకి డాక్టర్లు కొరొనరీ యాంజియోగ్రామ్‌ను నిర్వహించారు. గుండె సంబంధిత ఇబ్బందులు ఉన్నట్లు గుర్తించారు. దీని కోసం వెంటనే బైపాస్ సర్జరీ చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఈ మేరకు ప్రభుత్వ మల్టీ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి డైరెక్టర్ హెల్త్ బులెటిన్‌ను విడుదల చేశారు. కాగా సెంథిల్ బాలాజీ అరెస్ట్ వ్యవహారం రాజకీయ విమర్శలకు దారి తీసింది. అధికార డిఎంకె, ప్రతిపక్ష ఎఐఎడిఎంకె- బిజెపి నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. పరస్పరం ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసు కుంటోన్నారు. సెంథిల్ బాలాజీ అరెస్ట్ పట్ల డిఎంకె చేస్తోన్న విమర్శలను వారు తిప్పికొడుతున్నారు. ఇడి అధికారులు తమ పని తాము చేసుకుపోతున్నారని, ఇందులో రాజకీయ జోక్యం లేదని అంటోన్నారు. ఈ అరెస్ట్‌తో తమిళనాడులో పలు చోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. డికెంకె కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్ల మీదికి వచ్చారు. నిరసన ప్రదర్శనలను చేపట్టారు. సెంథిల్ బాలాజీ సొంత అసెంబ్లీ నియోజకవర్గం కరూర్‌లో ఆయన అభిమానులు భారీ సంఖ్యలో ర్యాలీతీశారు. బిజెపి, కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.





## భార్య, కుమార్తెలను ముక్కలుచేసి కాల్వలో పడేసిన శాడిస్టు భర్త

**సూరత్, జూన్ 14:** కేంద్రపాలిత ప్రాంతం దయ్యూడామన్ దాద్రా నాగర్ హవేలి ప్రనాంతంలో 52 ఏళ్ల వ్యాపారి తన 43 ఏళ్ల భార్య, 15 ఏళ్లకుమార్తెలను చంపి ముక్కలుచేసి కాలువలో పడేసినట్లు పోలీసులు గుర్తించి నిందితుడిని అరెస్టుచేసారు. యోగేష్ మెహతా అనే వ్యాపారి మొదట తన కుమార్తెను హత్యచేసాడు. ముందు ఆమె తన తల్లి రేష్మాను తండ్రి ఘాతుకంనుంచి కాపాడేందుకు ప్రయత్నించడంతో మెహతా ఆమెను హత్యచేసాడు. ఆ తర్వాత భార్యను హత్యచేసి అమాయకుడిగా నటిస్తూ పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్‌చేసి తన భార్య హత్యకు గురయిందని ఫిర్యాదుచేసాడు. పోలీసులు తమదైన శైలిలో ప్రశ్నించడంతో ఈ వ్యాపారి తన నేరాన్ని అంగీకరించాడు. ఈ హత్యజరిగిన సమయం ఇతర వివరాలను రాబడుతున్నారు. ఈనెల 10వ తేదీ కుమార్తె హత్యకు గురయిందని, ఆమె శం ముక్కలుచేసి కాలువలో పడేసినట్లు చెప్పాడు. ఆ తర్వాత రోజు కొన్ని మృతదేహం ముక్కలను దాద్రా గ్రామంలోని డెమ్ని కాలువలో గుర్తించినట్లుపోలీసులు తెలిపారు. సిల్వాసాలోని పోలీసులు ఈ కేసును సవాల్‌గా తీసుకుని అసలు మెమతా ఈ హత్యలు యొందుకు చేసాడన్న కోణంలో దర్యాప్తుచేస్తున్నాడు. మెహతాకు నాలువడికే వ్యాపారం ఉంది. సిల్వాసా, నవ్‌సారిలో ఆస్తులున్నాయి. ఆతనికి ఆర్థికబాధలేమీ లేవని, సంపన్నుడుగానే ఉన్నట్లు పోలీసులు తెలిపారు. హత్యకోసం మెహతా ఒక సుత్తిని ఉపయోగించాడు. ఆ తర్వాత వారిని ముక్కలుగాచేసేందుకు ఒక పొడవాటి కత్తిని ఉపయోగించాడు. వికలాంగురాలైన 18 ఏళ్ల కుమార్తెముందే ఈ ఘాతుకానికి ఒడిగట్టాడు పోలీసులు సుత్తి, కొత్తిని స్వాధీనంచేసుకుని నిందితుడిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు.



# టోరీబోవీ మృతిపై వీడిన సస్పెన్స్

**ఫ్లోరిడా:** అమెరికన్‌స్ప్రింటర్, లాంగ్ జంపర్, ఒలింపిక్ పతకాల విజేత టోరీ బోవీ మృతిపై అనుమానాలు పెరుగుతున్నాయి. గత మేనెలలో తన ఇంట్లోనే విగతజీవిగా పడి ఉన్న సంగతి అందరికీ తెలిసిందే. ఆమె మృతికి సంబంధించిన పోస్టుమార్టంనివేదికలో విస్తుపోయే నిజాలు వెల్లడి అయ్యాయి. ఆసమయానికి ఆమె ఎనిమిది నెలల గర్భవతి అని ప్రసవ వేదన సమస్యలతోనే మృతిచెందినట్లు తేలింది. ఒక్కసారిగా బిపి పెరగడంతోనే ప్రాణాలు కోల్పోయినట్లు నివేదిక వెల్లడించింది. గర్భధారణ సమయంలో తలెత్తే శ్వాసకోశ సమస్యలు పురిటినొప్పులు, అధిక రక్తపోటు వల్ల టోరీ బోవీ మృతిచెందిందని అధికారులు తెలిపారు. టోరీబోవీ తనకు తానుగా ఏదో చేసుకుందున్న ప్రచారం హోరెత్తింది. ఇపుడు నిజం తెలిసిందని, ప్రచారంచేసినవారు క్షమాపణలు చెపుతారని ఆశిస్తున్నట్లు ఆమెప్రతినిధి కింబర్లే హోలాండ్ తెలిపింది.

ఫ్లోరిడాలోని ఒర్లాండోలో నివసించే 32 ఏళ్ల టోరీ బోవీ కొన్నిరోజులుగా కనిపించడంలేదు. దీనితో అధికారులు అథ్లెట్ ఇంటికి వెళ్లగా ఆమె విగతజీవిగా కనిపించింది. ఆమెది సహజమరణమే అయి ఉండచ్చని అధికారులుసైతం ఏకీభవించారు. టోరీ మృతిపట్ల ఒలింపిక్ కమిటీ అధ్యక్షుడు థామస్ బాచ్, తోటిఒలింపిక్ చాంపియన్లు అథ్లెట్లు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తంచేసారు. 2016లో జరిగిన రియో ఒలింపిక్‌గేమ్స్‌లో టోరీ బోవీ మూడు పతకాలు గెలిచింది.

# అథ్లెటిక్స్ సెలక్షన్ కమిటీ చీఫ్ రాజీనామా

**న్యూఢిల్లీ:** భారత్ అథ్లెటిక్స్ సమాఖ్య సెలక్షన్‌కమిటీ ఛైర్మన్‌పదవికి గుర్‌బచన్‌సింగ్ రణ్‌ధావా రాజీనామాచేసారు. 18 ఏళ్లుగా ఈపదవిలో ఉన్న ఆయన వయసు భారం దృష్ట్యా ఈ నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలిపారు. 84 ఏళ్ల రణధావా 1962 ఆసియా క్రీడల్లో డెక్లాథ్లాన్‌లో స్వర్ణపతకం నెగ్గారు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో 110 మీటర్ల హర్డిల్స్‌లో ఐదోస్థానంలో నిలిచాడు. వయసు పైబడటంతో వందశాతం నాబాధ్యతలునిర్వహించలేకపోతున్నట్లు చెప్పారు. అందుకే తన పదవికి రాజీనామాచేస్తున్నట్లు తెలిపారు. భారత అథ్లెటిక్స్‌కు మంచిరోజులు వచ్చాయి. నీరజ్‌చోప్రారూపంలో మనకు ఒక ఒలింపిక్ ఛాంపియన్ లభించాడని రణ్‌ధావా అన్నాడు. 1964 టోక్యోఒలింపిక్స్‌లో భారత బృందానికి పతాకధారిగా వ్యవహరించిన రణ్‌ధావాకు 1961లో అర్జున అవార్డు 2015లో పద్మశ్రీ పురస్కారం లభించాయి.

# హెడ్‌కోచ్ ద్రావిడ్‌కు గండం?

## పరిశీలనలో ఐదుగురి పేర్లు



**న్యూఢిల్లీ:** డబ్ల్యుటిసి ఫైనల్‌లో టీమిండియా ఘోరపరాజయం తర్వాత జట్టులోమార్పులు తప్పవన్న అంచనాలు పెరిగాయి. ఆటగాళ్లతోపాటు సహాయక సిబ్బందిని కూడా బిసిసిఐ మార్చే అవకాశం ఉంది. ముఖ్యంగా హెడ్‌కోచ్‌పదవినుంచి రాహుల్‌ద్రవిడ్‌ను తప్పిస్తారన్న ప్రచారం పెరిగింది. అండర్19 కోచ్‌గా రెండుప్రపంచకప్‌లు అందించిన రాహుల్ ద్రవిడ్‌పై బిసిసిఐ భారీ ఆశలు పెట్టుకుంది. కానీ 2021 నవంబరులో టీమిండియా హెడ్‌కోచ్‌గాబాధ్యతలుచేపట్టిన ద్రావిడ్ అంచనాలు అందుకోవడంలో విఫలం అయ్యాడు. గత ఏడాది ఆసియాకప్ ఫైనల్‌చేరలేకపోయిన భారత్ ఆ తర్వాత టి20 వరల్డ్‌కప్‌లో సెమీస్‌లోనే నిరాశపరిచింది. డబ్ల్యుటిసి ఫైనల్‌లో ఆస్ట్రేలియా చేతిలో 209 పరుగుల తేడాతో ఘోర ఓటమిని చవిచూసింది. దీనితోద్రావిడ్‌పనితీరుపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం అవుతోంది. అక్టోబరు నవంబరు వరకూ జరిగే వరల్డ్‌కప్ వరకూ ఆతడే హెడ్‌కోచ్‌గా కొనసాగుతాడు. కానీ టీమిండియా హెడ్‌కోచ్‌రేసులో ఈ ఐదుగురు మాజీ క్రికెటర్లు ఇప్పటినుంచే తమవంతు ప్రయత్నాలు చేస్తున్నట్లు సమాచారం. ప్రస్తుతం ఐపిఎల్ గుజరాత్ టైటాన్స్ హెడ్ కోచ్‌గా ఉన్న ఆశిష్‌నెహ్రా పేరు ముందు వినిపిస్తోంది. ఈసీజన్‌లో గుజరాత్‌ను ఫైనల్స్‌కు చేర్చాడు. ఇంగ్లండ్ తరహాలో పార్మాట్ల వారీగాకోచ్ లను నియమించాలని బిసిసిఐ భావిస్తే పరిమిత ఓవర్ల క్రికెట్‌లో నెహ్రాకే ఓటు వేస్తుంది. ఆస్ట్రేలియా హెడ్‌కోచ్‌గా వ్యవహరించిన జస్టిన్ లాంగర్‌కూడ ఆమంచి ఆప్షనే. ఆతడి శిఓణలోనే ఆసీస్ జట్టు 2021 టి20 ప్రపంచకప్ గెలిచింది. 2021:22 యాషెస్ సిరీస్‌ను కూడా గెలిచింది. అందుకే టీమిండియా ఓటమి తర్వాత ద్రావిడ్‌ను తప్పించి ఆతడి స్థానంలో లాంగర్ లేదా ధోనీకి బాధ్యతలు ఇవ్వాలని కూడా బిసిసిఐకి డిమాండ్లువచ్చాయి. ఇక కివీస్‌జట్టు మాజీ కెప్టెన్ ఓపెనర్ అయిన స్టీఫెన్ ఫ్లెమింగ్ పదేళ్లనుంచిచెన్నై సూపర్‌కింగ్స్ హెడ్‌కోచ్‌గా ఉన్నాడు. ఐపిఎల్‌లో ఐదు టైటిళ్లు గెలిచిన హెడ్‌కోచ్ ఆతడు మాత్రమే. టీమిండియా హెడ్‌కోచ్ స్థానంపైనా ఆయనపేరు పరి శీలనలో ఉంది. ఇక మాజీ ఓపెనర్, లక్నో సూపర్ జెయింట్స్ మెంటార్‌గా వ్యవహరించిన గౌతమ్ గంభీర్‌కూడా ఒకరు. రెండుసీజన్లలో లక్నోజట్టు ప్లేఆఫ్స్ చేరింది. కలిసికట్టుగా జట్టునుగెలిపించడం ముఖ్యం అని నమ్మేవాళ్లలో గంభీర్ ముందుంటాడు. ఇక పరిస్థితులను అంచనావేయడంలో అందెవేసిన చేయిగా ఉన్న రికీపాంటింగ్‌పేరుకూడా వినిపిస్తోంది. 2015లో ఆతడి నేతృత్వంలోనే ముంబయి జట్టు ఐపిఎల్ టైటిల్ సాధించింది. 2020లో ఢిల్లీకేపిటల్స్‌ను ఫైనల్స్‌కు చేర్చడంలో పాంటింగ్ కీలకంగా ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్‌లోనూ ఆతడి అంచనాలు నిజం అయ్యాయి. అందువల్లన ఆతడినే జట్టుకోచ్‌కు నియమించవచ్చన్న భావన కూడా వ్యక్తం అవుతోంది.

# చికిత్సలతో పంత్ హైస్పీడ్ రికవరీ

**న్యూఢిల్లీ:** టీమిండియా క్రికెటర్ వికెట్‌కీపర్ రిషబ్‌పంత్ శరవేగంగా కోలుకుంటున్నాడు. మొన్నటివరకూ ఊతకర్ర సాయంతో నడిచిన పంత్ ఇపుడు ఎవరిసాయం లేకుండా నడుస్తున్నాడు. జిమ్‌లో వర్కౌట్లు కూడా చేస్తున్నాడు. ఎవరిసాయం లేకుండానే మెట్లు ఎక్కుతున్నాడు. అతి తొందరలోనే పంత్ నెట్స్‌లోప్రాక్టీస్‌కూడా మొదలుపెట్టే సూచనలున్నాయని తెలుస్తోంది. ఐపిఎల్ 2024 వరకూ రిషబ్‌పంత్ పూర్తిగా కోలుకునే అవకాశం ఉంది.

పంత్ వేగంగా కోలుకోవడంపై ఫ్యాన్స్ సంబరపడుతున్నారు. ఆస్ట్రేలియాతో బోర్డర్ గవాస్కర్‌ట్రోఫీతోపాటు ప్రపంచ టెస్ట్ ఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో రిషబ్‌పంత్ లేని లోటు స్పష్టంగా కనిపించిందని కామెంట్స్‌చేస్తున్నారు. పంత్‌ను భర్తీచేసే వికెట్‌కీపర్‌లేడని, టెస్టుల్లో వికెట్‌కీపర్ బ్యాటర్‌గా పంత్‌కు ఎవ్వరూ సాటిరారని పోస్టులు పెడుతున్నారు. ప్రస్తుతం బిసిసిఐ మెడికల్ టీమ్ పర్యవేక్షణలో రిషబ్‌పంత్ చికిత్సతీసుకుంటున్నాడు. మైదానంలో బరిలోకి దిగేందుకు పంత్ ఎంతో ఉత్సాహంతో ఉన్నాడు.

# వచ్చే ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌కు టీమిండియా షెడ్యూలు విడుదల



**న్యూఢిల్లీ:** ప్రపంచ టెస్ట్‌ఛాంపియన్‌షిప్ 2024:25కు సంబంధించి టీమి4ండియా మ్యాచ్‌ల షెడ్యూలు విడుదలయింది. జులైలో విండీస్‌తోజరిగే రెండు టెస్టుల సిరీస్‌తోభారత్‌మ్యాచ్‌లు మొదలవుతాయి. రెండుసార్లు టెస్టు ఛాంపియన్‌షిప్‌కు ఫైనల్‌వరకూ వెళ్లిన టీమిండియా మరికొన్ని రోజుల్లోనే 2023:25 షెడ్యూలుప్రారంభిస్తోంది. వచ్చే ప్రపంచటెస్టుఛాంపియన్‌షిప్‌లో టీమిండియా మ్యాచ్‌లకు సంబంధించిన షెడ్యూలు విడుదలచేసారు. ఈసారి టీమిండియా మొత్తం 19 టెస్టులు ఆడుతుంది. స్వదేశంలో ఇంగ్లండ్‌తో ఐదు, బంగ్లాదేశ్‌తోరెండు, న్యూజిలాండ్‌తోమూడు టెస్టులు ఆడనుంది. భారత్ వెలుపల విండీస్‌తో రెండు, దక్షిణాఫ్రికాతో రెండు, ఆస్ట్రేలియాతో ఐదు టెస్టులు ఆడుతుంది. టీమిండియా పరంగా విండీస్‌లో జులై 12నుంచి 16వరకూ ఆ తర్వాత అదేనెల 20 నుంచి 24 వరకూ రెండు వేదికల్లో మ్యాచ్‌లు ఆడుతుంది. దక్షిణాఫ్రికాలో డిసెంబరు 2023లతోను, జనవరి 2024లోను రెండుటెస్టులు ఆడుతుంది. ఇక 2024 భారత్‌లో ఇంగ్లండ్‌తో ఐదు టెస్టులు ఆడాల్సి ఉంది. ఇక 2024 సెప్టెంబరు అక్టోబరులో బంగ్లాదేశ్‌తో స్వదేశంలోజరిగే రెండు టెస్టుల్లో పాల్గొంటుంది. అలాగే 2024 నవంబరు, అక్టోబరునెలల్లో భారత్‌లోపర్యటించే న్యూజిలాండ్‌తో మూడు టెస్టులు ఆడుతుంది. అదేవిధంగా 2024 నవంబరు, 2025 జనవరి నెలలమధ్యలో ఆస్ట్రేలియాలో భారత్ పర్యటించి బోర్డర్ గావస్కర్‌ట్రోఫీ కింద ఐదు టెస్టులు ఆడుతుంది.



# టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఆసీస్ క్రికెటర్లదే హవా

## భారత్‌నుంచి అజింక్యారహానె ఒకే ఒక్కడు..


**దుబాయి:** అంతర్జాతీయ క్రికెట్ మండలితాజాగా టెస్ట్‌ర్యాంకింగ్స్‌ను ప్రకటించింది. భారత మిడిలార్డర్ బ్యాటర్ అజింక్యరహానె దూసుకొచ్చాడు. టెస్టుఛాంపియన్‌షిప్ ఫైనల్‌లో ఆసీస్‌పై కీలక ఇన్నింగ్స్ ఆడటంతో ఏకంగా 37వ స్థానంలోకి వచ్చాడు. అలాగే అర్ధసెంచరీ సాధించిన శార్దూల్ ఠాకూర్ ఆరుస్థానాలు మెరుగయ్యాడు. 94వ ర్యాంకులో ఉన్నాడు. టాప్ పదిలో తొలిమూడు స్థానాలు ఆసీస్ బ్యాటర్లవే కావడం విశేషం.

మార్నస్ లబుషేన్ 903 పాయింట్లు, స్టీవ్ స్మిత్ 885 పాయింట్లు, ట్రావిస్ హెడ్ 884 పాయింట్లతో వరుసగా తొలి మూడు ర్యాంకులు సాధించారు. భారత్ తరపున రిషబ్‌పంత్ 758పాయింట్లతో పదోస్థానంలో టాప్‌పదిలో ఉన్నాడు. రోహిత్‌శర్మ 12వ ర్యాంకు, విరాట్‌కోహ్లీ 13వ ర్యాంకులో ఉన్నాడు. డబ్ల్యుటిసి ఫైనల్ ఆడకపోయినా బౌలర్ల విభాగంలో రవిచంద్రన్ అశ్విన్ 860 పాయింట్లతో తన మొదటిస్థానం నిలుపుకున్నాడు. జేమ్స్ అండర్సన్ 850 పాయింట్లతోను, పాట్ కమిన్స్ 829 పాయింట్లతో తర్వాత స్థానాల్లో నిలిచారు. డబ్లుయటిసి ఫైనల్ రెండో ఇన్నింగ్స్‌లో కీలకమైన నాలుగు వికెట్లు తీసిన ఆసీస్ బౌలర్ నాథన్ లయన్ 777 పాయింట్లతో ఒక ర్యాంకును మెరుగుపరుచుకుని ఓలి రాబిన్‌సన్‌తో కలిసి సంయుక్తంగా ఆరోస్థానంలో నిలిచాడు. ఈ విభాగంలో జస్‌ప్రీత్‌బుమ్రా 772 పాయింట్లతో రెండుస్థానాలు కోల్పోయి ఎనిమిదవ ర్యాంకులోకి వెళ్లాడు. రవీంద్రజడేజా యధావిధిగా 765 పాయింట్లతో తొమ్మిదవ స్థానంలోనే ఉన్నాడు.

టెస్టు ర్యాంకింగ్స్‌లో పాక్ కెప్టెన్ బాబర్ ఆజమ్ 862 పాయింట్లతో ఒక ర్యాంక్ కిదికి దిగజారి ఐదోస్థానంలో ఉన్నాడు. అయితే టెస్టుల్లో విరాట్‌కోహ్లీ, స్టీవ్‌స్మిత్‌ను అధిగమించాడు. గత 20 ఇన్నింగ్స్‌లో అత్యధిక సగటు సాధించిన బ్యాటర్‌గా రికార్డు సాధించాడు. బాబర్ 69.10 సగటుతోపరుగులుసాధించాడు. ఇందులో నాలుగు సెంచరీలు, ఎనిమిది హాఫ్‌సెంచరీలున్నాయి. ఇక స్టీవ్‌స్మిత్ గత 30 ఇన్నింగ్స్‌లో 55.40 సగటుతో పరుగులు రాబట్టాడు. అదే ఇంగ్లండ్ ఆటగాడు జోరూట్ గత 34 ఇన్నింగ్స్‌లో 54.20 సగటుతోను, ఏంజెలో మాథ్యూస్ 16 ఇన్నింగ్స్‌లో 489.40 సగటుతోను విరాట్‌కోహ్లీ 27 ఇన్నింగ్స్‌లో 34.65 సాగుతోనూ పరుగులుసాధించారు.

# మైక్రోసాఫ్ట్‌కు ఫెడరల్ కోర్టు షాక్!

**వాషింగ్టన్, జూన్ 14:** ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్‌కు అమెరికా ఫెడరల్ కోర్టు భారీ షాకిచ్చింది. 69 బిలియన్ డాలర్లకు గేమింగ్ దిగ్గజం యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. ఈ తరుణంలో అమెరికా ఫెడరల్ కోర్ట్ బిలియన్ డాలర్ల భారీ కొనుగోళ్లను తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ఆదేశాలు జారీచేసింది. బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడాన్ని దీర్ఘకాలిక నిషేధం విధించాలని ఫెడరల్ ట్రేడ్ కమిషన్ (ఎఫ్‌టిసి) ఫెడరల్‌కోర్టును కోరింది. ఆ మరుసటి రోజు జరిగిన విచారణలో అమెరికా ఫెడరల్ జడ్జ్ ఎడ్వర్డ్ దవిలా గేమింగ్ సంస్థ క్రయ, విక్రయాలు లేకుండా ఆదేశాలు జారీచేసినట్లు తీర్పులో తెలిపారు. ఇదే అంశంపై శాన్‌ఫ్రాన్సిస్కో ఫెడరల్ కోర్టు జూన్ 22, 23న విచారణ జరపనుంది. ఇక బ్లిజార్డ్ కొనుగోలు దేశ (యుఎస్) యాంటీట్రస్ట్ చట్టనిబంధనలకు అనుగుణంగా ఉన్నాయా? లేదంటే విరుద్ధంగా ఉన్నాయ అని నిర్ధారించనుంది. అప్పటి వరకు కంపెనీకొనుగోలుతో ఎలాంటి ఇబ్బందులు లేకుండా తాత్కాలిక కొనుగోళ్ల వాయిదా వేస్తున్నట్లు రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పేర్కొంది. చైనా టెన్సెంట్, జపాన్ ప్లేస్టేషన్ తయారీదారు సోనీ తర్వాత ప్రపంచంలోనే అతిపెద్ద గేమింగ్ సంస్థగా అవతరించేలా మైక్రోసాఫ్ట్ గత యేడాది ప్రారంభంలో బ్లిజార్డ్ కొనుగోలు కోసం ప్రయత్నాలు ప్రారంభించింది. ఈ కొనుగోళ్లపై యూరోపియన్ యూనియన్ అంగీకరించింది. కానీ ఈ విక్రయం క్లౌడ్ గేమింగ్‌లో పోటీని నిరోధిస్తుందని భావించిన బ్రిటన్ కాంపిటీషన్ అండ్ మార్కెట్స్ అథారిటీ వ్యతిరేకించింది. ఈ తరుణంలో 'కాల్ ఆఫ్ డ్యూటీ' విడియో గేమ్ సిరీస్‌ను విడుదల చేసేలా యాక్టివిజన్ పేరెంట్ కంపెనీ యాక్టివిజన్ బ్లిజార్డ్‌తో లావాదేవీలు జరగకుండా ఆపాలని, ఈ లావాదేవీలు విడియో గేమ్ సంస్థల నుంచి ఎదురవుతున్న పోటీని అణచివేస్తుందనే ఆందోళనపై ఫెడరల్ ట్రేడ్ కమిషన్‌లో దావా నమోదైంది. తాజాగా ఫెడరల్ కోర్టు కూడా యాక్టివిజన్ బ్లిజార్డ్‌ను మైక్రోసాఫ్ట్ కొనుగోలు చేయడానికి తాత్కాలికంగా నిషేధిస్తూ నిర్ణయం తీసుకోవడం గేమింగ్ పరిశ్రమలో చర్చాంశనీయంగా మారింది. ఎఫ్‌టిసి నిబంధనలకు అనుగుణంగా యాక్టివిజన్



బ్లిజార్డ్‌ను కొనుగోలు చేస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ తెలిపింది. అంతేకాకుండా కాల్ ఆఫ్ డ్యూటీ తరహా విడియో గేమ్ సిరీస్‌లను రాబోయే 10 యేళ్లలో సోనీతో పాటు ఇతర ప్రత్యర్థి సంస్థలకు అందిస్తామని హామీ ఇచ్చింది.

# వాణిజ్యం

# లాభాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జూన్ 14:** దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం స్వల్ప లాభాల్లో ముగిసాయి. వడ్డీరేట్లపై అమెరికా ఫెడరల్ రిజర్వ్ నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. దీంతో ఉదయం నష్టాల్లో ప్రారంభమైన సూచీలు, తర్వాత కోలుకున్నప్పటికీ స్వల్ప లాభాలతో సరిపెట్టుకున్నాయి. చివరికి సెన్సెక్స్ 85 పాయింట్లు పెరిగి 63,228 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 39.70 పాయింట్లు పెరిగి 18,755.90 పాయింట్ల వద్ద నిలిచింది. టాటాస్టీల్, టాటామోటార్స్, పవర్‌గ్రిడ్‌కార్పొరేషన్, రిలయన్స్ ఇండస్ట్రీస్, అల్ట్రాటెక్‌సిమెంట్స్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. బజాజ్ ఫైనాన్స్, ఇండస్‌ఇండ్‌బ్యాంకు, యాక్సిస్ బ్యాంకు, భారతీ ఎయిర్‌టెల్, బజాజ్ ఫిన్‌సర్వ్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.10గా ఉంది.





# అప్పుల కోసం అదానీ తిప్పలు..

**ముంబై, జూన్ 14:** గత యేడాది గౌతమ్ అదానీ తన వ్యాపారాలను విస్తరించడంలో వేగంగా అడుగులు వేసిన విషయం విదితమే. ఈ క్రమంలోనే అంబుజా సిమెంట్స్, ఏసిసి కంపెనీలను సొంతం చేసుకున్నారు. ఈ మెగా డీల్ కోసం భారీ మొత్తంలో రుణాలను అదానీ గ్రూప్ తీసుకుంది. అయితే ప్రస్తుతం 3.8 బిలియన్ డాలర్లు లేదా రూ.30,100 కోట్ల అప్పు రీ-ఫైనాన్సింగ్ కోసం అంతర్జాతీయ బ్యాంకులతో చర్చలు జరుపుతోందని సమాచారం. ఈ రుణం అంబుజా సిమెంట్స్ కొనుగోలుతో ముడిపడి ఉంది. అంబుజా సిమెంట్స్, ఎసిసిలో హోల్‌సిమ్ గ్రూప్ మొత్తం వాటాను గతేడాది సెప్టెంబర్‌లో అదానీ గ్రూప్ కొనుగోలు చేసిన విషయం విదితమే. బార్క్లేస్, డాయిష్ బ్యాంకు ఏజీ, స్టాండర్డ్ చార్టర్డ్ బ్యాంకు, మిస్తుబిషి యుఎఫ్‌జె ఫైనాన్షియల్ గ్రూప్ వంటి బ్యాంకులతో చర్చలు జరుగుతున్నాయి. ఈ ప్రక్రియ దాదాపు 3-4 నెలల్లో పూర్తయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది. దీనిపై ప్రస్తుతం ఇటు అదానీ గ్రూప్ కానీ అటు ఫైనాన్స్ సంస్థలు




కానీ ఎలాంటి ప్రకటన చేయలేదు. జనవరిలో హిండెన్‌బర్గ్ ఆరోపణల తర్వాత తొలిసారిగా అదానీ గ్రూప్ డెట్ రీఫైనాన్సింగ్ కోసం వెళుతోంది. దీనికి ముందు గ్రూప్ అనేక రుణాలను గడువు కంటే ముందే చెల్లించి ఇన్వెస్టర్లలో నమ్మకాన్ని నింపింది. ప్రస్తుతం అదానీ గ్రూప్ చేస్తున్న కొత్త ప్రయత్నం విజయవంతమైతే హిండెన్‌బర్గ్ షాక్ తర్వాత గ్రూప్ యధావిధిగా తిరిగి వ్యాపారంలోకి రావడానికి ఇది బలమైన సంకేతంగా నిలవనుంది. అయితే షాకింగ్ రిపోర్ట్ వల్ల అదానీ కంపెనీల విలువ ఏకంగా 150 బిలియన్ డాలర్ల మేర పతనమైంది. అయితే ఇప్పుడు కేసును సుప్రీంకోర్టు నియమించిన నిపుణుల బృందం దర్యాప్తు చేస్తోంది. అదే సమయంలో అదానీ గ్రూప్‌కు సంబంధించిన కేసు దర్యాప్తు నివేదికను కూడా ఆగస్టులో సెబి సుప్రీంకోర్టుకు అందచేయనుంది.

# రికార్డుస్థాయిలో వేర్ హౌస్ డిమాండ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** దేశంలో లాజిస్టిక్స్, రిటైల్ రంగాల నుంచి గోదాములకు డిమాండ్ భారీగా పెరుగుతోంది. ఫలితంగా గడచిన ఆర్థిక సంవత్సరంలో ఎనిమిది ప్రధాన పట్టణాల్లో రికార్డుస్థాయిలో గోదాముల లీజు పరిమాణం 51.32 మిలియన్ చదరపు అడుగులుగా నమోదైనట్లు ఒక నివేదిక వెల్లడించింది. ఎనిమిది పట్టణాలకు గాను ఏడు పట్టణాల్లో గోదాముల అద్దె 3-8శాతం మధ్య పెరిగింది. తయారీ/అసెంబ్లింగ్ కోసం పారిశ్రామిక రంగం నుంచి కూడా గిడ్డంగులకు డిమాండ్‌ను పెంచుతోంది. ఈ నివేదిక ప్రకారం 2022-23లో గోదాముల మొత్తం లీజు పరిమాణం 5,13,24,201 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. 2021-22లో ఇది 5,12,94,933 చదరపు అడుగులుగానే ఉండడం విశేషం. ప్రధానంగా ముంబై, బెంగళూరు, కోల్‌కతాలో గోదాముల లీజు డిమాండ్ పెరగ్గా, హైదరాబాద్, ఢిల్లీ ఎన్‌సిఆర్, పుణె, చెన్నై, అహ్మదాబాద్ మార్కెట్లలో తగ్గింది. హైదరాబాద్‌లో గోదాముల లీజు పరిమాణం 2022-23లో 7శాతం తగ్గి 5.1 మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. బెంగళూరులో అత్యధికంగా 25శాతం మేర లీజు పరిమాణం పెరిగింది. 7.4 మిలియణ్ చదరపు అడుగులకు చేరింది. ఆ తర్వాత కోల్‌కతాలో 18శాతం పెరిగి 5.1మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. ఢిల్లీ ఎన్‌సిఆర్‌లో 5శాతం తగ్గి 8.6 మిలియన్ చదరపు అడుగులుగా, పుణెలో 2శాతం తక్కువగా 74మిలియన్ చదరపు అడుగులుగా, చెన్నైలో 11శాతం క్షీణించి 4.5మిలియన్ చదరపు అడుగులుగా, అహ్మదాబాద్‌లో 29శాతం పడిపోయి 3.8మిలియన్ చదరపు అడుగులుగా ఉంది. అత్యధికంగా లాజిస్టిక్స్ రంగం 39శాతం లీజుకు తీసుకుంది. రిటైల్ రంగం వాటా 13శాతంగా ఉంటే, తయారీ, ఇతర రంగాల వాటా 30శాతంగా ఉంది. ఇ-కామర్స్ సంస్థల వేర్‌హౌసింగ్ లీజు పరిమాణం గత ఆర్థిక సంవత్సరంలో తగ్గింది. కరోనా సంక్షోభ సమయంలో ఎక్కువ సామర్థ్యాలను నిర్మించడం వల్లే ఈ పరిస్థితి నెలకొంది. 2021-22లో గోదాముల్లో ఇ-కామర్స్ రంగం లీజు వాటా 23శాతంగా ఉంటే, 2022-23లో 7శాతానికి పరిమితమైంది.

# ఐపిఒకు ఆస్క్ ఆటోమోటివ్

**న్యూఢిల్లీ, జూన్ 14:** బ్రేక్-షూ, అడ్వాన్స్‌డ్ బ్రేకింగ్ సిస్టమ్స్ తయారీ సంస్థ ఆస్క్ ఆటోమోటివ్, పబ్లిక్ ఇష్యూ ద్వారా నిధులను సమీకరించనుంది. దీనికి సంబంధించి మార్కెట్ల నియంత్రణ సంస్థ సెబీకి ముసాయిదా పత్రాలను సమర్పించింది. వీటి ప్రకారం ఈ ఇష్యూ పూర్తిగా ఆఫర్ ఫర్ సేల్ విధానంలో ఉండనుంది. ప్రమోటర్లు కుల్‌దీప్ సింగ్ రాఠీ, విజయ్ రాఠీ 2,95,71,390 షేర్లను విక్రయించనున్నారు. ప్రస్తుతం కుల్‌దీప్‌నకు 41.33 శాతం, విజయ్‌కి 32.3 శాతం వాటాలున్నాయి. ఇష్యూ పూర్తిగా ఒఎఫ్‌ఎస్ విధానంలోనే ఉంటుంది కాబట్టి ఐపిఒ నిధులన్నీ ప్రమోటర్లకే లభించనున్నాయి. కంపెనీకి చెందవు. ఆస్క్ ఆటోమోటివ్‌కి టివిఎస్ మోటార్ కంపెనీ, హీరోమోటోకార్ప్, గ్రీవ్స్ ఎలక్ట్రిక్ మొబిలిటీ, బజాజ్ ఆటో వంటివి క్లయింట్లుగా ఉన్నాయి. 2022 ఆర్థిక సంవత్సరంలో మార్కెట్ వాటా దాదాపు 50శాతంగా నమోదైంది. గురుగావ్‌కు చెందిన ఆస్క్ ఆటోమోటివ్ 2022 ఆర్థిక సంవత్సరంలో సుమారు 50 శాతం మార్కెట్ వాటాతో భారత దేశంలో ద్విచక్ర వాహనాల కోసం బ్రేక్-షూ, అధునాతన బ్రేకింగ్ సిస్టమ్‌ల అతిపెద్ద తయారీదారులలో ఒకటిగా ఉంది.





# తగ్గిన టోకు ధరల సూచి ద్రవ్యోల్బణం

**న్యూఢిల్లీ, జూన్ 14:** కొన్ని నెలలుగా భారత్‌తో పాటు ప్రపంచవ్యాప్తంగా ప్రజలను, ప్రభుత్వాలను ద్రవ్యోల్బణం ఆందోళనకు గురిచేస్తోంది. దీనిని అదుపుచేసేందుకు సెంట్రల్ బ్యాంకులు విపరీతంగా వడ్డీరేట్లను పెంచాయి. సెంట్రల్ బ్యాంకుల కఠిన మానిటరీ చర్యలు ప్రస్తుతం ఫలితాలను ఇస్తున్నట్లు కనిపిస్తోంది. తాజాగా మే 2023కు సంబంధించిన టోకు ధరల సూచి ఆధారిత ద్రవ్యోల్బణం (డబ్ల్యూపిఐ) 3.48 శాతం తగ్గిందని వాణిజ్య మరియు పరిశ్రమల మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఇది ఏప్రిల్ నెలలో స్వల్పంగా 0.98శాతం మాత్రమే తగ్గింది. మే 2023లో ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు ప్రధానంగా ఖనిజ నూనెలు, ప్రాథమిక లోహాలు, ఆహార ఉత్పత్తులు, వస్త్రాలు, ఆహారేతర వస్తువులు, ముడి పెట్రోలియం, సహజ వాయువు, రసాయన అండ్ రసాయన ఉత్పత్తుల ధరలు తగ్గడం ద్రవ్యోల్బణం రేటు తగ్గుదలకు కారణమని ప్రభుత్వంపేర్కొంది. మే నెలలో ఆహార సూచి ద్రవ్యోల్బణం 1.59 శాతం తగ్గింది. మే నెలలో ఇంధనం అండ్ విద్యుత్ ద్రవ్యోల్బణం 9.17 శాతం తగ్గగా, డబ్ల్యూపిఐలో ప్రధాన భాగాన్ని కలిగి ఉన్న ఉత్పాదక ఉత్పత్తుల ద్రవ్యోల్బణం ఏప్రిల్‌లో 2.42శాతం క్షీణతకు వ్యతిరేకంగా 2.97శాతం క్షీణించింది. దేశంలో రిటైల్ (సిపిఐ) ద్రవ్యోల్బణం కూడా మే నెలలో మరింతగా తగ్గుముఖం పట్టి గత నెలలో 4.7శాతం నుంచి రెండేళ్ల కనిష్టానికి 4.25శాతానికి చేరుకుంది. రిజర్వ్ బ్యాకు కూడా 2024 ద్రవ్యోల్బణం అంచనాను తగ్గించింది. సిపిఐ ఆధారిత ద్రవ్యోల్బణం వరుసగా మూడు త్రైమాసికాల్లో 2-6శాతం మధ్య పరిమితిలో ఉంది.



# డాయిష్ బ్యాంకు పెట్టుబడి విధానాలపై నిరసన..

**వాషింగ్టన్, జూన్ 14:** డాయిష్ బ్యాంకు, దాని అనుబంధ సంస్థ డిడబ్ల్యూఎస్ పెట్టుబడి విధానాలపై పర్యావరణ ఉద్యమకారులు ఆందోళన వ్యక్తంచేశారు. ఈ మేరకు ఫ్రాంక్‌ఫర్ట్‌లోని ఆ బ్యాంకు ప్రధాన కార్యాలయం వద్దకు ఉద్యమకారులు చేరి నిరసన తెలిపారు. పర్యావరణ వ్యతిరేక పెట్టుబడి విధానాలపై వారు ఆందోళన వ్యక్తంచేశారు. డాయిష్ బ్యాంకు పెట్టుబడిదారుల వార్షిక సమావేశానికి మరో 24 గంటల సమయం ఉండగా ఈ ఆందోళనలు మొదలు కావడం విశేషం. నిరసనకారులు 'ఫోర్స్ డిడబ్ల్యూఎస్, ప్రొటెక్ట్ ది క్లైమెట్' అనే బ్యానర్లను ప్రదర్శించారు. ఈ బ్యాంకు ట్విన్ ఆఫీస్ టవర్లపై ఉదయానికి ఈ నినాదాలతో ఓ బ్యానర్ వెలిసింది. దీంతో భారీ ఎత్తున పోలీసు బలగాలను ఆ బ్యాంకు వద్దకు తరలించారు. గ్రీన్ ఇన్వెస్ట్‌మెంట్స్ విషయంలో బ్యాంకు పెట్టుబడిదారులను తప్పుదోవ పట్టిస్తోందని ఆందోళన వ్యక్తమవుతోంది. డాయిష్ బ్యాంకు దీనిపై స్పందిస్తూ సుస్థిరత, పర్యావరణ పరిరక్షణ తమ వ్యూహాత్మక ప్రాధాన్యత అని పేర్కొంది. అంతేకాకుండా డిడబ్ల్యూఎస్ స్థిరత్వ విధానాలు, ప్రమాణాలకు తాము మద్దతు తెలుపుతామని వెల్లడించింది. సంస్థ ఎటువంటి పర్యావరణ సంరక్షణను





నిర్వహించకపోయినా, చేసినట్లు చూపడంతో గతేడాది డిడబ్ల్యూఎస్ సిఇఒ రాజీనామా చేయాల్సి వచ్చింది. దీనికి సంబంధించిన దర్యాప్తునకు సహకరిస్తామని కొత్త సిఇఒ స్టెఫాన్ హూప్స్ నేడు జరగబోయే షేర్ హోల్డర్స్ సమావేశంలో వెల్లడించే అవకాశం ఉంది. మరోవైపు పర్యావరణ ఉద్యమకారులు మాత్రం శాంతించే పరిస్థితి లేదు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.